ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org
సోమవారం 24.06.2024 | సంపుటి : 10 సంచిక : 345 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370








అమెరికాలో
## కాల్పులు
### భారత విద్యార్థి మృతి

న్యూఢిల్లీ(జనంసాక్షి): అమెరికాలో దారుణం చోటు చేసుకుంది. దుండగుడు జరిపిన కాల్పుల్లో తెలుగు యువకుడు మృతి చెందాడు. మృతుడిని ఏపీలోని బాపట్ల జిల్లాకు చెందిన దాసరి గోపీకృష్ణ (32)గా గుర్తించారు. వివరాల్లోకి వెళితే.. కర్లపాలెం మండలం యాజలికి చెందిన గోపీకృష్ణ జీవనోపాధి కోసం

మిగతా 2లో..



నేడు ఇంటర్ సప్లిమెంటరీ
## ఫలితాలు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. సమాధాన పత్రాల మూల్యాంకనం పూర్తి చేసిన ఇంటర్ బోర్డు.. ఈ ఫలితాలను సోమవారం మధ్యాహ్నం

మిగతా 2లో..

నీట్ పేపర్ లీకేజీపై
# సీబీఐ విచారణ షురూ..



## ఎఫ్ఐఆర్ నమోదు

### వ్యవహారంలో కీలక పరిణామం

ఢిల్లీ(జనంసాక్షి): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ ప్రశ్నపత్రం లీకేజీ అంశంలో కీలక పరిణామా లు చోటుచేసుకుంటున్నాయి. వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు మే 5న నిర్వహించిన ఈ పరీక్షలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో దీనిపై దర్యాప్తు చేయాలని కేంద్రం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా కేంద్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు సీబీఐ ఆదివారం కేసు నమోదు చేసింది. నీట్ పరీక్షలో అక్రమాలు జరిగినట్లు వస్తోన్న ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారించనుంది. అలాగే, బిహార్‌లో పేపర్ లీక్, పలుచోట్ల విద్యార్థులు సమయం కోల్పోయారంటూ వారికి గ్రేస్ మార్కులు కలపడం వంటి అంశాలపైనా సమగ్రంగా విచారించనుంది. కేంద్ర విద్యాశాఖ సూచనల మేరకు నమోదు చేసిన ఈ కేసులో నిందితులుగా గుర్తు తెలియని వ్యక్తులను చేర్చినట్లు సీబీఐ తెలిపింది. దేశవ్యాప్తంగా దాదాపు 24లక్షల మంది విద్యార్థులు రాసిన ఈ పరీక్షలో అక్రమాలు, మోసాలు జరిగాయని పలుచోట్ల కేసులు నమోదైనట్లు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. దీనిపై ఉన్నత స్థాయి సమీక్ష అనంతరం పరీక్షల ప్రక్రియలో పారదర్శకత కోసం ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేసేందుకు సీబీఐకి అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు సదరు అధికారి వెల్లడించారు.

## యువతకు మోదీ క్షమాపణ చెప్పాలి
### అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్

హైదరాబాద్(జనంసాక్షి): పరీక్షల యోధుడు ప్రధాని నరేంద్ర మోదీ అంటూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ విమర్శించారు. మొదట నీట్ యూజీ, తర్వాత యూజీసీ– నెట్ నిర్వహించి 32 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. సీఎస్ఐఆర్–నెట్‌ను రద్దుచేసి 2 లక్షల మంది విద్యార్థులను, నీట్–పీజీ

మిగతా 2లో..

భాజపా,ఆర్ఎస్ఎస్‌ల
## కనుసన్నల్లో ఎన్టీయే

- లీకేజీలతో దేశవిద్యావ్యవస్థ సర్వనాశనమైంది
- నీట్ పీజీ ప్రవేశ పరీక్ష వాయిదాపై కాంగ్రెస్ ఆగ్రహం

ఢిల్లీ(జనంసాక్షి): నీట్ యూజీ, యూజీసీ నెట్ ప్రశ్నపత్రాల లీకేజీతో ముసు రుకున్న వివాదాల నేపథ్యంలో ఆదివారం

మిగతా 2లో..

## 'నీట్'గా చీట్ చేశారు

- వెలుగులోకి విస్తుపోయే విషయాలు
- పేపర్ లీక్‌లో 'సాల్వర్‌గ్యాంగ్' ప్రమేయం

పాట్నా(జనంసాక్షి): నీట్ పరీక్షల్లో కొన్నేళ్లుగా ఇలాంటి అక్రమాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా పేపర్ లీక్‌లో 'సాల్వర్ గ్యాంగ్' హస్తం ఉన్నట్లు బయటపడటంతో బిహార్ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. జాతీయ స్థాయిలో ఈ

మిగతా 2లో..



# నియోజకవర్గానికో
## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

- ఒకే చోట ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఓబీసీ,మైనారిటీ గురుకులాలు
- పైలట్‌ప్రాజెక్ట్‌గా కొడంగల్, మధిర నియోజవర్గాల ఎంపిక
- ఇప్పటికే ఆ ప్రాంతాల్లో 20ఎకరాల చొప్పున భూసేకరణ పూర్తి
- అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించిన ఆయన ఈ మేరకు సాధ్యాసాధ్యలపై అధికారులక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర అధికారులు హాజరయ్యారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసే దిశగా ఆర్కిటెక్చర్స్ రూపొందించిన పలు నమూనాలను పరిశీలించిన సీఎం, డిప్యూటీ సీఎం పరిశీలించారు. అంతేగాక రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఓబీసీ,మైనారిటీ గురుకులాల ఒకే చోటకు చేర్చనున్నట్లు తెలిపారు. ఇందుకోసం పైలట్ ప్రాజెక్ట్ గా కొడంగల్, మధిర నియోజవర్గాల్లో ఏర్పాటు చేయనున్న సీఎం తెలిపారు. ఇప్పటికే కొడంగల్, మధిర నియోజకవర్గాల్లో 20ఎకరాలచొప్పున సేకరించిన ప్రభుత్వం సేకరించిందని తెలిపారు.

## భూమికి దగ్గరగా గ్రహశకలం
2038లో ఘటన.. ఢీకొనే అవకాశం 72శాతం : నాసా 10లో



బీఆర్ఎస్‌కు
## మరో షాక్
### కాంగ్రెస్‌లోకి జగిత్యాల ఎమ్మెల్యే

హైదరాబాద్ (జనంసాక్షి) : వరుస ఓటములతో కుంగిపోతున్న బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. రెండ్రోజుల క్రితం సీనియర్ నేత పోచారం శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వీడగా.. తాజాగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్

మిగతా 2లో..



# హైదరాబాద్‌లో కుండపోత
### నగరంలో భారీ వర్షం.. రహదారులు జలమయం

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నగరంలో పలు చోట్ల ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్, మియాపూర్, చందానగర్, లింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, చంపాపేట్, సైదాబాద్, చాదర్‌ఘాట్, మలక్‌పేట్, సరూర్‌నగర్, అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్, బోరబండ, పంజాగుట్ట, యూసఫ్‌గూడ, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది.దీంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బంది పడ్డారు. వనస్థలిపురం వద్ద భారీ వర్షానికి హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వరదనీరు చేరింది. రహదారి విస్తరణ పనులు జరుగుతుండగా.. మరోవైపు రోడ్డుపై వరదనీరు చేరడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. చింతల్‌కుంట వద్ద ట్రాఫిక్ జామ్ అయింది. వరదనీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదిలాయి.

# ముఖ్యమంత్రి అన్నీ కటింగులేనా!
### నర్సింహారెడ్డి కమిషన్ ముందు హాజరై మా వాదన వినిపిస్తాం:కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం అంటే కటింగ్ మాస్టరా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. ప్రతి పథకంలో లబ్ధిదారుల సంఖ్యకు కోతపెటడమే లక్ష్యమా..? సీఎం అనే పదానికి ఇదే సరికొత్త నిర్వచనమా? అంటూ సోషల్ మీడియా వేదికగా నిలదీశారు. నాడు పరుగు పరుగున వెళ్లి




మిగతా 2లో..

లోటు బడ్జెట్‌లోనూ
# హామీల అమలు
### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): లోటు బడ్జెట్‌లో ఉన్నా, తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లాలోని చిట్యాల వద్ద ఉన్న ఎన్‌హెచ్ 65 ఫ్లైఓవర్‌కు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి మాట్లాడుతూ బీఆర్?ఎస్? పదేళ్లలో చేయని అభివృద్ధి, కాంగ్రెస్ ఆరు నెలల్లో చేసిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని హామీ



మిగతా 10 లో..



# నేటి నుంచి లోక్‌సభ సమావేశాలు
### తొలిరోజు ప్రొటెంస్పీకర్‌గా భర్తృహరి మహతాబ్‌తో ప్రమాణంచేయించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
26 స్పీకర్ ఎన్నిక ● 27న ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించున్న రాష్ట్రపతి

న్యూఢిల్లీ(జనంసాక్షి): 18వ లోక్‌సభ తొలి సెషన్ సోమవారం ఆరంభం కానుంది. ఈ నెల 24, 25 తేదీల్లో కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా ఒడిశాకు చెందిన సీనియర్ ఎంపీ భర్తృహరి మహతాబ్ వ్యవహరించనున్నారు. భర్తృహరి మహతాబ్ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ముందే బిజు జనతాదళ్‌ను వీడి బీజేపీలో చేరారు. కటక్ నుంచి పోటీచేసి ఏడోసారి విజయదుందుభి మోగించారు. సోమవారం ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్‌తో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మిగతా 2లో..

# మందుపాతర పేలి..
### ఇద్దరు జవాన్లు మృతి.. సుక్మా జిల్లాలో ఘటన

రాయ్‌పూర్(జనంసాక్షి): ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా ప్రాంతంలో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడ్డారు. సిలిగేర్–టేకులగూడెం ప్రాంతంలో మావోయిలు మందుపాతర పేల్చడంతో ఇద్దరు జనాన్లు వీరమరణం పొందారు. సైనికుల కదలికలను గమనించిన మావోయిలు ఐఈడీ పేలుడుకు పాల్పడినట్లు సమాచారం. ట్రక్కును లక్ష్యంగా చేసుకొని మావోలు ఐఈడీని పేల్చగా.. ఇద్దరు జవాన్లు దుర్మరణం చెందగా మరో మరికొందరు సైనికులు గాయపడ్డట్లు సమాచారం. ప్రస్తుతం సంఘటనా స్థలంలో భద్రతా బలగాలను మోహరించి ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సిలిగేర్ నుంచి పూర్వీ వెళ్లే రహదారిపై పేలుడుకు పాల్పడినట్లు సమాచారం. పేలుడు ధాటికి జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో ఇద్దరు సైనికులు మిగతా 2లో..





ముచ్చటగా మూడోసారి..
## 'పుష్పక్' ప్రయోగం విజయవంతం

బెంగళూర్లు(జనంసాక్షి): పునర్వినియోగ వాహకనౌకల సామర్థ్యాన్ని పరీక్షించే ప్రయోగం మూడోసారి విజయవంతమైనట్లు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వెల్లడించింది. ఈసారి మరింత సవాళ్లతో కూడిన వాతావరణంలో ప్రయోగాన్ని చేపట్టినట్లు తెలిపింది. అంతరిక్షం నుంచి వచ్చే వాహక నౌక పనితీరు, ల్యాండింగ్ పరిస్థితులను తాజా ప్రయోగం ద్వారా కళ్లకు కట్టినట్లు

మిగతా 2లో..

# పేకమేడల్లా.. కూలుతున్న వంతెనలు
### వరుస ఘటనలతో ఆందోళనలో బీహార్ ప్రజలు

పట్నా(జనంసాక్షి): బిహార్‌లో వరుసగా వంతెనలు కుప్పకూలుతున్నాయి. ఇప్పటికే రెండు బ్రిడ్జిలు పేకమేడలా కూలిపోగా తాజాగా తూర్పు చంపారన్ జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న మరో వంతెన కూలిపోయింది.ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. వారం రోజుల వ్యవధిలో ఇది మూడో ఘటన కావడం గమనార్హం. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మిగతా 2లో..



# ఆరోగ్య తెలంగాణే లక్ష్యం
### ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
### రోగులకు మెరుగైన వైద్యం అందిస్తాం:మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్(జనంసాక్షి): ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, రోగులకు మెరుగైన వైద్యం అందించి, ఆరోగ్య తెలంగాణ రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఎస్ఆర్‌నగర్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రైవేటు ఆసుపత్రులు సహకరించాలని కోరారు. ప్రజల కు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచామని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం పేదలకు అందుబాటు ధరల్లో వైద్య సేవ లు అందించాలన్నారు. నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్?గా పని చేసిన డా.శరత్ చంద్ర మారుమూల గ్రామాలకు వెళ్లి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారని గుర్తు చేశా రు. సీఎం నేతృత్వంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక ప్రణాళికతో ముందుకువెళుతున్నారని తెలిపారు



## 'పుష్పక్' ప్రయోగం
# విజయవంతం

పేర్కొంది. అంతరిక్షంలోకి ప్రయోగించిన ఉపగ్రహాల్లోని విడిభాగాలు, వాటిని మోసుకెళ్లే వాహకనౌకల పునరుద్ధరణ దిశగా ఇస్రో ఈ ఆర్‌ఎల్‌వీ ఎల్‌ఈఎక్స్ ప్రయోగాలను చేపడుతోంది. తద్వారా ఆర్‌ఎల్‌వీల అభివృద్ధికి అవసరమైన అత్యంత కీలకమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందడంలో ఇస్రో నైపుణ్యాన్ని తాజా ప్రయోగం పునరుద్ఘాటిస్తున్నట్లు తెలిపింది. ల్యాండింగ్ ఎక్స్‌పెరిమెంట్ సిరీస్‌లో చివరి పరీక్షను కర్ణాటక చిత్రదుర్గలోని ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ లో ఆదివారం ఉదయం నిర్వహించినట్లు వెల్లడించింది. ఆర్‌ఎల్‌వీ ఎల్‌ఈఎక్స్-01, ఎల్‌ఈఎక్స్-02 మిషన్ విజయవంతమైన తర్వాత మూడో ప్రయోగాన్ని మరిన్ని సవాళ్లు, తీవ్రమైన గాలి పరిస్థితుల్లో చేపట్టినట్లు తెలిపింది. తద్వారా స్వయంప్రతిపత్తి ల్యాండింగ్ సామర్థ్యాన్ని తిరిగి ప్రదర్శించినట్లు వివరించింది. 'పుష్పక్' పేరుతో పిలిచే ఈ రెక్కల వాహనాన్ని భారతీయ నౌకాదళానికి చెందిన చినూక్ హెలికాప్టర్ ద్వారా తీసుకెళ్లి రన్‌వేకి నాలుగు కిలోమీటర్ల దూరం, 4.5 కిలోమీటర్ల ఎత్తులో జారవిడిచారు. అక్కడి నుంచి క్రాస్-రేంజ్ కదలికలను స్వతంత్రంగా చేపడుతూ రన్‌వే దిశగా వచ్చింది. సెంటర్‌లైన్ వద్ద కచ్చితమైన సమాంతర ల్యాండింగ్‌ను ప్రదర్శించింది. తక్కువ 'లిఫ్ట్-టు-డ్రాగ్' నిష్పత్తితో కూడిన ఏరోడైనమిక్ కాన్ఫిగరేషన్ కారణంగా ల్యాండింగ్ వేగం గంటకు 320 కిలోమీటర్ల కంటే ఎక్కువగా ఉందని ఇస్రో తెలిపింది. రన్‌వేపై ల్యాండ్ కాగానే వాహకనౌక వేగం బ్రేక్ పారాచూట్‌తో తగ్గిందని ఇస్రో తెలిపింది. అనంతరం ల్యాండింగ్ గేర్లు బయటకు వచ్చి వాహనం పూర్తిగా ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ సమయంలో స్థిరత్వం కోసం నోస్ వీల్ స్టీరింగ్ వ్యవస్థ, రడ్డర్‌ను ఆర్‌ఎల్‌వీ ఉపయోగించుకున్నట్లు వెల్లడించింది. ఎల్‌ఈఎక్స్-02 ప్రయోగంలో ఉపయోగించిన రెక్కల వాహనం, ఫ్లయిట్ సిస్టమ్స్‌ను ఎలాంటి మార్పులు లేకుండా తాజా ప్రయోగంలో వాడినట్లు తెలిపింది.

# ముఖ్యమంత్రి అన్నీ కటింగులేనా..!

రైతులను లోన్ తెచ్చుకోమన్నారని.. నేడు రూ.2లక్షల రుణమాఫీకి సవాలక్ష కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రూ.39వేలకోట్లు.. ఇప్పుడు రూ.31వేలకోట్లకు కటింగ్ పెట్టి కుదించారన్నారు. పాసుబుక్కులు లేవనే నెపంతో లక్షల మందికి శఠగోపం పెట్టే కుటిల ప్రయత్నం చేస్తే సహించమన్నారు. రేషన్ కార్డు సాకు చూపి.. లక్షల మందికి మొండిచెయ్యిచ్చే కుతంత్రం చేస్తే భరించమన్నారు. ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారని కొంతమందికి.. చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారని ఇంకొంతమందికి.. శూన్యహస్తం చూపే చీకటి పన్నాగాన్ని చూస్తూ ఊరుకునేది లేదన్నారు. మొన్న లక్షలాది మందిని రూ.500 సిలిండర్ పథకానికి దూరం చేశారని.. నిన్న 200 యూనిట్ల పథకానికి ఆంక్షలు పెట్టి ఆగమాగం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రూ.2లక్షల రుణమాఫీని కూడా ఎగ్గొట్టేందుకు లక్షలాది మంది రైతులకు ఎగనామం పెడతామంటే కుదరదన్నారు. నాట్ల నాడు ఇవ్వాల్సిన రైతుబంధుకు ఇప్పటికీ దిక్కులేదని.. ఓట్ల పండగ ముగిసినా.. ఎకరానికి రూ.7500ల రైతుభరోసాకు అడ్రస్సే లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రచారంలో 'అందరికీ అన్నీ' అన్నారని.. అధికారంలోకి రాగానే 'కొందరికే కొన్ని' అంటూ కోతపెడుతున్నారని ఎద్దేవా చేశారు. రుణమాఫీపై మాట తప్పినా.. మడమ తిప్పినా.. లక్షలాది రైతు కుటుంబాల తరపున ప్రశ్నిస్తాం.. పోరాటం చేస్తామంటూ ఆయన ఎక్స్(ట్విట్టర్) వేదికగా స్పందించారు.

# నేటి నుంచి లోక్‌సభ సమావేశాలు

ప్రమాణం చేయిస్తారు. అనంతరం పార్లమెంట్‌కు చేరుకోనున్న భర్తృహరి 18వ లోక్‌సభకు కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రమాణం చేయిస్తారు. తొలుత ప్రధాని నరేంద్ర మోదీతో భర్తృహరి ప్రమాణం చేయిస్తారు. తర్వాత తనకు సహాయకులుగా రాష్ట్రపతి నియమించిన ప్యానల్ ఆఫ్ ఛైర్‌పర్సన్‌లతో భర్తృహరి ప్రమాణం చేయిస్తారు. అయితే లోక్‌సభ స్పీకర్ ఎన్నిక ఈ నెల 26వ తేదీన జరగనుంది. అనంతరం ప్రధానమంత్రి కేంద్ర మంత్రులను సభకు పరిచయం చేస్తారు. జూన్ 27న పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. 28వ తేదీ నుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. జులై 2 లేదా 3వ తేదీన ఈ చర్చకు ప్రధాని మోదీ సమాధానమిచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత కొన్ని రోజుల విరామం అనంతరం జులై 22న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభంకానున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను జులై 22న ప్రవేశపెట్టనున్నారు.

## రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్‌గా
# వద్దిరాజు రవిచంద్ర
### నియమించిన కేసీఆర్



**హైదరాబాద్(జనంసాక్షి):** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా ఎంపీ వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. పార్టీ విప్‌గా ఎంపీ దీవకొండ దామోదర్ రావునకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ కేసీఆర్ లేఖ రాశారు. ఇదిలా ఉండగా.. ఇటీవల బీఆర్ఎస్ అధినేత రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా సీనియర్ నేత కేఆర్ సురేశ్‌రెడ్డిని నియమించారు. పార్లమెంటరీ పార్టీ, రాజ్యసభ పక్షనేతగా ఉన్న కే కేశవరావు స్థానంలో సురేశ్‌రెడ్డిని నియమించారు. కేకే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో ఆయన స్థానంలో సురేశ్‌రెడ్డిని పార్టీ పక్షనేతగా ప్రకటించిన కేసీఆర్.. ఈ మేరకు కేఆర్ సురేశ్‌రెడ్డిని నియమిస్తూ రాజ్యసభ సెక్రటరీ జనరల్, లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు లేఖ రాసిన విషయం తెలిసిందే.


# పద్మశ్రీ అవార్డు గ్రహీత రామచంద్రయ్య కన్నుమూత



**మణుగూరు(జనంసాక్షి):** పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య(65) అనారోగ్యంతో ఆదివారం కన్నుమూశారు. గత కొంతకాలంగా ఊపిరితి త్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆదివాసి దేవతలైన సమ్మక్క సారలమ్మ జీవిత చరిత్రను కంచు మేళం ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన రామచంద్రయ్యకు కేంద్ర ప్రభుత్వం 2022లో పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించింది.

# భాజపా, ఆర్‌ఎస్‌ఎస్‌ల కనుసన్నల్లో ఎన్టీయే

జరగాల్సిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షను కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్రంపై విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "నీట్‌లో జరిగిన అక్రమాలకు అధికారులను మార్చడం విద్యా వ్యవస్థలోని సమస్యకు పరిష్కారం కాదు. ఎన్‌టీఏ స్వయం ప్రతిపత్తి గల సంస్థ. కానీ.. ప్రస్తుతం అది భాజపా, ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవహరిస్తోంది. విద్యార్థులకు న్యాయం జరిగేలా చూసే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి. ఇప్పుడు నీట్ పరీక్ష వాయిదా పడింది. ఈ పది రోజుల్లో దాదాపు 4 పరీక్షలను వాయిదా వేయడమో, రద్దు చేయడమో చేశారు. పేపర్ లీకేజీలు, అవినీతి, అవకతవకలు మన విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాయి. దీని వల్ల నీట్ అభ్యర్థుల భవిష్యత్తు చిన్నాభిన్నం అవుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ హయాంలో దేశంలో విద్యావ్యవస్థ ధ్వంసమైందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. భాజపా పాలనలో విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టకుండా ప్రభుత్వంపై పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అసహనం వ్యక్తం చేశారు. పేపర్ లీక్ రాకెట్, విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిస్సహాయంగా ఉందన్నారు. అసమర్థ మోదీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు పెను ప్రమాదమని, దేశ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్షను తొలుత మార్చి 3న నిర్వహించాల్సి ఉండగా.. ఆ తర్వాత జూలై 7న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అనంతరం జూన్ 23కి అంటే ఈరోజుకి సవరించారు. అయితే.. కొన్ని గంటల ముందు శనివారం రాత్రి 10 గంటలకు కేంద్ర ఆరోగ్యశాఖ స్పందిస్తూ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. దీంతోపాటు జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ సుబోధ్ సింగ్‌కు ఉద్వాసన పలికింది. నీట్ యూజీలో అక్రమాలపై సీబీఐ దర్యాప్తునకు కేంద్ర విద్యాశాఖ ఆదేశించింది. ముందు జాగ్రత్త చర్యగా నీట్ పీజీ పరీక్షను వాయిదా వేస్తున్నామని శనివారం కేంద్ర ఆరోగ్యశాఖ



వెల్లడించింది. అతి త్వరలో పరీక్ష తేదీని ప్రకటిస్తామని తెలిపింది. వాయిదావల్ల విద్యార్థులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొంది.

### వెలుగులోకి విస్తుపోయే విషయాలు

గ్యాంగ్ కీలక సభ్యుడు రవి అత్రి హస్తం ఉన్నట్లు బలంగా విశ్వసిస్తున్నారు. అతడి కనుసన్నల్లోనే నీట్ పేపర్ లీకైనట్లు భావిస్తున్నారు. నీట్ పేపర్ లీక్ వెనక ఈ గ్యాంగ్ హస్తం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ముఠా ప్రశ్నపత్రాన్ని ముందుగానే చేజిక్కించుకోవడం.. దానికి సమాధానాలు తయారు చేసి.. వాటిని సోషల్ మీడియా ద్వారా కొనుగోలుదార్లకు పంపడంలో అందెవేసిన చెయ్యి. గతంలో కూడా వేర్వేరు రాష్ట్రాల్లోని పలు పరీక్ష పత్రాలను లీక్ చేసిన కేసుల్లో రవి అత్రి పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. అతడికి ఆయా ప్రాంతాల్లోని ఎగ్జామ్ మాఫియాతో బలమైన సంబంధాలున్నాయి. ప్రశ్న పత్రాలను పరీక్షకు ఒక రోజు ముందు సంపాదించడంలో ఇతడు నిష్ణాతుడు. ఈ సాల్వర్ గ్యాంగ్‌కు డబ్బులు చెల్లిస్తే అసలు అభ్యర్థుల స్థానంలో నకిలీలను ప్రవేశపెట్టి పరీక్షలు రాయిస్తుంది. కచ్చితంగా ర్యాంక్ వస్తుందన్న హామీ ఇచ్చి.. భారీగా సొమ్ములు తీసుకొని ఈ పనిచేస్తుంది. 2007లో రవి అత్రిని తల్లిదండ్రులు మెడికల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ కోసం సిద్ధమయ్యేందుకు రాజస్థాన్‌లోని కోటాకు పంపించారు. అతడు అక్కడ కొన్నేళ్లపాటు చదువుకొని 2012లో పీజీఐ రోహ్‌తక్‌లో సీటు సంపాదించాడు. నాలుగో ఏడాది డ్రాపౌట్ అయ్యాడు. అప్పటికే అతడు ఎగ్జామ్ మాఫియాతో సంబంధాలు పెట్టుకున్నాడు. ఇతరుల మెడికల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్స్‌కు అతడు హాజరై పేపర్ రాసేవాడు. దీంతోపాటు లీకైన పేపర్లను పంపిణీ చేయడంలో కీలక పాత్ర పోషించడం మొదలుపెట్టాడు. ఇతడిని ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. ఈసారి నీట్ పేపర్ లీకేజీలో కేంద్ర బిందువుగా నిలిచిన వ్యక్తి సంజీవ్ ముఖియా. ఇతడు కూడా సాల్వర్ గ్యాంగ్‌లో సభ్యుడే. ఇతడి కుమారుడు కూడా దీనిలో కీలక పాత్ర పోషించాడు. గతంలో బీపీఎస్‌సీ టీచర్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ పరీక్ష, కానిస్టేబుల్ పరీక్షల లీకుల్లో కూడా వీరి హస్తం ఉంది. ప్రస్తుతం నీట్ వివాదం పెద్దదికావడంతో సంజీవ్ ముఖియా నేపాల్ పారిపోయినట్లు అనుమానిస్తున్నారు. బిహార్ పొరుగు రాష్ట్రమైన ఝార్ఖండ్‌లోని హజారీబాగ్ ప్రాంతం లీకులకు కేంద్రంగా మారుతోంది. ఇక్కడ ఒయాసిస్స్ స్కూల్ నీట్ పేపర్ లీకేజీలో కీలకంగా వ్యవహరించినట్లు బిహార్ పోలీస్‌లోని ది ఎకనామిక్ అఫెన్స్ వింగ్ గుర్తించింది. ఇక్కడ ట్యాంపర్ చేసిన నీట్ ప్రశ్నపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. మార్చిలో బీపీఎస్‌సీకి చెందిన టీచర్ రిక్రూట్‌మెంట్ పరీక్ష పత్రాన్ని కూడా ఇక్కడి నుంచే లీక్ చేశారు. అప్పుడు కూడా ఇక్కడ 268 మంది అభ్యర్థులకు ముందు రోజు రాత్రి ప్రశ్నపత్రం అందినట్లు అధికారులు గుర్తించారు.

### దేశ యువతకు మోదీ క్షమాపణ చెప్పాలి

పరీక్షను ముందు రోజు రాత్రి రద్దు చేసి విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్‌పై బాధ్యత మోదీ ఆయన మంత్రి వర్గంపై ఉందని, దేశ యువతకు మోదీ క్షమాపణ చెప్పాలని ఆయన కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన ఎక్స్‌వేదికగా కోరారు.

# నేడు హస్తినకు సీఎం రేవంత్

**మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానంతో చర్చించే అవకాశం**
**పీసీసీ అధ్యక్షుడి ఎంపిక**
**నామినేటెడ్ పోస్టులపైనా మంతనాలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** పార్లమెంట్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ వెళ్లనున్నారు. సోమవారం, మంగళవారం దిల్లీలో ఉండనున్న సీఎం..పార్టీ పెద్దలతో సమావేశం కానున్నారు. మంత్రిమండలి విస్తరణ, పీసీసీ అధ్యక్షుడి ఎంపిక తదితర అంశాలపై చర్చించే అవకాశముంది. పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన రాష్ట్రానికి చెందిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశా నిర్దేశం చేయనున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముగిసి పాలనపై పూర్తి స్థాయిలో దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలోనే మంత్రివర్గాన్ని విస్తరించనున్నట్లు తెలిసింది. దీనిపై ఏఐసీసీ ముఖ్య నాయకులతో ఇప్పటికే చర్చించినట్లు సమాచారం. ఈ నెలాఖరుకు లేదంటే జులై మొదటి వారంలో విస్తరణ ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి కాకుండా మరో 11 మంది మంత్రి వర్గంలో ఉన్నారు. సీనియర్ నాయకులు, ముఖ్యులు, శాసనసభ ఎన్నికలకు ముందు పార్టీలో చేరిన వారికిచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకోవడంతో కొన్ని జిల్లాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కగా, కొన్ని జిల్లాలకు అసలు చోటే లభించలేదు. మరోవైపు భారాస నుంచి ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలు వచ్చి చేరగా, మరికొందరు చేరే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా మరో ఆరుగురిని కొత్తగా మంత్రివర్గంలోకి చేర్చుకోవచ్చు. ప్రస్తుతం నలుగురికి అవకాశం ఉండొచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ఆధారంగా వీటిలో మార్పుచేర్పులు ఉంటాయని అధిష్ఠానం అప్పుడు వారికి హామీ ఇచ్చింది. అలాగే మంత్రి పదవులను కూడా ఆశించే వారి సంఖ్య భారీగా ఉండటంతోఈ నేపథ్యంలో హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.



# పేకమేడల్లా కూలుతున్న వంతెనలు

ఆధ్వర్యంలో మోతీహరి ప్రాంతంలో రూ.1.5 కోట్ల వ్యయంతో 16 మీటర్ల వంతెనను నిర్మిస్తున్నారు. నిర్మాణ దశలో ఉన్న ఈ వంతెన కూలిపోవడానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన అధికారులు శాఖాపరమైన దర్యాప్తునకు ఆదేశించారు. కారకులపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దీపక్ కుమార్ సింగ్ తెలిపారు. ఈ వంతెన నిర్మాణానికి గతంలో స్థానికులు అడ్డుపడ్డారు. దీంతో వారే కూల్చేసి ఉంటారా? అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా వాడుకలో ఉన్న సివాన్ జిల్లాలోని గండక్ కాలువపై నిర్మించిన వంతెన భారీ శబ్దంతో శనివారం కూలిపోయిన సంగతి తెలిసిందే. దాదాపు 40 సంవత్సరాల క్రితం నిర్మించారని, సరైన నిర్వహణ లేకపోవడంతోనే వంతెన కూలిపోయిందని సమాచారం. మరోవైపు అరారియా జిల్లాలో బక్రా నదిపై రూ.కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఓ వంతెన ప్రారంభానికి ముందే కుప్పకూలింది. దీనికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. వారం రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలో మూడు వంతెనలు కూలిపోవడంతో అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ప్రమాదవశాత్తు కూలిపోయాయా? లేదా? ఎవరైనా కూల్చి వేస్తున్నారా? అనే కోణంలో అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు.

## బీఆర్ఎస్‌కు మరో షాక్

అదేబాటలో నడిచారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## మందుపాతర పేలి..

చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. మిగతా సైనికులకు చికిత్స అందిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఘటనపై ఏఎస్పీ ఆకాశ్‌రావు వివరాలు వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం సుక్మా జిల్లా ఝుగర్‌గుండ ప్రాంతంలోని క్యాంప్ సిలిగేర్, టేకులగూడెం మధ్య జవానుల వాహనాన్ని లక్ష్యంగా చేసుకున్నారని.. ఐఈడీ సహాయంతో పేలుడుకు పాల్పడ్డారని తెలిపారు. వాహనంలో 2021 కోబ్రా బెటాలియన్‌కు చెందిన డ్రైవర్ విష్ణు, కానిస్టేబుల్ శైలేంద్ర వీరమరణం పొందారని తెలిపారు. సమాచారం అందుకున్న సీఆర్పీఎఫ్, కోబ్రా బెటాలియన్ బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయని తెలిపారు. ప్రస్తుతం సంఘటనా స్థలంలో తనిఖీలు కొనసాగుతున్నాయని వివరించారు.

## నేడు ఇంటర్ సప్లిమెంటరీ ఫలితాలు..

2గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మే 24 నుంచి జూన్ 3వరకు ఒఉ ఎనిబవతీ ఒటలజీనిఇవట రాబీజూజూశ్రీవవనిబిజీటీఎ పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. విద్యార్థులు తమ ఫలితాలను వెబ్‌సైట్‌లో చేసుకోవచ్చు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షకు దాదాపు దాదాపు నాలుగున్నర లక్షల మంది విద్యార్థులు హాజరైనట్లు సమాచారం. వీరిలో పరీక్షల్లో ఫెయిలైనవారితో పాటు ఫస్టియర్‌లో ఇంప్రూవ్‌మెంట్ కోసం రాసిన విద్యార్థులూ ఉన్నారు.

## అమెరికాలో కాల్పులు..

8 నెలల క్రితం అమెరికా వెళ్లాడు. టెక్సాస్ రాష్ట్రంలోని డాలస్‌లో ఓ సూపర్‌మార్కెట్‌లో పనిచేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం గోపీకృష్ణ కౌంటర్‌లో ఉండగా.. ఓ దుండగుడు నేరుగా వచ్చి తుపాకీతో అతడిపై కాల్పులు జరిపాడు. తీవ్రగాయాలతో గోపి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అనంతరం దుండగుడు ఓ వస్తువు తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఆ తర్వాత గోపీకృష్ణను ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయాడు. ఈ సమాచారం తెలియడంతో అతడి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. గోపి స్వగ్రామం యాజలిలో విషాదఛాయలు అలముకున్నాయి. మరోవైపు దుండగుడు కాల్పులు జరిపిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.



# హైదరాబాద్‌లో కుండపోత



హైదరాబాద్‌లో వర్షం దంచికొట్టింది. చాలా ప్రాంతాల్లో వరుణుడి ధాటికి లోతట్టు ప్రాంతాల్లోకి వరదనీరు చేరింది. మలక్ పేట రైల్వే వంతెన కింద భారీగా వరద నీరు చేరడం వల్ల వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి. మహబూబ్ మెన్షన్ మార్కెట్ ఎదురుగా రహదారిపై పెద్దఎత్తున వర్షపునీరు నిలిచింది. రహదారులు వరద కాలువలను తలపిస్తున్నాయి. వర్షపునీటిలో ఆగిపోతున్న వాహనాలను నెట్టుకుంటూ వెళ్తూ ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు కనిపించాయి. ఈ క్రమంలో భారీగా రాకపోకలకు తీవ్ర అంతరాయం జరిగింది. అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించేందుకు చర్యలు చె?పట్టారు. ఖైరతాబాద్, పంజాగుట్ట చౌరస్తాల్లో వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. భారీగా నిలిచిన వర్షపు నీటిని ఖాళీచేసేందుకు బల్దియా యంత్రాంగం రంగంలోకి దిగింది. వాహనదారులు ముందస్తుగా ప్రత్యామ్నాయ రహదారుల్లో ప్రయాణించాలని ట్రాఫిక్ పోలీసులు సూచిస్తున్నారు. అప్రమత్తమైన ట్రాఫిక్ యంత్రాంగం చాలా ప్రాంతాల్లో వాహనాలను దారి మళ్లిస్తున్నారు. హైదరాబాద్‌లోని మియాపూర్, కొండాపూర్, రాయదుర్గం, చాదర్‌ఘాట్, సరూర్‌నగర్, అమీర్‌పేట, బోరబండ, పంజాగుట్ట, జూబ్లీహిల్స్‌లో జడివాన కురిసింది. మలక్‌పేట్, సైదాబాద్, చంపాపేట్, కొత్తపేట్ ముషీరాబాద్, కవాడిగూడ, చిక్కడపల్లి బాగ్‌లింగంపల్లి, మెహిదీపట్నం గుడిమల్కాపూర్, చార్మినార్, చాంద్రాయణగుట్టలోని పరిసార ప్రాంతాల్లో రోడ్లను వర్షపు నీరు ముంచెత్తింది. కాగా అధిక ఉష్ణోగ్రత ఉక్కపోతతో అల్లాడిపోతున్న నగరవాసులకు వర్షం ఉపశమనం కలిగించింది. హైదరాబాద్‌లోని పాతబస్తీ బహదూర్? పుర, చార్మినార్, చాంద్రాయణగుట్ట, యాకుత్పురా, బార్కస్, ఫలక్?నుమ తదితర ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. రోడ్లపై ఉప్పొంగిన వర్షం నీటితో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురయ్యారు. ఎక్స్? రోడ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ కింద రోడ్?పై వర్షం ఆగిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు, ఛత్రినాకా ప్రాంతంలో సైతం రోడ్?పై వర్షం నీరు భారీగా నిలిచిపోవడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. నూర్ ఖాన్ బజార్, బాల్ శెట్టి ఖేత్ ప్రాంతంలో రోడ్?పై వర్షపు నీరు నిలిచింది.

# చార్‌ధామ్ యాత్రలో విషాదం
### ఇద్దరు భక్తుల మృతి.. 157కు చేరిన మృతుల సంఖ్య

**డెహ్రాడూన్(జనంసాక్షి):** చార్‌ధామ్ యాత్రలో విషాదం చోటు చేసుకున్నది. ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్‌లో ఇద్దరు, యమునోత్రి ధామ్‌లో మరో ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. దాంతో ఇప్పటి వరకు యాత్రలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల సంఖ్య 157కి చేరింది. యాత్రలో ఇప్పటివరకు అత్యధికంగా కేదార్‌నాథ్‌లో 73 యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. బద్రీనాథ్‌లో 38, గంగోత్రిలో 13, యమునోత్రి ధామ్‌లో 29 మంది ప్రాణాలు విడిచినట్లుగా అధికార వర్గాలు తెలిపాయి. అయితే, బద్రీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి, యమునోత్రి ధామ్‌లు ఎత్తయిన హిమాలయపర్వతాల్లో ఉన్నాయి. ఎక్కడ ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉంటాయి. అదే సమయంలో ఎప్పటికప్పుడు వాతావరణం మారిపోతూ ఉంటుంది. శీతల ప్రాంతం కావడంతో ఎక్కువ మంది యాత్రికులు గుండెపోటుతో మరణిస్తున్నట్లుగా తెలుస్తున్నది. అందులో ఎక్కువగా వృద్ధులే ఉంటున్నారని అధికార వర్గాలు తెలిపాయి. అయితే, యాత్రకు వెళ్లే భక్తులకు వైద్యాధికారులు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు జారీ చేస్తుంటారు. ఆరోగ్య పరిస్థితి బాగోలేదని భక్తులు ప్రయాణం చేయొద్దని వైద్యులు సూచిస్తున్నారు. వైద్యుల మాట వినకుండా ఎవరైనా యాత్రకు వెళితే రాతపూర్వకంగా ఫారం నింపేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాలినడకన కేదార్‌నాథ్, యమునోత్రి ధామ్‌లను సందర్శించే సమయంలో గంట నుంచి రెండు గంటల తర్వాత ఐదు నుంచి పది నిమిషాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. వచ్చని బట్టలు.. వాన నుంచి రక్షణ కోసం రెయిన్‌కోట్‌తో పాటు పల్స్ ఆక్సిమీటర్, థర్మామీటర్ పరికరాలు వెంట తీసుకెళ్లాలనిగుండెజబ్బులు, హైబీపీ, మధు మేహం తదితర సమస్యలతో బాధపడేవారంతా మం దులతో పాటు వై ద్యుల నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## నీళ్లిచ్చే వరకు నిరాహార దీక్ష కొనసాగిస్తా
**ఢిల్లీ మంత్రి అతిశీ**

**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీకి తాగు నీటిని విడుదల చేసే బ్యారేజీ గేట్లను హరియాణా ప్రభుత్వం మూసివేసిందని దిల్లీ జలవనరుల శాఖ మంత్రి ఆతిశీ అన్నారు. హత్నీకుండ్ బ్యారేజీ నిండా నీరున్నా విడుదల చేయట్లేదని ఆరోపించారు. వాటా ప్రకారం దక్కాల్సిన నీటిని విడుదల చేసేంతవరకూ నిరవధిక దీక్షను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. దేశ రాజధానికి హరియాణా నుంచి పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలన్న డిమాండ్‌పై ఒత్తిడి తెచ్చేందుకు అతిశీ చేపట్టిన దీక్ష మూడో రోజుకు చేరింది. "దిల్లీకి అందాల్సిన నీటి కంటే 100 ఓఉఆ తక్కువగా హరియాణా ప్రభుత్వం విడుదల చేస్తోంది. దీంతో దాదాపు 28 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు" అని ఆమె 'ఎక్స్' వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. దిల్లీకి రావాల్సిన తాగు నీటిని విడుదల చేయాలని కోరుతూ అతిశీ శుక్రవారం నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. దక్షిణ దిల్లీలోని భోగల్‌లో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సతీమణి సునీతా కేజ్రీవాల్ ఉన్నారు.

# ఆయుధాలు అందించండి
**భాగస్వామ్య దేశాలను సాయం కోరిన జెలెన్‌స్కీ**

**కీవ్:** రష్యా, ఉక్రెయిన్ మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్‌లో రెండో అతిపెద్ద నగరం ఖార్కీవ్‌పై మాస్కో బాంబులతో విరుచుకుపడిన గంటల వ్యవధిలోనే కీవ్ ప్రతిదాడులకు దిగింది. ఆదివారం రాత్రి ఒకేసారి 30 డ్రోన్లతో దాడులు ప్రారంభించింది. అయితే అప్రమత్తమైన రష్యా దళాలు వాటిని కూల్చివేసినట్లు ఆ దేశ అధికారులు తాజాగా ప్రకటన విడుదల చేశారు. శనివారం ఖార్కీవ్‌లోని ఓ ఐదంతస్తుల భవనంపై రష్యా చేసిన బాంబుదాడిలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దాదాపు 40 మందికి పైగా గాయపడ్డారు. దీంతో రష్యాలోని పశ్చిమ బ్రయాన్స్క్, స్మోలెన్స్క్, లిపెట్స్క్ తదితర ప్రాంతాలపై దాడి చేసేందుకు ఉక్రెయిన్ డ్రోన్‌లను ప్రయోగించింది. అయితే, పసిగట్టిన రష్యా ఆర్మీ వాటిని కూల్చివేసింది. మరోవైపు ఇహోర్ తెరికోవ్ నగరంపై శుక్రవారం రాత్రి రష్యా జరిపిన క్షిపణి దాడిలో ఇద్దరు పౌరులు మృతి చెందగా.. 18 మంది గాయపడ్డారు. ఈ వరుస దాడుల నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిన్ జెలెన్‌స్కీ ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. భాగస్వామ్య దేశాలన్నీ ఉక్రెయిన్ వైమానిక రక్షణను బలోపేతం చేసుకునేందుకు సహకరించాలని కోరారు. అత్యాధునిక ఆయుధాలను సమకూర్చాలని విజ్ఞప్తిచేశారు. అమెరికా అంద జేయనున్న ఎఫ్-16 విమానాలు నడిపేందుకు వీలుగా త్వరితగతిన పైలట్‌లకు శిక్షణ ఇవ్వాలన్నారు. రష్యాను ఎదుర్కొనేందుకు సుదూర లక్ష్యాలను ఛేదిం చగలిగే ఆయుధాలను వినియోగించాల్సిన అవసరముందన్నారు

# పారిస్ ఒలంపిక్స్‌లో సత్తా చాటాలి

**క్రీడలకు తగిన ప్రాధాన్యత.. క్రీడాకారులకు ప్రోత్సహం : మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్ (జనంసాక్షి) :** అంతర్జాతీయ ఒలంపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీ స్టేడియంలో ఒలంపిక్ రన్‌ను ఉత్సహంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌లు హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి 9 కూడళ్ల నుంచి వచ్చిన ఒలింపిక్ క్రీడాజ్యోతిలకు, క్రీడాకారులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, మహేష్ కుమార్ గౌడ్‌లు క్రీడాకారులకు ఒలింపిక్స్ దే శు భాకాంక్షలు తెలిపారు. పారిస్ ఒలింపిక్స్‌లో భారతదేశ క్రీడాకారులు తమ సత్తా చాటి దేశ కీర్తి ప్రతిష్టలను పెంచాలని, తెలంగాణ నుంచి బరిలోకి దిగుతున్న ప్లేయర్లు నిఖత్ జరీన్, ఆకుల శ్రీజ, ఈషా సింగ్‌లు కూడా పతకాలు సాధించాలని అకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో, ఒలింపిక్స్‌లో రాణించిన క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒలింపిక్ సంఘం నాయకులు చాముండేశ్వరి నాథ్, మాజీ కోశాధికారి మహేశ్వర్, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# వసతిపై జిల్లా అధికారుల డేగకన్ను

**ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశం**
**ఆకస్మిక తనిఖీకి శ్రీకారం చుట్టిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)**

నాణ్యమైన విద్యను అభ్యసించాలని లక్ష్యం, పట్టుదల, జిజ్ఞాసతో ఇంటిని వదిలి సుదీర్ఘ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, గురుకులాలకు విద్యార్థులు చేరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయా వసతిగృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలపై అనేక ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఓ దశలో విద్యార్థుల సంక్షేమం పైన నీలి నీడలు కమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. వీటికి నిదర్శనంగా ఇటీవల దినపత్రికల్లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి చేరింది. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ విద్యార్థులు బస చేసే వసతి పై అధికారులు దృష్టి సారించాలని, ఆకస్మిక తనిఖీలు చేసి విద్యార్థుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.

జిల్లా పాలన అధికారి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీకి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఖమ్మంలోని ఎన్ఎస్పి క్యాంపు లో ఉన్న ఎస్సీ కాంప్లెక్స్ వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల రక్షణ పై సంక్షేమ అధికారులను అడిగి ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారులకు పలు సూచనలు చేశారు.



**మెనూపై నీలి నీడలు**

ఎన్ఎస్పి క్యాంపులోని ఎస్సీ బాలుర వసతిగృహం సి, బాలుర ఆనంద నిలయంలో విద్యార్థులకు అందించే మెనూపై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. స్టోర్‌లో ఉన్న కందిపప్పు నాణ్యత సరిగా లేదని గుర్తించారని సమాచారం. దీంతోపాటు విద్యార్థులకు అందించే మెనూ విషయంలో కూరల్లో ఉపయోగించే కారం శాంపిల్స్ సేకరించారు. ఈ ఘటన పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. అదరపు కలెక్టర్ స్వయంగా తనిఖీ చేసి వసతిలో అందించే సరుకుల విషయంలో శాంపిల్స్ సేకరించారంటే ఆ వసతిలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందని పలువురు అంటున్నారు. నిత్యం తనిఖీలు నిర్వహించే ఏఎస్‌సిడిఓ ఈ విషయాన్ని గుర్తించకపోవడం గమనార్హం. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని వసతిగృహాలు , గురుకులాల్లో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించే ఉంది. ఈ తనిఖీలు ప్రతిరోజు కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఏది ఏమైనా విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజనం అందితే వారు చదువుల్లో చురుకుగా ఉండే అవకాశం ఉంది.





## సీఎంకు ఉపాధ్యాయుల కృతజ్ఞతలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు.. గత 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అప్ గ్రెడేషన్ సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు పదోన్నతుల కల్పించడం అభినందనీయమని ఈ సందర్భంగా సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

## 'జాతీయ సెలవుదినంగా శివాజీ జయంతి'



**సికింద్రాబాద్ (జనంసాక్షి) :** శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ 1వ వార్షిక కృతజ్ఞతలు, ప్రశంసా సమావేశాన్ని సికింద్రాబాద్‌లోని మినర్వా కాంప్లెక్స్‌లో నిర్వహించారు. సుమారు 50 మంది మద్దతుదారులు, ఓటర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా యోగేశ్ ప్రభు జీ, అనిల్ కారేకర్, పర్మేశ్వరి, వెంకట్ దానధర్మ, చంద్రశేఖర్, వెంకటాచలం, శ్రీకాంత్, రాజేంద్ర యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు సీడీ చవాన్ అందరితో కలిసి శివాజీ మహారాజుకు ప్రార్థన చేశారు. శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ యొక్క వ్యవస్థాపక మరియు ఛైర్మన్ అయిన సీడీ చవాన్, శివాజీ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించేందుకు మద్దతు తెలిపిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణి బొగ్గు గనులమ్మితే చూస్తూ ఊరుకోం

- ఇంచు స్థలం అమ్మినా ఆందోళనకు దిగుతాం
- బీఆర్ఎస్ ఉద్యమాలు ఎలా ఉంటాయో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలకు తెలుసు
- కేంద్ర మంత్రి అయిన పదిరోజులు కాకముందే కార్మికుల నోట్లో మట్టికొడతారా?
- తెలంగాణ హక్కుల కోసం కార్మికులతో కలిసి పోరాడుతాం : మాజీమంత్రి కొప్పుల



**కరీంనగర్ బ్యూరో, జూన్ 23 (జనం సాక్షి) :** ఎప్పుడైనా నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు ఇవ్వడంగానీ లేక వేలం వేయడం గానీ చేస్తామని, ఇక్కడ లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థలను ప్రైవేటు పరం చేయడం చాలా దారుణమని బీఆర్ఎస్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తొమ్మిదేళ్ల కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఏ ఒక్క బొగ్గు గనిని కూడా ప్రైవేట్‌పరం కాకుండా కాపాడారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, నిన్నగాక మొన్న బాధ్యతలు తీసుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దేశంలో ఉన్న అనేక గనులతో పాటు సింగరేణి బొగ్గు గనులను కూడా వేలం వేయడానికి నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమని, సింగరేణి గనులను వేలం వేయడమే తొలి కార్యక్రమంగా తీసుకున్న ఘనుడు కిషన్ రెడ్డి అని పేర్కొన్నారు.

కరీంనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కొప్పుల మాట్లాడారు. సింగరేణి కేవలం ఒక కంపెనీ కాదు.. తెలంగాణ ఆర్థిక సామాజిక జీవనాడి అని, దక్షిణ భారతానికే వెలుగురేఖ అని అభివర్ణించారు. లక్షలాది మంది గ్రామీణ నిరుపేదలకు జీవితాన్నిచ్చిన సంస్థ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహిస్తూ, కార్మికుల, యాజమాన్యం సమిష్టి కృషితో నష్టాలను అధిగమించిందని వివరించారు. గత సంవత్సరంలో కూడా 32 శాతం లాభాల వాటాను శ్రామికులకు అందించినటువంటి సంస్థ సింగరేణి సంస్థ అన్నారు. దీనిని ప్రయివేటుపరం చేయడం ఓ దుర్మార్గమైన చర్య అన్నారు.

**తెలంగాణకు ద్రోహం చేస్తావా.. కిషన్‌రెడ్డి?**

'రాష్ట్ర ప్రయోజనాలు నీకు పట్టవా? సింగరేణి బొగ్గు గనులు అమ్ముతాం అంటే చూస్తూ ఊరుకోం.. సింగరేణిలో ఇంచు స్థలం అమ్మినా ఆందోళనకు దిగుతాం' అని కిషన్‌రెడ్డిని ఉద్దేశించి కొప్పుల అన్నారు. సింగరేణి ప్రైవేటుపరం చేస్తే జంగు సైరన్ మోగిస్తామన్నారు. జరగబోయే 90 బొగ్గు బావుల వేలంలో సింగరేణి సంబంధించిన శ్రావణపల్లి కోల్ బ్లాక్ కూడా ఉందన్నారు. ఇది కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. వేలాన్ని అభ్యంతరం చెప్పాల్సిన రేవంత్ రెడ్డి మోడీని ఆహ్వానిస్తున్నాడని, ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి వేలాన్ని వ్యతిరేకిస్తూ మోడీకి లేఖ రాసిండని గుర్తుచేశారు. స్వయంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేడు వేలం కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని తెలిపారు. ప్రయివేటుకు అప్పజెప్పే ఆలోచన విరమించుకోవాలని, కన్న తల్లి లాంటి సింగరేణిని కాపాడుకుందాం అని సింగరేణి కార్మికులకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు, గంగుల అశోక్ పాల్గొన్నారు.

## చిరంజీవిని కలిసిన బండి సంజయ్



**హైదరాబాద్ (జనంసాక్షి) :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పద్మభూషణ్, మెగాస్టార్ చిరంజీవిని కలిశారు. కొద్దిసేపటి క్రితం జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసానికి చేరుకున్న బండి సంజయ్‌ను చిరంజీవి సాదరంగా ఆహ్వానించి తన నివాసానికి తోడ్కొని వెళ్లారు. శాలువా కప్పి సత్కరించారు. ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. "సంజయ్ గారు... మీరు ఎంతో కష్టపడి పైకొచ్చారు. మీరు మంత్రి కావడం చాలా ఆనందంగా ఉంది. మీ అగ్రెసివ్ మెంటాలిటికి తగిన పోస్ట్ లభించింది."అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ తమను దగ్గరకు తీసుకుని పలకరించడం మర్చిపోలేని అనుభూతిగా మిగిలిందని ఈ సందర్భంగా చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్పందిస్తూ 'నేను విద్యార్థి దశలో మీ సినిమాలకు అభిమానిని"అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, బీజేపీ, జన సేన కూ టమి మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. ప్రజలకు మంచి పాలన అందిస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఇరువురు దేశ, రాష్ట్ర రాజకీయాలపై కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.

## ఆశాలకు ఎలాంటి 'పరీక్షలొద్దు'

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సీపీఐ(ఎం) విజ్ఞప్తి**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** 'రాష్ట్రంలో ఆశా వర్కర్లకు పరీక్ష నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన సర్క్యులర్ ఆధారంగా ఈ ప్రక్రియ ప్రారంభించినట్టు చెపుతున్నారు. కానీ 28వేల మంది ఆశా వర్కర్లు ఈ నిర్ణయం వల్ల తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు' అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నైపుణ్యం పెంచే ఉద్దేశమే ఉంటే ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని సూచించారు. ఇప్పటికే అనేక సందర్భాల్లో ట్రైనింగ్ ఇచ్చారని, పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్ ఇవ్వడమంటే కొందరిని తొలగించే ప్రమాదం లేదని చెప్పలేమని తెలిపారు. కరోనా కాలంలో కీలకపాత్ర పోషించిన ఆశాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ "హెల్త్ గ్లోబల్ లీడర్స్" అని అవార్డ్ కూడా ప్రకటించిందని గుర్తుచేశారు. అనునిత్యం గిరిజన ప్రాంతాల్లో గత 33 సంవత్సరాలుగానూ, మైదాన ప్రాంతాల్లో 19 సంవత్సరాల నుండి మహిళలకు, బాల బాలికలకు ఆరోగ్య సేవలందిస్తున్నట్టు పేర్కొన్నారు. కొత్తగా పరీక్ష పెట్టాలనే ఆలోచన ఉపసంహరించుకోవాలని, వారికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. వారి వేతనాలు, ఇన్సూరెన్స్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వంటి అనేక సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) కోరుతున్నట్టు తమ్మినేని ప్రకటించారు.

### ప్రపంచదేశాలతో పోలిస్తే..

# భారతదేశంలో మీడియా చాలావేగంగా ఎదుగుతోంది

- సమాజంలోని అంశాలపై మీడియా వాస్తవాలు రాయాలి
- కేయూ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం



**వరంగల్ ఈస్ట్, జూన్ 23 (జనంసాక్షి) :** ప్రపంచంలో మిగతా దేశాలతో పోలిస్తే భారతదేశంలో మీడియా చాలా వేగంగా ఎదుగుతుందని కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ వల్లాల రామచంద్రం అన్నారు. ఆదివారం దూరవిద్య కేంద్రంలోని జర్నలిజం (రెగ్యులర్) విభాగంలో 2022 -2024 విద్యా సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

జర్నలిస్టులు సమాజంలో చోటు చేసుకున్న పరిణామాలను ఉన్నది ఉన్నట్టుగా రాయాలని సూచించారు.జర్నలిజం విద్యార్థులకు మీడియా యూనిట్‌తో పాటు,స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్‌తో పాటు, దూరవిద్య కేంద్రం గ్రంథాలయంలో వినియోగించుకునేలా సంబంధిత దూరవిద్యా కేంద్రం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకొని జర్నలిజం విద్యార్థులు రేడియో పాటలను రికార్డు చేయడంతో పాటు ఎడిటింగ్ చేయడంతో పాటు, మీడియాలో వచ్చే వార్తలను కూడా రికార్డ్ చేసి ఎడిటింగ్ చేసేటువంటి ప్రక్రియలో మెలకువలను నేర్చుకోవాలన్నారు. ఈ దేశంలో జర్నలిస్టులకు సామాజిక బాధ్యత ఉందని, సమాజంలో జరిగే సంఘటనలు పరిణామాలను ఆకలింపు చేసుకొని వాస్తవాల ప్రతిపాదికన వార్తలు రాయాలని అన్నారు. గొంతులేని వారి గొంతుకగా మీడియా పని చేయాలని ఆచార్య రామచంద్రం అన్నారు. కేయూ , జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిజం ఇప్పుడు కొంతమంది పెట్టుబడిదారుల చేతుల్లో ఉందని, కొన్ని మీడియా సంస్థలు పెట్టుబడికి కట్టు కథల వార్తలు రాస్తున్నాయని నిశితంగా విమర్శించారు. జర్నలిజం కోర్స్ ఎంచుకున్న విద్యార్థులు అదృష్టవంతులని సమాజం పట్ల జర్నలిస్టుల నిషిత దృష్టి ఉంటుందన్నారు. ఇంగ్లీష్ కమ్యూనికేషన్ ఉన్న జర్నలిజం విద్యార్థులకు మీడియా సంస్థల్లో ఉద్యోగాలు వస్తున్నాయని, ప్రతి సంవత్సరం 15 మంది విద్యార్థులకు ప్లేస్ మెంట్ లభిస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విద్యార్థులకు గతంతో పోలిస్తే ఇప్పుడు ఉద్యోగ అవకాశాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్నాయని, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ చెప్పారు. రెగ్యులర్ దూరవిద్య కేంద్రాల్లో కూడా జర్నలిజం కోర్సులలో అడ్మిషన్లు పెరిగాయన్నారు దూరవిద్యా కేంద్రం ఆధీనంలో ఉన్న మీడియా యూనిట్, స్పోకెన్ ఇంగ్లీష్ ల్యాబ్, గ్రంధాలయం లను జర్నలిజం రెగ్యులర్ విద్యార్థులు వినియోగించేలా అనుమతి ఇచ్చినందుకు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు అందరినీ అలరించాయి.

ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, డాక్టర్ డి.శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, దూరవిద్యా కేంద్రం ఫ్యాకల్టీ మోటె చిరంజీవి, విద్యార్థి నాయకులు సురేష్, మానస, శివకృష్ణ, అన్నపూర్ణతో పాటు మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జనసంఘ్ (పూర్వ బిజెపి) వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రాజ్యసభలో బీఆర్ఎస్ డిప్యూటీ లీడర్‌గా వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా ఎంపీ వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. పార్టీ విప్‌గా ఎంపీ దీవకొండ దామోదర్‌రావునకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ కేసీఆర్ లేఖ రాశారు. ఇదిలా ఉండగా.. ఇటీవల బీఆర్ఎస్ అధినేత రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా సీనియర్ నేత కేఆర్ సురేశ్‌రెడ్డిని నియమించారు. పార్లమెంటరీ పార్టీ, రాజ్యసభ పక్షనేతగా ఉన్న కే కేశవరావు స్థానంలో సురేశ్‌రెడ్డిని నియమించారు.

# ఘాన్సీమియాగూడలో భయం భయం

**చిరుత సంచరిస్తోందని గ్రామస్తుల్లో ఆందోళన**

**రెండు దూడలు, కుక్కలు మృత్యువాత**



**శంషాబాద్, జూన్ 23 (జనంసాక్షి) :** గుర్తు తెలియని జంతువు దాడిలో రెండు బర్రె దూడలు రెండు కుక్కలు మృతిచెందిన ఘటన శంషాబాద్ మండల పరిధిలోని ఘాన్సీమియాగూడ గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన జిల్లా నర్సింహ, శ్రీరాములు అనే ఇద్దరు పాడి రైతులు తమ పొలం వద్ద పశువులను కాచుకుంటూ జీవనం సాగిస్తున్నారు .నిన్న రాత్రి గుర్తుతెలియని జంతువు పశువులను, రెండు కుక్కలను, రెండు బర్రెదూడలను దారుణంగా కరిచి చంపాయి. ఉదయం తమ పొలం వద్దకు వెళ్ళిన రైతులు బర్రెదూడలు, కుక్కలు చనిపోయిన విషయం గమనించి గ్రామస్తులకు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హరిబాబు, గోపాల్ అక్కడ అడుగులను పశువుల వాటి వివరాలను సేకరించారు . ప్రస్తుతానికి ఏ జంతువు చంపిందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయలేమని రైతులకు అధికారులు తెలిపారు. గ్రామ పరిసరాల్లో పులి లేదా చిరుత సంచరిస్తుందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# 'నీట్'పై బీజేపీ ఆఫీసు ముట్టడి

**పార్లమెంట్ ముట్టడికి సిద్ధమవుతాం : శివసేనారెడ్డి**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** నీట్ విషయంలో బీజేపీ స్టేట్ ఆఫీస్ ముట్టడికి వెళ్లిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ.. నీట్ పరీక్ష వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష పత్రం లీకేజ్ చేసిన నిందితులను విచారిస్తే బీజేపీ నేతల బండారం బయటపడుతుందన్నారు. నీట్ లీకేజీలో 14 మంది కేంద్ర మంత్రుల ప్రమేయం ఉందని, వారి పిల్లల భవిష్యత్ కోసం నీట్ పేపర్ లీకేజ్ చేశారని ఆరోపించారు. అసలు నిజాలు బయటపడితే.. కేంద్ర ప్రభుత్వం కుప్పకూలిపోతుందన్నారు. అందుకే నీట్ పరీక్ష రద్దు చేసేందుకు కేంద్రం వెనకడుతుందని చెప్పారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 23 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చలాగాటం ఆడడం దుర్మార్గమని, దీనిపై పార్లమెంట్ ముట్టడికి సిద్ధమవుతామని, పార్లమెంట్‌లో ప్రశ్నిస్తామని చెప్పారు.



జనంసాక్షి www.janamsakshi.org
సోమవారం 24 జూన్ 2024

## శశతంత్రం

ఉభయ చరము
దాని ప్రవృత్తి
దాని అస్తిత్వం
పుట్టుక నుండి
చచ్చేదాక...

ప్రకృతిని అనుకరించి
అనుసరించి చరిస్తాడు
తన ఉనికిని
తన అస్తిత్వాన్ని
పరకాయ ప్రవేశం చేసే
బుద్ధి జీవే మనిషి
అవసరానికి తగినట్లు
కప్పలాగ గెంతు తాడు
నక్కవినియాలు చూపుతాడు
కుక్క లా విశ్వాసంగా ఉంటాడు
గాడిద లా వెట్టిచాకిరి చేస్తాడు
అడవి కి రాజైన సింహం లా
శవాలను తినే రాబంధులా
మనిషి విభిన్న లక్షణాలతో మెదులు తాడు...

మనిషి మనిషి లా
జీవించే వారు అరుదు
వికసిత మేధ కలిగి
జంతువు మనిషి అయ్యాడు...

లోకం పోకడ తెలుసుకుని
పరిసరాలపరివర్తనం తో
ఆదిమ యుగం నుండి అణుయుగం లోకి
బుద్ధి దేహబలం తో రాజయ్యాడు
నేడు నాయకు డయ్యాడు
మనిషి కాలేక
జంతువుల క్రూర పక్షల లోకి
పరకాయ ప్రవేశం చేసి
ప్రజలను మోసం చేసి
దర్జాగా ధనదాహంతో జీవిస్తున్నాడు
సింహాన్ని కుందేలు చంపి నట్లు
ఆ దోపిడి సింహాన్ని అంతం చేయాలి
మనిషి మనిషిని ప్రేమించే వాడు రావాలి

**రేడియమ్**
**9291527757**

జనంసాక్షి

# కష్టాల్లో దేశంలోని కోల్ సెక్టార్

***దేశంలో ప్రభుత్వ రంగంలోని కోల్ సెక్టర్‌కు కష్టాలు పెరుగుతున్నాయి. ఇందులో తెలంగాణలోని సింగరేణిని మినహాయించలేము! మాజీ పీఎం, దివంగత ఇందిరా గాంధీ జాతీయకరణ లక్ష్యాలకు పీఎం మోడీ పది ఏండ్ల పాలనలో తూట్లు పడ్డాయి.***



ప్రభుత్వం కోల్ సెక్టార్ నుంచి ఒక లక్ష 75,000 కోట్లు సంపాదించుకోవాలని నిర్ణయం తీసుకున్న నాటి నుంచి 500 బొగ్గు బ్లాక్‌లను దశలవారిగా వేలం వేస్తూ వస్తున్నది. కార్పొరేట్‌ల చేతుల్లోకి ఇప్పటికే 140కి పైగా బొగ్గు బ్లాకులు వెళ్లిపోయాయి. గత ప్రభుత్వం లో పార్లమెంట్‌లో 303 సీట్లు ఉన్న బీజేపీ ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయం ను కూడ అడ్డుకునే పరిస్థితి విపక్షాలకు లేదు. చర్చకు అవకాశమే లేకుండా ఏకపక్ష నిర్ణయాలను కేంద్రం అమలు చేసింది. ఇందులో బొగ్గు బ్లాక్ల వేలంతో పాటు,కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ, షేర్‌ల అమ్మకం కీలకం గా పేర్కొనవచ్చు. సింగరేణి కోల్ ఇండియా అనుబంధం కాని కారణంగా బతికి పోయాము! ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ, అమ్మకం, పెద్దఎత్తున సాగుతున్నది. కోల్ ఇండియా అనుబంధ సంస్థ అయిన బిసీసీఎల్ (భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్)లో 25 శాతం పెట్టుబడి ఉపసహరణకు కేంద్రం గతంలోనే నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కోల్ ఇండియా తన 33 శాతం షేర్స్ ను అమ్మేసింది. గతంలో కేంద్ర నిర్ణయంతో మరింత షేర్స్ బయటి కి వెళ్లే పరిస్థితి వచ్చింది.ఇప్పుడు ఇదంతా బిసిసిఎల్ ను అమ్మేసే కుట్రలో భాగమే అనక తప్పదు. ఇలా ప్రభుత్వ రంగంను అమ్మడం, పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా కేంద్రం మొత్తం ఆరు లక్షల కోట్లు సంపాదించే పనిలో ఉంది. ఈ ఏడాది లక్ష కోట్లు సంపాదించాలని నిర్ణయించింది.

**బీసీసీఎల్ ఏమైందో?**

నిజానికి బిసిసిఎల్‌ను కోకింగ్ కోల్ ఉత్పదన కోసం 1972లో ఏర్పాటు చేసారు. 2021లో కంపెనీ టర్న్ ఓవర్ 8967.56 కోట్లు ఉంటే అది, 2022 నాటికీ 6149.81 కోట్లకు తగ్గింది. దాదాపు 2817.71 కోట్లు టర్న్ ఓవర్ తగ్గింది అని బిసిసిఎల్ చెబుతున్నది. ఉత్పత్తి లక్ష్యం 2021-22లో 37.14 మిలయన్ టన్నులు ఉండగా, ఉత్పత్తి చేసింది 24.66 మిలయన్ టన్నులు మాత్రమే అంటారు.ఇక్కడ బొగ్గు నిక్షేపాలు 17095.461 మిలియన్ టన్నులు ఉన్నాయి. గుర్తినవి 14930.4 మిలయన్ టన్నులు ఉన్నాయి. ఇందులో 268.2 మిలయన్ టన్నులు తీశారు.1896.859 మిలయన్ టన్నులు తీయనున్నారు. ఏప్రిల్ ఒకటి 2022 వరకు బిసీసీఎల్‌లో మ్యాన్ పవర్ 38,915 ఉంటే,2022 అక్టోబర్ 31 నాటికి 37,824 కు తగ్గింది.అధికారులు ఇందులో అక్టోబర్ నాటికీ 1966 మంది ఉన్నారు.ఇక 25 శాతం వాటా అమ్మకం అనంతరం మ్యాన్ పవర్ 35 శాతం తగ్గే పరిస్థితి ఉంటుంది. కేంద్రం విధానమే కార్మికుల సంఖ్యను తగ్గించడం కదా!

**సింగరేణిని బతికించాలి! రాజకీయాలు వద్దు! సింగరేణి అనేది 'అటానామస్' సంస్థకు నిజాయితీ, చిత్తశుద్ధికి మారు పేరు అయిన సీఎండీ ఎన్. బలరాంకు, సింగరేణి బోర్డు మీద ఒత్తిడులు పెంచొద్దు! బోర్డు నిర్ణయం పైనే ఏ విషయంనైనా వదిలేస్తే మంచిది!**

**ప్రభుత్వ రంగం నిర్వీర్యం చేసేపని**

అందుకే ప్రభుత్వ రంగంను నిర్వీర్యం చేసే పనిలో పడింది.అనుకున్నట్లు అంతా సవ్యంగానే జరుగుతున్నది.ఒక కుక్కను చంపాలంటే,ముందు దానికి పిచ్చి కుక్క అని పేరు పెట్టాలి,అందుకే పై లెక్కలు చూపి 25 శాతం కోల్ ఇండియా భాగస్వామ్యం ను అమ్మేస్తున్నారు అనేదే నిజం! ఎందుకంటే రానున్న రోజుల్లో 100 మిలియన్ టన్నుల కోకింగ్ కోల్ ఉత్పత్తికి నిర్ణయం తీసుకున్నట్లు కోల్ ఇండియా మాజీ చైర్మన్ గోపాల్ సింగ్ గతంలో అన్నారు.ఇందుకు తాను పదవిలో ఉన్నపుడు రోడ్ మ్యాప్ కూడ సిద్ధం చేశామని




పేర్కొన్నారు.ప్రభుత్వ అవసరం ఇప్పుడు ఇలా చేస్తున్నదా? అనేది తనకు తెలియదు అన్నారు.మొత్తానికి కేంద్రం ప్రభుత్వ రంగంను టోకుగా,గంప గుత్తగా,ఎయిర్ ఇండియా ను, అక్కడ చత్తీస్ గడ్లో బొగ్గు బ్లాక్ లను అదానికి అమ్మేసినట్లు 2024 పార్లమెంట్ ఎన్నికలు రాక ముందే అమ్మేసే కుట్రకు తెర లేపేసింది.

**మూడో సారి పీఎం అయినా అదే బాట**

ఇప్పుడు ఎన్నికలు అయ్యాక, మూడోసారి పీఎం అయ్యాక తాజాగా దేశంలోని 60 బొగ్గు బ్లాక్లకు వేలం వేసే ప్రక్రియ మన హైదరాబాద్‌లోనే మొదలు పెట్టారు.కార్మిక సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు ఎట్టికి ఆందోళనలు చేస్తే, ఆగుతయా? ఎందుకంటే కేంద్రంలోని బీజేపీ ఆర్థికనీతిలో భాగం ఇది, అంతే! గత మెజారిటీ ఇప్పుడు పీఎం మోడీకి లేకున్నా, ఆయన విధానం మాత్రం ఆపలేదు, అనేది స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో రామగుండము కు పీఎం నరేంద్ర మోడీ వచ్చినపుడు సింగరేణిని ప్రైవేట్ పరం చేసే ప్రసక్తి లేదని, ఆయన చెప్పి వెళ్ళారు. ఇప్పుడు అదే మాట ను మన బొగ్గు శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చెబుతున్నారు.అప్పుడు బొగ్గు బ్లాక్ల కేటాయింపు విషయం, డిమాండ్ వచ్చినా దానికి ఏమి సమాధానం చెప్పలేదు! రైల్వేతో నాకు చాలా అనుబంధం ఉంది.నేను చాయ్ అమ్మాను! నేను రైల్వే ను ప్రైవేట్ పరం చేస్తానని కొందరు ప్రచారం చేస్తున్నారు, నేను అలా చేస్తానా?అని చెప్పిన పీఎం తర్వాత చేసిన పని ఏమిటో జగమెరిగిన సత్యం! అంతే కాదు అదే పీఎం మోడీ,ప్రభుత్వ రంగం పుట్టిందే చావడానికి అని చెప్పిన వీడియోస్ ఉన్నాయి. వార్తలు ఇంకా బతికే ఉన్నాయి.ఏ మాట నమ్మాలి? చెప్పండి మోదీజీ! నిజం నిలకడగా ఉంటుంది. అబద్దం మాత్రమే అటు,ఇటు తొలుకుతుంది! నేల మీది ఈ నిజం కొంత నిత్యం అబద్దాలు చెప్పే వారికి నచ్చదు! జీర్ణించుకోలేరు.

**కేంద్ర, రాష్ట్రాల వాటాల ఏకైక సంస్థ**

సింగరేణిలో కేంద్రం వాటా 49 శాతం ఉంది. రాష్ట్రవాటా 51శాతం ఉంది. దేశంలో స్వతంత్రంకు ముందు నుంచే ప్రభుత్వ రంగంలో ఉన్న ఏకైక సంస్థ సింగరేణి! గత 20 ఏండ్లకు పైగా లాభాల్లో నడుస్తూ,2021 నుంచి కార్మికులకు, లాభాల్లో వాటా ఇస్తున్న సంస్థ కూడ సింగరేణి మాత్రమే అంటే అతిషయోక్తి కాదు! తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రెండు సంవత్సరాలు మిగులు సర్వీస్ ఉన్న నేషనల్ కోల్ వ్జ్ అగ్రిమెంట్ (ఎన్సీడబుల్యూ) పరిధిలోకి వచ్చే ఉద్యోగులకు అనారోగ్యం ఉండి దరఖాస్తు చేసుకుంటే ఇన్వాలిడేషన్ చేసి,డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇస్తున్న సంస్థ కూడ సింగరేణే కావడం విశేషం! ఈ నేపథ్యంలో కేంద్రం ప్రైవేటికరణ పాలసీ ఎప్పుడు కూడ ప్రమాదం గానే కనిపిస్తుంది అంటే అతిషయోక్తి కాదు! ఇప్పటికే ఇలాంటి విధానాలు వల్ల కోల్ ఇండియా లో ఒకప్పుడు 8 లక్షలన్న కార్మికుల సంఖ్య 3 లక్షలు,సింగరేణిలో 1991 లో లక్ష కు పైగా ఉన్న కార్మికుల సంఖ్య 43 వేలు అయ్యింది!కోల్ ఇండియా కూడా మంచి లాభాల్లో ఉంది. అయినా పెట్టు బడుల ఉపసంహారణ, ప్రైవేటి కరణ బారి నుంచి తప్పించుకోలేని పరిస్థితి ఉంది! దీనికి గట్టి గని కార్మికుల ప్రతిఘటన తప్ప వేరే మార్గం లేదు.



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

**17 (ఏ) ప్రకారం కేటాయించండి :**

అయితే విషయం మీద మన తెలంగాణ నుంచి ఎంపిక అయిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి మన పీఎం నరేంద్ర మోడీ తో మాట్లాడుతా అన్నారు. పరవాలేదు. మరో వైపు మా బ్లాకులు మాకు ఇవ్వండి అని మన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లిఖిత పూర్వకంగా కోరారు. సీఎం రేవంత్ రెడ్డి కూడ ఈ మేరకు పీఎం మోడీకి లేఖ రాసారు. ఒక వైపు కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్నాయి. 2015 లోని బొగ్గు బ్లాక్ ల వేలం చట్టం లోనే,17(ఏ ) చట్టం ప్రకారం సింగరేణి కి బొగ్గు బ్లాక్ లను వేలం లో పాల్గొనకుండానే కేటాయించవచ్చు! ఆ దిశన కేంద్రం ముందుకు పోతుందని ఆశిద్దాం! ఏది ఎలా ఉన్నా సింగరేణిని బతికించాలి! రాజకీయాలు వద్దు! సింగరేణి అనేది 'అటానామస్' సంస్థకు నిజాయితీ, చిత్తశుద్ధికి మారు పేరు అయిన సీఎండీ ఎన్. బలరాం కు, సింగరేణి బోర్డు మీద ఒత్తిడులు పెంచొద్దు! బోర్డు నిర్ణయం పైనే ఏ విషయంనైనా వదిలేస్తే మంచిది! మరో వందేండ్లకు పైగా ఉన్న సింగరేణి భవిష్యత్తు కు అడ్డుకట్టగా రాజకీయాలు ఉండరాదు! అందరం కలిసి సింగరేణిని కాపాడుకుందాం! ఛలో ఆజ్ నహీ తో కల్ నహీ..


# కాయకల్ప చికిత్స - కాంగ్రెస్ ఎన్నికల కదనం

'శవాలపై ఆసనాలు వేయడం.. శవాలపై శాసనాలు చెక్కడం.. శవాలపై స్వారీ చేయడం.. ఆఖరికి శవాల్ని స్వాహా చెయ్యడమే రాజకీయాలు'గా చలామణి అవుతున్న నేటి తరుణంలో అవే రాజకీయాలను విశ్లేషణ చేయడం నిజంగా ఒక సాహస ప్రక్రియే. అది కూడా నా విశ్లేషణ హస్తం పార్టీ మీద అంటే ఇంకా సాహసం. దేశ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించి.. ఒక కుటుంబ సంక్షేమానికి పరిమితమని భారత ప్రతిపక్ష పార్టీల చేత విమర్శలకు గురవుతున్న ఒక పార్టీ కాంగ్రెస్. గాంధీ-నెహ్రూల సుభాషిత మాటలు, స్వతంత్ర ఆకాంక్షలు, ఆరాట, పోరాటాలతో ప్రారంభమైన కాంగ్రెస్ పార్టీ ప్రస్థానం నేడు ముక్కుతూ మూలుగుతూ నడుస్తున్నదని చెప్పక తప్పదు. ఆ పార్టీ అభ్యున్నతి - అవసాన స్థితిపై ఎంతోమంది ఎన్నో పీహెచ్‌డీలు చేయవచ్చంటే అతిశయోక్తి కాదు. మితవాద(రైటిస్టు) శక్తుల రాజకీయాలన్ని తిప్పికొడుతూ సెమి రైటిస్టు పంథాను అవలంభిస్తూ తన రాజకీయ పయనం ప్రస్థానం ప్రారంభించిన పార్టీ ఆఖరికి ఆ శక్తుల చేతనే గత రెండు పర్యాయాలు దారుణ ఓటమికి గురైన విషయం తెలిసిందే. కానీ, ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం పార్టీ ఒక ప్రభావశీలమైన శక్తిగా అవతరించడం ఈ దేశ ప్రజాస్వామ్యానికి కొంత ఉపశమనం.

భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ అవలంభించిన మిశ్రమ ఆర్థిక, ఫేబియన్ సోషలిజం సూత్రాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ యంత్రాంగాన్ని దేశంలో ఏర్పాటు చేసుకోవడం, ఆర్గనైజేషన్ బలోపేతం చేసుకున్నది. మన దేశ ఎన్నికల, రాజకీయ చరిత్ర ప్రకారం చూసుకుంటే.. కాంగ్రెస్ ఓడిపోయిన ప్రతీసారి పేదలకి ఏదో ఒక సంక్షేమ పథకంతో ముందుకు వచ్చేది. అయితే, ఎన్ని హామీలిచ్చినా, గడచిన రెండున్నర దశాబ్ద కాలంగా దేశంలో హిందూత్వ రాజకీయాలను కాంగ్రెస్ సమర్థవంతంగా తిప్పికొట్టలేకపోతున్నది. అందుకు గల కారణంగా హిందూత్వ రాజకీయాలను తొలినాళ్ళలో కాంగ్రెస్ సీరియస్‌గా తీసుకోకపోవడం వల్లనే దేశంలో నేడు ఈ పరిస్థితులు నెలకొన్నాయన్నది సుస్పష్టం. ఇటీవల దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దాని అగ్రనేతలు మల్లీఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ అవలంభించిన రాజకీయ పంథా నిజంగా సమర్థనీయమని విమర్శకులు సైతం చెబుతున్న పరిస్థితి నెలకొంది. ఎందుకంటే, ఈ ఎన్నికలను మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హెూంశాఖ మంత్రి అమిత్ షా ఇద్దరు.. ఒక హిందూ, ముస్లిం కొట్లాటగా.. ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్గా చేయాలని విశ్వ ప్రయత్నం చేశారు. కానీ, అందులో వారు పూర్తిగా సఫలీకృతం కాలేదు. ఎందుకంటే, ప్రతిపక్ష నేతలు మోడీ-షా ద్వయం క్రియేట్ చేసిన పొలిటికల్ నరేటివ్‌లోకి కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్, ఖర్గే ఎంతమాత్రం వెళ్ళలేదు. ఇంకా చెప్పాలంటే, కాంగ్రెస్ పార్టీ ఒక సెపరేట్ ఏజెండాను సెట్ చేసుకొని ప్రజల్లోకి బలంగా వెళ్ళారు. అవి ఏంటో చర్చిద్దాం. మోడీ గత పదేండ్లుగా గాంధీ కుటుంబంపై రాచకుటుంబం అంటూ పెద్ద ఎత్తున విమర్శలు లేవనెత్తుతూ వచ్చారు. దాన్ని కౌంటర్ చేయడం తొలుత కొంతమేర కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది. అందులో భాగంగానే గాంధీ కుటుంబానికి సామాన్యులతో అసలు అవసరం ఉండదని, సామాన్యులను కలిసేందుకు రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు ఇష్టపడరని మోడీ పరివారం చేసిన ఒక వ్యాఖ్య చేసిన ఫలితమే పుట్టింది భారత్ జోడోయాత్ర. దేశవ్యాప్తంగా ఎంతో ప్రభావం చూపిన యాత్ర ఇది. యాత్రలో ఎంతోమంది సామాన్యులను కలిశారు రాహుల్. సామాన్యులు, బైక్ మెకానిక్లు, డైలీ లేబర్లతో ఛాయ్ తాగారు. అన్నం తిన్నారు. షేక్ హ్యాండ్లు, కౌగిళ్ళు అంతా సోషల్ మీడియా చూశాం. ఇవన్నీ కలసి రాహుల్‌ని సామాన్యుడికి చాలా దగ్గర చేశాయి. ఆ యాత్రలో చాలామంది సామాన్యులతో కలసి ఫోటోలు దిగిండు రాహుల్. ఇది జనాలకు బాగా రీచ్ అయింది. ఇక కూటమిలోని మిత్రపక్షాలో రాహుల్ గానీ పార్టీ ప్రెసిడెంట్ ఖర్గే గానీ ఇష్టారీతిన వ్యవహరించలేదు. ప్రతి భాగస్వామ్య పక్షంతో రాహుల్ చాలా వినమ్రంగా నడుచుకున్నారు. ప్రతి పార్టీతో వ్యక్తిగతంగా కావొచ్చు, రాజకీయంగా మర్యాదగా ప్రవర్తించారు. తాము ఎక్కడా నాయకత్వం వహిస్తామని చెప్పలేదు ఎన్నికల ముందు. దాంతో మిత్రపక్షాలకు కోపం రాలేదు. కొంతమంది కొన్నిసార్లు కొన్ని విమర్శలు చేసినా వాటిపై రాహుల్ మౌనంగా ఉన్నారు. ఏమాత్రం స్పందించలేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ-షా ద్వయం ముస్లిం వ్యతిరేక ఏజెండాను తీసుకెళ్ళాలని అనుకున్నారు. ఈ దేశాన్ని ముస్లిం బూతం వెంటాడుతుందని (ప్రముఖ తత్వవేత్త కారల్ మార్క్స్ తన రచన కమ్యూనిస్ట్ ప్రణాళికలో యూరప్ను కమ్యూనిస్ట్ బూతం వెంటాడుతుందని చెప్పినట్టు) పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఒక దేశప్రధానమంత్రి ఒక జాతి మీద కావొచ్చు. ఒక మతం మీద కావొచ్చు ఇంతలా వ్యతిరేకంగా మాట్లాడటం భారత చరిత్రలో ఇదే తొలిసారి. అయితే, మోడీ స్పిన్ చేసిన ఆ మత విభజన, భావోద్వేగ ఏజెండాలోకి రాహుల్ గాంధీ ఎంతమాత్రం పోలేదు.పైగా రాహుల్ గాంధీ బీజేపీ, మోడీ, షాల ఎత్తుగడకు కౌంటర్‌గా ఒక ఏజెండాను సెట్ చేశారు. అది ఏంటంటే.. ఉపాధి కల్పన, ద్రవ్యోల్బణం, పేదల జీవనోపాధికి సంబంధించిన అంశాలను నొక్కి చెప్పడం. వాటిని ఈ దేశ ప్రజలకు అందించడంలో బీజేపీ నేతృత్వంలోని మోడీ సర్కారు పూర్తిగా విఫలం అయిందని స్పష్టంగా సూటిగా విమర్శించారు. ఈ అంశాలకు మోడీ కూడా కొన్ని ఎన్నికల సభలు, ర్యాలీలో సమాధానం ఇచ్చారు. దీంతో రాహుల్ ఏజెండాలోకి మోడీ షా ద్వయాన్ని తీసుకెళ్ళారని పొలిటికల్ విశ్లేషకులే చెబుతున్నారు. భావోద్వేగ రాజకీయాల్లోకి కాంగ్రెసును, రాహుల్‌ని తీసుకెళ్ళాలని మోడీ షా ద్వయం ఎంత ప్రయత్నం చేసినా ఏమాత్రం దానికి అటునుంచి స్పందన ఇవ్వలేదు. ఇక కీలకమైన ఓబీసీ కుల గణన అంశంపై బీజేపీని ఇరుకున పెట్టారు రాహుల్. దేశంలో సుమారు 60 శాతం ఉన్న బీసీల లెక్కలు తేల్చేందుకు బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం లేదని తాము అధికారంలోకి వస్తే ఓబీసీ రిజర్వేషన్లు చేస్తామని చెప్పి హామీనిచ్చారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పారు. ఆర్థిక అసమానతల గురించి నొక్కి చెప్పారు. సామాజిక న్యాయం గురించి విశదీకరించారు. ఇవన్నీ బీజేపీ దాని సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్‌కి చాలా ఇబ్బంది కరంగా మారాయి. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్‌కి కులం గురించి ప్రశ్నలు సంధిస్తే చాలా ఉక్కపోతగా ఉంటుంది. కులం అనే చర్చలోకి రాదు ఆర్ఎస్ఎస్. రాలేదు అంటుంటారు పలువురు నిమ్నకులాలకు చెందిన విశ్లేషకులు, ఉద్యమకారులు. ఇటీవల జరిగిన పరిణామంతో అది నిజమని దేశమంతా అర్థం అయింది. చాలామంది రాజకీయ నాయకులు, బీజేపీ అనుకూల విశ్లేషకులు, జర్నలిస్టులు, కాంగ్రెస్ అనుకూల నేతలు కూడా దేశంలో మోడీ వేవ్ ఉందని చెప్పుకొచ్చారు. ప్రముఖ సెఫాలజిస్టులు కూడా దేశంలో మోడీ వేవ్ ఉందని వ్యాఖ్యానించిన విషయం చూశాం. కానీ, ఇది పచ్చి అబద్ధం. అదే నిరూపితం అయింది మొన్నటి ఎన్నికల ఫలితాల్లో. దేశంలోని నిజంగా మోడీ వేవ్ ఉంటే నార్తరన్, ఈస్టరన్ పార్టో ఎందుకు మోడీ వేవ్ పని చేయలేదు. మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారాణాసి రీజియన్లో కూడా బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. విశ్వగురువు ప్రచారం చేసుకున్న మోడీకి తన సొంత నియోజకవర్గంలో కూడా రెండు, మూడు రౌండ్లలో వెనకంజలోకి వెళ్ళాల్సిన దుస్థితి ఎందుకు ఏర్పడింది? రాముడి గుడి కట్టడం దగ్గర నుంచి ఇంకా పూర్తి కానీ గుడికి ఎన్నికల ముందు తొందర తొందరగా రాజకీయ ప్రయోజనాన్ని ఆశించి జరిపిన ప్రాణప్రతిష్ఠతో ఏమైనా ఎన్నికల ఫలితం జరిగిందా? అయోధ్య ప్రాంతమున్న పార్లమెంట్ స్థానంలో బీజేపీ ఓడిపోయింది. ఇదంతా ఒక ఎత్తయితే, దేశంలో మోడీ వేవ్ ఉందని తెలంగాణ బీజేపీ, దాని అభ్యర్థులు ఒక ఫ్యాబ్రికేటేడ్ నరేటివ్‌ను సృష్టించారు. దాన్ని మౌత్ టాక్‌గా కన్వర్ట్ చేయడంలో తెలంగాణ బీజేపీ నేతలు పూర్తిగా సఫలీకృతం అయ్యారనడంలో సందేహం, సంశయం ఏమి లేదు. ఆ మౌత్ టాక్‌కు కౌంటర్‌గా స్థానికంగా కాంగ్రెస్ నాయకుడు, సీఎం రేవంత్ తీసుకొచ్చిన రిజర్వేషన్ల అంశం కొంత కట్టడి చేయగలిగింది కానీ పూర్తిగా కాలేదని చెప్పాలి. అయితే, సీఎం రేవంత్ కూడా ఈ ఎన్నికల్లో బీజేపీ చాలా సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. దాని శక్తి సామర్థ్యాన్ని ప్రజల్లో చాలావరకు కట్టడి చేశారు. బీఆర్ఎస్, బీజేపీ సంయుక్తంగా కలసి వేసిన ఎత్తుగడలను చిత్తు చేయడంలో విజయం సాధించారు. కానీ, ఆయన ఒక్కడి శక్తిసామర్థ్యాలు అందుకు సరిపోలేదన్నది పలువురి అభిప్రాయంగా తెరపైకి వస్తున్నది. ఇక చివరగా రాహుల్ ఈ ఎన్నికల్లో తన కమ్యూనికేషన్ స్ట్రాటజీ(మీడియా ఎత్తుగడ)ని కూడా పూర్తిగా మార్చుకొని మోడీ దీటుగా తయారయ్యారు. తాను ఏమైతే చెప్పాలని అనుకున్నారో తన పార్టీ సోషల్ మీడియా ద్వారానో లేదా తన పార్టీ కార్యకర్తల సంభాషణలో మాత్రమే చెప్పారు. తనను హెకిల్ చేసే ఏ జాతీయ ప్రధాన స్రవంతి మీడియాకు రాహుల్ గాంధీ ఇంటర్వ్యూ ఇవ్వలేదు. ప్రికొరియోగ్రాఫ్డ్ ఇంటర్వ్యూ పద్ధతి అంటాం దీన్ని. ఈ పద్ధతిని గతంలో మోడీ అమలు చేసేవాడు. కానీ, ఈ ఎన్నికల్లో మోడీ 80 ఛానెళ్ళకు (జాతీయ, ప్రాంతీయ మీడియా సంస్థలన్నీ కలిపి) అదే స్టైల్ ఉండే ఇంటర్వ్యూలు ఇచ్చారు. అందులో ఒక సందర్భంలో మోడీ మాట్లాడుతూ జాతిపిత గాంధీ గురించి సినిమా తీసేదాకా ప్రపంచానికి గాంధీ ఎవరో తెల్వదని చెప్పి ప్రపంచం ముందు అభాసుపాలయ్యారు ప్రధాని నరేంద్ర మోడీ. ఆ చర్చ కూడా అసందర్భం అక్కడ. అయినా, దాని గురించి ఎందుకు మోడీ మాట్లాడాల్సి వచ్చిందో ఎవ్వరికీ అర్థం కాలేదు. పైగా అంశం గురించి మాట్లాడటం వల్ల బీజేపీ లాభం చేకూరింది కూడా లేదు. అయితే, ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ మాత్రం ఆ తప్పిదం చేయలేదు. వెరసి ఇవన్నీ కాంగ్రెస్ సీట్లు పెరిగేందుకు ఉపయోగపడ్డాయి. దేశంలో ఎన్నో వ్యవస్థల్లోకి చొచ్చుకెళ్ళిన బీజేపీ నిలువరించడం అంత సులువైన విషయం కాదు. అందుకు కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో పెట్టిన శ్రమకు మరో రెండింతలు పెడితే గానీ గెలవలేరన్న విషయం గుర్తించాలి.



**ఒక సందర్భంలో మోడీ మాట్లాడుతూ జాతిపిత గాంధీ గురించి సినిమా తీసేదాకా ప్రపంచానికి గాంధీ ఎవరో తెల్వదని చెప్పి ప్రపంచం ముందు అభాసుపాలయ్యారు ప్రధాని నరేంద్ర మోడీ. ఆ చర్చ కూడా అసందర్భం అక్కడ. అయినా, దాని గురించి ఎందుకు మోడీ మాట్లాడాల్సి వచ్చిందో ఎవ్వరికీ అర్థం కాలేదు.**



**సాగర్ వనపర్తి**
**9494041258**
**జర్నలిజం విద్యార్థి, అంబేద్కర్ యూనివర్సిటీ**

# నీటి కొరతను ఎదుర్కోవడం ఎలా...?

మొన్న బెంగుళూరు ఇప్పుడు ఢిల్లీ నగరాలు తీవ్ర నీటికొరతను ఎదుర్కొంటున్నాయి. ఇంతకు ముందు కూడా దేశంలోని అనేక పెద్ద నగరాలు నీటి కొరతన చవిచూశాయి. 2019 సం.లో చెన్నైలో నీటి కొరత లక్షల జనాభాను ప్రభావితం చేసింది. అనేక హెూటళ్లు, రెస్టారెంట్లు, వ్యాపారాలను మూసివేయడానికి కారణమైంది.

**కేవలం నాలుగు శాతమే :** ప్రపంచ జనాభాలో మన దేశ జనాభా సుమారుగా పద్దెనిమిది శాతం. కాని ప్రపంచ నీటి వనరులలో కేవలం నాలుగు శాతం మాత్రమే మనదేశంలో ఉన్నాయి. దేశంలో 82 కోట్ల మందికి పైగా ప్రజలు తక్కువ నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ జనాభాలో దాదాపు 60 శాతం గంగా నదీపరీవాహక ప్రాంతంలో నివసిస్తున్నారు. మిగిలిన 60 కోట్ల మంది నీటి కొరతతో అల్లాడుతున్నారు. జనాభాలో అధిక భాగం వారి రోజువారీ అవసరాలకు నీటిని పొందేందుకు నమ్మకమైన స్థిరమైన మార్గాలను కలిగిలేరు. గ్రామీణ , పట్టణ ప్రాంత నీటి సరఫరాలో వరుసగా 85 శాతం మరియు 45 శాతం భూగర్భజలాల మీదనే ఆధారపడుతున్నాయి. దీనికి తోడు తాగునీటి కాలుష్యం భూతంలా వెంటాడుతుంది. నీతిఆయోగ్ యొక్క కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎమ్ఐ) నివేదిక 2018 ప్రకారం 70 శాతం నీరు కలుషితమని,75 శాతం ఇళ్లకు వారి ఆవరణలో తాగునీరు అందుబాటులో లేదని, 84 శాతం గ్రామీణ కుటుంబాలకు మంచినీటి కుళాయిల సౌకర్యం లేదని తెలిపింది. అసురక్షితమైన తాగునీరు దేశంలో ప్రతీ యేటా సుమారు రెండు లక్షల మందిని పొట్టన పెట్టుకుంటుందని నివేదించింది. 2030 సం.నాటికి దేశ జనాభాలో 40 శాతం లేదా 60 కోట్ల మంది ప్రజలు త్రాగునీటి ఎద్దడిని ఎదుర్కోబోతారని హెచ్చరించింది.

**నీటి కొరతకు కారణాలు:** జనాభా పెరుగుదల, వేగవంతమైన పట్టణీకరణ నీటి వనరులపై విపరీతమైన ఒత్తిడిని కలిగిస్తుంది. వ్యవసాయం మరియు పరిశ్రమల కోసం అధిక భూగర్భ జలాల వెలికితీత జలాశయాలను తిరిగి నింపగలిగే దానికంటే వేగంగా క్షీణిస్తుంది. గ్లోబల్ వార్మింగ్ కారణంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు బాష్పీభవన రేటును వేగవంతం చేస్తాయి. ఇది రిజర్వాయర్లు, నీటి వనరుల నుండి నీరు వేగంగా క్షీణతకు దారితీస్తుంది. మొత్తం వర్షపాతంలో పది శాతం నుండి ఇరవై శాతం వర్షపాతానికి ఈశాన్య ఋతుపవనాలు బాధ్యత వహిస్తున్నాయి. అయితే నైరుతి ఋతుపవనాలు సుమారు ఎనభై శాతం వర్షపాతాన్ని అందిస్తాయి. అందువల్ల వర్షాకాలంలో వాతావరణ మార్పుల ప్రభావం దేశంలో వర్షపాతం తగ్గడానికి, నీటి కొరతకు ముఖ్యమైన కారణాలలో ఒకటి. ఇటీవలి సంవత్సరాలలో భారతదేశంలో రుతుపవనాలు చాలా చెదురుమదురుగా మారాయి. భూగర్భ జలాల నిరంతర దోపిడీ కారణంగా భారతదేశంలో భూగర్భజల స్థాయి 61శాతం తగ్గాయి. దీర్ఘకాలిక నీటి నిర్వహణ ప్రణాళిక లేకపోవడం వల్ల దేశంలోని అనేక నదులు ఎండిపోతున్నాయి లేదా కలుషితమయ్యాయి. మురుగు నీటిని పునర్వినియోగానికి శుద్ధి చేయడంలో భారత దేశం కూడా కొరవడింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, పర్యావరణ అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ నివేదించిన ప్రకారం



జనాభా పెరుగుదల, పట్టణీకరణ, చెరువులు ఆక్రమణల కారణంగా నీటి వనరులు తగ్గిపోతున్నాయి. ప్రధానంగా నగరాలు,పట్టణాల నుండి శుద్ధి చేయని లేదా పాక్షికంగా శుద్ధి చేయబడిన మురుగునీటిని విడుదల చేయడం, వాటి సంబంధిత పరీవాహక ప్రాంతాలలోని పారిశ్రామిక వ్యర్థాలు, మురుగునీరు, ప్రసరణ శుద్ధి కర్మాగారాల నిర్వహణలో సమస్యలు, ఉత్పత్తి చేయబడిన మురుగునీటి నిర్వహణకు తగిన మౌలిక సదుపాయాలు లేకపోవటం వలన నీటి వనరులు కలుషితమవుతున్నాయని పేర్కొంది. అసమర్థ వ్యవసాయ పద్ధతులు, అధిక భూగర్భ జలాల వెలికితీత కీలకమైన నీటి వనరులను క్షీణింపజేశాయి. వాతావరణ మార్పులు, క్రమరహిత వర్షపాతం పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తున్నాయి. దేశ ప్రజల పేలవమైన నీటి నిర్వహణ, సరైన మౌలిక సదుపాయాల కొరత కూడా సంక్షోభాన్ని తీవ్రతరం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఇవే పోకడలు కొనసాగితే భవిష్యత్తులో చాలా నగరాలు నీటికొరతను ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలి.

**నీటి కొరతకు పరిష్కారాలు :** నీటి కొరతను పరిష్కరించేందుకు బహుముఖ విధానం అవసరం. నీటినిల్వ సామర్థ్యాన్ని, పంపిణీని మెరుగుపరచడానికి, నీటి సంబంధిత విపత్తుల ప్రభావాలను తగ్గించడానికి ఆనకట్టలు, రిజర్వాయర్లు, కాలువలు వంటి నీటి మౌలిక సదుపాయాలపై దేశం పెట్టుబడి పెట్టాలి. గత దశాబ్దాలలో ఇజ్రాయెల్ ఇప్పటికే పారిశ్రామిక గృహ వినియోగం కోసం సముద్రపు నీటిని మంచినీటిగా డీశాలినేట్ చేయడానికి ఒక క్రమబద్ధమైన పద్ధతిని అభివృద్ధి చేసింది. చెన్నై వంటి నగరాల నీటి అవసరాలను తీర్చడానికి తీర ప్రాంతాల సమీపంలో డీశాలినేషన్ ప్లాంట్లను ఏర్పాటుచేయవచ్చు. ప్రజలలో నీటి సంరక్షణపై అవగాహన పెంచాలి. బాధ్యతాయుతమైన నీటి వినియోగాన్ని ప్రోత్సహించడం చాలా అవసరం. పట్టణ ప్రాంతాలకు సరఫరా చేయబడిన నీటిలో యెనభై వ్యర్థ జలాలుగా తిరిగి వస్తున్నందున దానిని పారిశ్రామిక కార్యకలాపాలు లేదా పంట నీటిపారుదల కోసం శుద్ధి చేసి తిరిగి ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఇది నీటి డిమాండ్‌ను కాలుష్య స్థాయిని తగ్గిస్తుంది. అదనంగా దీర్ఘకాలిక పరిష్కారాల కోసం స్థిరమైన నీటి కేటాయింపు నిర్వహణను ప్రోత్సహించే విధానాలు అవసరం. నీటి కొరత యొక్క ప్రభావాలను తగ్గించడానికి, భవిష్యత్ తరాలకు స్థిరమైన నీటి వనరుల నిర్వహణను నిర్ధారించడానికి జాతీయ, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో సమన్వయ ప్రయత్నాల అవసరం ఉంది. దేశం తక్షణ నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలి. ప్రజలు సామాజిక బాధ్యత కలిగి ఉండాలి. అప్పుడే మన తరువాత తరం వారికి మేలు చేసే వారమవుతాం.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

## మంచి మార్గం

జనంసాక్షి

నొప్పి లేని జననం
మరణం లేని ప్రాణి
అలలు లేని కదలి
కలలు లేని కనులు

రెమ్మలు లేని కొమ్మలు
విత్తనం లేని వృక్షం
పగలుండని రాత్రి
గతం లేని వర్తమానం
సంఘర్షణ లేని జీవి
రగలకుండా "రవి"వెలుగు...!
నొప్పి- ఊరట

పగలు- రాత్రి వంటివి
బాధో, భయమో వెంటాడితేనే కదా
మదికి మంచి మార్గం తట్టేది...!

**డాక్టర్.మహమ్మద్ హసన్**
**సెల్ : 9908059234**

## స్త్రీ...

సహణశీలిగా
తనకు రక్షణ కరువైనది!
సాహసిగా
తానే క్షిపణి అయినది!!

**జగ్గయ్య.జి**
**9849525802**

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి:ఎమ్మెల్యే

**మల్కాజిగిరి, జూలై 23 (జనం సాక్షి)**

ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆనంద్ బాగ్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు కమ్యూనిటీ హాల్లో స్థానిక సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆనంద్ బాగ్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు ఆనంద్ బాగ్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆనంద్ బాగ్ అండర్ రైల్వే బ్రిడ్జి దగ్గర స్పీడ్ బ్రేకర్లు వేయించాలని, ఆనంద్ బాగ్ మెయిన్ రోడ్డు ఆక్రమణకు గురికాకుండా చూడాలని,ఆనంద్ బాగ్ జంక్షన్ అభివృద్ధి పరచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రతినెల



సీనియర్ సిటిజనుల కొరకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని,సఫిల్ గూడా చెరువులో ఉన్న గుర్రపు డెక్క తొలగించి దోమల బారి నుండి కాపాడాలని వినతి పత్రం అందజేసి స్థానికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్కాజిగిరి ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, నవీన్, సర్వే నరేష్, ఆనంద్ బాగ్ రెసిడెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, బిఎస్ఆర్ కే శాస్త్రి, రామలింగేశ్వర రావు, సురేష్ కుమార్, రాంబాబు, శేష్ కుమార్, సూర్య కుమారి, వాణిశ్రీ, సుమలత ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

### మీర్పేట్ పోలీస్ స్టేషన్ సీఐ నాగరాజు

**మహేశ్వరం జూన్ 23 (జనం సాక్షి)**

శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సీఐ నాగరాజు అన్నారు. మీర్పేట్ కార్పొరేషన్ పోలీస్ స్టేషన్‌కి నూతనంగా వచ్చి బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. నాగరాజునీ స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో సిఐ నాగరాజుకి పూలబోకే అంద జేసి శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతము పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, మోహన్, సురేష్, ప్రకాష్, తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ సిఐ నాగరాజు ధన్యవాదాలు తెలియజేశారు.

## భరతమాత ముద్దుబిడ్డ శ్యాం ప్రసాద్ ముఖర్జీ

### భాజపా నేత మారం వెంకటేశ్వర్లు

**శేరిలింగంపల్లి, జూన్ 23 (జనం సాక్షి) :**



జనసంఘ్ వ్యవస్థాపకులు, భారతదేశ అభ్యున్నతి కోసం అహర్నిశలు కలలు కంటూ అందులోనే కరిగిపోయిన గొప్ప మహనీయుడు, భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని, ఆయన వర్ధంతి జ్ఞాపకార్థం యావత్ భారతదేశం అంతటా బలిదాన్ దివస్‌ను జరుపుకోవడం ఆనవాయితీ అని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధి మారం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 71వ వర్ధంతిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఒకర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ అభ్యున్నతి కోసం, భారత ప్రజల సంక్షేమం కోసం శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆలోచన విధానాన్ని, ఆయన కన్న కలలను, సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ చలేగా'(ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు మరియు రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు) అని నినదిస్తూ కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని స్లాగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మజ్దూర్ మోర్చా జిల్లా అధ్యక్షులు వరప్రసాద్ ఆళ్ళ, కొత్తగూడ కంటెస్టెడ్ కౌన్సిలర్ వనం శ్రీనివాస్, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ రూరల్ జూన్ 23 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. ఆదివారం గౌలిగర్ నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మెగా జాబ్ మేళాకు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు.గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ నిరుద్యోగ యువత కు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా మెగా జాబ్ మేళాను



నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 30 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఇంకా లక్షా 70 వేల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందని, జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని, ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన పనులు చేయడంతో పాటు ఐదు సంవత్సరాలు నిరుద్యోగ సమస్యను తీరుస్తామని అన్నారు. అనంతరం జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన వారికి సభాపతి ప్రసాద్ కుమార్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి పరిగి శాసనసభ్యులు టి. రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ , పట్టణ అధ్యక్షులు అత్త సుధాకర్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ జాఫర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ జెడ్పిటిసి ముత్తార్ షరీఫ్ నాయకులు వెంకట్ రెడ్డి, సర్ఫరాజ్, రాములు యాదవ్, అడిషనల్ కలెక్టర్ లింగయ్య నాయక్ అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జడ్పీ సీఈవో సుధీర్, డివైఎస్ఓ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## బర్రె దూడలు, రెండు కుక్కలు మృత్యువాత

### చిరుత పులి దాడి చేసినట్టు గ్రామస్తుల ఆందోళన

**శంషాబాద్, జూన్ 23 (జనం సాక్షి)**





గుర్తు తెలియని జంతువు దాడిలో రెండు బర్రె దూడలు రెండు కుక్కలు మృతి చెందిన ఘటన శంషాబాద్ మండల పరిధిలోని ఘాన్సీమియాగూడ గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన జిల్లా నర్సింహ, శ్రీరాములు అనే ఇద్దరు పాడి రైతులు తమ పొలం వద్ద పశువులను కాచుకుంటూ జీవనం సాగిస్తున్నారు .నిన్న రాత్రి గుర్తుతెలియని జంతు పశువులను రెండు కుక్కలను రెండు బర్రెదూడలను దారుణంగా కరిచి చంపాయి. ఉదయం తమ పొలం వద్దకు వెళ్ళిన రైతులు బర్రెదూడలు, కుక్కలు చనిపోయిన విషయం గమనించి గ్రామస్తులకు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హరిబాబు, గోపాల్ అక్కడ అడుగులను పశువుల వాటి వివరాలను సేకరించారు. ప్రస్తుతానికి ఏ జంతువు చంపిందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయలేమని రైతులకు అధికారులు తెలిపారు. ఈ ప్రదేశంలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**చిరుత సంచరిస్తుందన్న భయాందోళనలో గ్రామ ప్రజలు.**

గుర్తుతెలియని జంతువు దాడిలో రెండు బర్రెదూడలు రెండు కుక్కలు మరణించడంతో గ్రామంలో భయాందోళన నెలకొన్నది. గ్రామ పరిసరాల్లో పులి సంచరిస్తుందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉండే సిసి ఫుటేజ్‌లో అసంపూర్తిగా పులి ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. నష్టపోయిన రైతులకు అధికారులు న్యాయం చేయాలని కోరుతున్నారు.



## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసిన కార్పొరేటర్

**మల్కాజిగిరి, జూన్ 23 (జనం సాక్షి)**

అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. ఇందిరా నెహ్రు నగర్ కు చెందిన గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగపుత్ర సంఘం పేద విద్యార్థులకు జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆమె సొంతంగా 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. గంగపుత్ర సంఘం ప్రతినిధులకు ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, సిద్ధిరాములు కిట్టు సూర్యప్రకాష్ గంగపుత్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెంచు ఈశ్వరమ్మ సంఘటన న్యాయస్థానం సుమోట కేసుగా స్వీకరించాలి



### తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ

**వీపనగండ్ల జూన్ 23 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో రోజు ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు, మానభంగాలు, జరుగుతూనే ఉన్నాయని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా మీసాల రామన్న మాట్లాడుతూ...ఆరేండ్ల బాలికపై హత్య చేసిన సంఘటన మర్చిపోకముందే, నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో మొలచింతలపల్లిలో అమాయక చెంచు మహిళ పైన మానవ మృగాల పాశవిక దాడి చేసిన దుండగుల పైన ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు ఉరిశిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మొలచింతలపల్లి చెందిన ఆదివాసీ బాధిత మహిళను, తెలంగాణ దండోరా నాయకులతో కలిసి, బాధితురాలి నీ రామన్న పరామర్శించారు. ఇటువంటి ఘటన బాధాకరమని, ఆ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు నలుగురు వ్యక్తులు బాధిత మహిళలపై పాశవికంగా దాడి చేసి అమానవీయంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావతం కాకుండా ఉండాలంటే, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్మూరి రాములు మాదిగ, తెలంగాణ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతటి గోపి మాదిగ, తెలంగాణ దండోరా నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు దప్పు రవీందర్ మాదిగ, నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు మాంతటి భీమన్న మాదిగ, విజయ్ మాదిగ. దేవరపాగా నాగరాజు మాదిగ, పాదాల సాతాపూర్ మశన్న మాదిగ, రవిమాదిగ, నాయకులు జాన్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 144 సెక్షన్ నిబంధన

**శేరిలింగంపల్లి, జూన్ 23 (జనం సాక్షి) :**



శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 144 సెక్షన్ నిబంధన అమలులో ఉందని... ప్రజలు దీనిని గమనంలో పెట్టుకొని వ్యవహరించాల్సి ఉంటుందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం మియాపూర్ పరిధిలోని వివాదాస్పద ప్రభుత్వ స్థలాన్ని మండల డిప్యూటీ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి మాట్లాడుతూ మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, పరిసర ప్రాంతాలతోపాటు ప్రభుత్వ భూమి అయిన సర్వేనెంబర్ 100, 101 లలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కబ్జాలకు పాల్పడుతూ ఇంటి స్థలాలు ఇస్తున్నారని, రాత్రికి రాత్రే పెద్ద ఎత్తున జనాలను సమీకరించి గుడిసెలు వేస్తూ ఉద్రిక్త పరిస్థితులకు కారణమవుతున్నారని... ఇలాంటి చర్యలకు పాల్పడితే సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగి ప్రజలు ఇబ్బందుకులకు గురయ్యే ప్రమాదం ఉందని సిపి తెలిపారు. ఇలాంటి ఇబ్బందికరమాలకు పూనుకుంటే తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆక్రమణదారులకు ఆయన హెచ్చరికలు జారీ చేశారు. వివాదాస్పద స్థలంగా మార్చిన ప్రభుత్వ స్థలంలో పూర్తిగా ప్రభుత్వానికి, ప్రైవేటు వ్యక్తులకు మధ్య కేసులు నడుస్తున్నాయని.. ఇలాంటి తరుణంలో మధ్యవర్తుల జోక్యాన్ని పూర్తిగా నిరోధించడానికి తాము కొన్ని ప్రత్యేక చర్యలను చేపట్టక తప్పదని స్పష్టం చేశారు. ఇప్పటివరకు జరిగిన సంఘటనపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కారకులైన వ్యక్తులపై కఠమైన చర్యలు తీసుకుంటామని సిపి మహంతి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డిసిపి వినీత్, పోలీస్, రెవెన్యూ ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తా



### కార్పొరేటర్ పవన్ కుమార్

**ఎల్బీనగర్ జూన్ 23 (జనం సాక్షి)**

కొత్తపేట డివిజన్ శృంగేరి కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం నూతన కాలనీ కమిటీ ఏర్పడిన సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాలనీలో వున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, కాలనీలో డ్రైనేజీ లైన్ నిండి పొంగుతున్నాయని విది దీపాల కొరత, త్రాగు నీటి సరఫరా సరిగ్గా రావడం లేదని, విది కుక్కలు లాంటి సమస్యలపైన కార్పొరేటర్ పవన్ కుమార్‌కి వినతి పత్రాన్ని అందజేసారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరిస్తామని కాలనీ వాసులకు తెలియజేశారు, అనంతరం కాలనీలోని ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్య తిరే విధంగా చూస్తామని అన్నారు, ఈ సమావేశంలో కాలనీ అధ్యక్షుడు సుబ్బారావు, అశోక్, రవికుమార్, ప్రహ్లాద్, ఇతర కాలనీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్యారిస్ ఒలంపిక్స్‌లో మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి

### తెలంగాణ హాకీ సంఘం అధ్యక్షులు కొండా విజయ్ కుమార్

శేరిలింగంపల్లి, జూన్ 23 (జనం సాక్షి):




అంతర్జాతీయ స్థాయిలో జరగనున్న ప్యారిస్ ఒలంపిక్స్‌లో భారత మువ్వన్నెల జెండా రెపరెపలాడాలని, ఇందుకోసం ప్రతి క్రీడాకారుడు తన సర్వశక్తులు వడ్డాలని తెలంగాణ హాకీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం గచ్చిబౌలీ హాకీ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన ఒలింపిక్ దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఒలింపిక్ రన్ ను ప్రారంభించి క్రీడాకారులతో కలిసి రన్ లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండ విజయ్ మాట్లాడుతూ కొద్ది రోజుల్లో పారిస్ లో నిర్వహించనున్న ఒలింపిక్ క్రీడలో హాకీతో పాటు ఇతర క్రీడల్లో క్రీడాకారులు రాణించాలని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో హాకీ లెజెండ్ విగ్రహానికి పూలమాలలు వేసి హాకీ క్రీడాకారులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హాకీ తెలంగాణ సెక్రటరీ భీంసింగ్, హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాల హాకీ సెక్రటరీలు వేణు, భాస్కర్ రెడ్డిలతో పాటు కోచ్‌లు జ్యోతి, సోనీ, తెలంగాణ జిల్లాలకు చెందిన హాకీ క్రీడాకారులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## ఒక్కరనుకొని మరొకరికి అంతక్రియలకు సిద్ధం

**బషీరాబాద్,జూన్ 23 (జనం సాక్షి)**



బషీరాబాద్ మండల పరిధిలోని నవాంద్గి గ్రామంలో పిట్టాలి ఏల్లప్ప తండ్రి అశప్ప మరణించారని అంతక్రియలకు సిద్ధం చేయగా అంతలోనే పిట్టాలి ఎల్లప్ప తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత రెండు రోజులుగా కనిపించకుండా పోయారు. వికారాబాద్ రైల్వే స్టేషన్ లో నిద్రిస్తుండగా పిట్టాలి ఎల్లప్ప సెల్ ఫోను గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించి రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు.అతని ఫోన్లో నవాంద్గి గ్రామస్తుల ఫోన్ నెంబరు ఉండడంతో రైల్వే పోలీసులు ఫోన్ చేసి పిట్టాలి ఏల్లప్ప తండ్రి అశప్ప చనిపోయారని గ్రామస్తులకు చెప్పగా విషయము తెలుసుకున్న కుటుంబ సభ్యులు వికారాబాద్ కి వెళ్లి మృతి దేహాన్ని తీసుకువచ్చి అంత్యక్రియలకు సిద్ధం చేశారు. అంతలోనే పిట్టాలి ఏల్లప్ప తండ్రి అశప్ప తిరిగి రావడంతో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. ఈ విషయాన్ని వెంటనే వికారాబాద్ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతి దేహంతో పాటు బ్రతికి ఉన్న పిట్టాలి ఏల్లప్పను విచారణ కోసం పిలవడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మంత్రి జూపల్లి సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తా

### మేకల రమ్య నాగరాజు

**వీపనగండ్ల జూన్ 23 (జనం సాక్షి)**

ఆరో వార్డులో జరిగిన ప్రజల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్‌గా ఎన్నికైన మేకల రమ్య నాగరాజు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలుగా కౌన్సిలర్‌గా ప్రతిపక్ష హోదాలో ఏ విధంగా ప్రశ్నించామో నేటి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అదే అంకితభావంతో పని చేస్తానని అన్నారు. మన 6 వ వార్డుకు మున్సిపల్ చైర్మన్ పదవి రావడం చాలా గర్వకారణమని అదేవిధంగా జూపల్లి కృష్ణారావును నమ్మి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అనడానికి నేనే ఒక ఉదాహరణ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పురావస్తు పర్యాటక మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఆరో వార్డు తో పాటు కొల్లాపూర్ మున్సిపాలిటీ ని అద్భుతంగా అభివృద్ధి చేసుకుందామని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరో వార్డు ప్రజలకు మరియు మంత్రి జూపల్లి కృష్ణారావుకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. వాడు సభ్యులు అందరూ కలిసి శాలువాతో మేకల రమ్య నాగరాజును సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ రంగినేని జగదీశ్వరుడు, ఆరో వార్డ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఆరవ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
24 జూన్ 2024

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు గౌరవ డీజీపీ సేవా పథకాలు

### అభినందనలు తెలియజేసిన ఎస్పీ తోట శ్రీనివాసరావు



**గద్వాల నడిగడ్డ, జూన్ 23 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా 2024 సంవత్సరానికి గాను పోలీస్ శాఖలోని వివిధ పోలీస్ విభాగాల్లో విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డీజీపీ సేవా పతకాలకు ఆదివారం ఎంపిక చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా నుండి సేవ పతకాలకు ఎంపికైన అధికారులు జి.ఈశ్వరయ్య (ఏఎస్ఐ) మల్దకల్, ఎస్.రాజశేఖర్ (ఏఆర్ఎస్ఐ) సాయుధ దళ కార్యాలయం, పి.వెంకటేశ్వర్లు (హెడ్ కానిస్టేబుల్) అలంపూర్, రామిరెడ్డి (హెడ్ కానిస్టేబుల్) మనోపాడ్, ప్రభాకర్ (హెడ్ కానిస్టేబుల్) స్పెషల్ బ్రాంచ్, వై.ఎల్లశివ చారి (ఏఆర్‌హెచ్‌సి) సాయుధ దళ కార్యాలయం, బి.శ్రీనివాసులు (హెడ్ కానిస్టేబుల్) సీసీ ఎస్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తోట శ్రీనివాసరావు జిల్లా నుండి సేవ పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు అభినందనలు తెలియజేశారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన కలెక్టర్ సిక్తా



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిశారు. సిఎంకు కలెక్టర్ పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను ఆదేశించారు. నారాయణపేట అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.

# రుణ మాఫీ నిబంధనలకై ఎదురుచూపులు

## బంగారంపై తాకట్టుతో తీసుకున్న వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తారా

- రెన్యూవల్ చేసుకున్న రుణాల సంగతేంటి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్దికోసమేనా
- 2023 డిసెంబర్ 12 గడువుతో ప్రయోజనమెంత




**వనపర్తి, జూన్ 23 (జనం సాక్షి):**
తెలంగాణ రైతాంగం తీసుకున్న పంట రుణాలను 2 లక్షల రూపాయల దాకా మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన నిర్ణయాన్ని వ్యవసాయదారులు స్వాగతిస్తున్నారు. గత ప్రభుత్వం కేవలం లక్ష రూపాయలను మాత్రమే మాఫీ చేసినా దశలవారీగా బ్యాంకుల్లో జమచేయడంతో తీసుకున్న అప్పులకు వడ్డీలు పెరగడం వలన రైతులకు ప్రయోజనం చేకూరలేదని విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై రైతాంగం తమ అసంతృప్తిని అక్రోశంగా మార్చుకుంది. అందుకే తాము అధికారంలోకి వస్తే రెండు లక్షల రూపాయలను ఏక కాలంలో మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రకటించింది. కేసీఆర్ పంట పెద్దబడుల కొరకు రైతుబంధు, రైతు బీమా సహాయం చేసినప్పటికీ ఈ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్‌ను ఆదరించి అధికారాన్ని అప్పజెప్పడం ఆ పార్టీకి కలిసొచ్చింది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారెంటీల్లో కేవలం (గృహలక్ష్మి) ఫ్రీబస్సు ను మాత్రమే అమలు చేయడం వల్ల పార్లమెంటు ఎలక్షన్లలో ఓట్లు, సీట్లు తగ్గిన భయం కాంగ్రెస్ వర్గాల్లో చోటుచేసుకుంది.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్దికోసమే...!

రుణ మాఫీ ప్రభావం రానున్న స్థానిక ఎన్నికల్లో పడుతుందన్న ఆందోళనతో 2 లక్షల రుణమాఫీని ఎంత వీలైతే అంత తొందరగా చేయాలన్న భావంతో మూడు రోజుల క్రితం సమావేశమైన మంత్రివర్గం ఎలాంటి చర్చలు లేకుండా రుణ మాఫీకి ఆమోదముద్ర వేసింది .నిబంధనలను ఖరారు చేయడానికి ఆర్థిక శాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు అప్పజెప్పడం మాఫీ ప్రక్రియకు పునాది పడ్డట్లు అయిందని అంటున్నారు. ఆగష్టు 15 లోగా 2 లక్షల రుణాలను ఒకే సారి మాఫీ చేస్తామనడం వెనుక రైతు సంక్షేమం కంటే కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలే అధికంగా ఉన్నాయని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

### బంగారం తాకట్టు రుణాలకు మాఫీ వర్తిస్తుందా...!

సహకార సంఘాలు, కమర్షియల్ బ్యాంకులు వ్యవసాయ రుణాలు ఇవ్వడానికి పెట్టే షరతులకు తట్టుకోలేక పలువురు రైతులు బంగారం నగలను తాకట్టు పెట్టి వ్యవసాయ అవసరాలకు రుణాలను పొందారు.భూమి పాసు బుక్కులు ఉంటే వడ్డీ కూడా తక్కువగా ఉంటుందని బంగారం పెట్టి అప్పులు తీసుకున్న రైతులు కూడా భారీ సంఖ్యలో ఉన్నారు. అలాంటి వారి పేర్లు రుణ మాఫీ జాబితాలో చేర్చారా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి .బంగారం తాకట్టుతో తీసుకున్న రుణాల మాఫీ గురించి ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలను రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు

### రెన్యూవల్ చేయించుకున్న రైతుల సంగతేంటి

పంట రుణాలను తీసుకున్న రైతులు ప్రతి ఏటా రెన్యూవల్ చేయించుకుంటారు. వడ్డీ మాత్రమే చెల్లిస్తే తామే రెన్యూవల్ చేస్తామని బ్యాంకర్లు నమ్మ బలుకుతుండడంతో చాలా కాలంగా రైతులు భారీ సంఖ్యలో ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అలాంటప్పుడు 2023 డిసెంబర్ 12 కంటే ముందు రుణాలను రెన్యూవల్ చేయిస్తే అవి రెగ్యులర్ కిందికి వస్తాయా.... లేక గడువు ముగిసిన రుణాల జాబితాలోకి చేరుతాయో..! అన్న సందిగ్ధత నెలకొంది. ఒకవేళ రెన్యూవల్ అప్పులు రెగ్యులర్ కిందికి వస్తే మాత్రం రాష్ట్రంలో లక్షలాది మందికి తీరని అన్యాయం జరగడం ఖాయంగా కనిపిస్తున్నది. ఏది ఏమైనా 2లక్షల రూపాయల పంట రుణాల మాఫీ అంశంలో బంగారు తాకట్టు పెట్టి తీసుకున్న వారు, ప్రతి ఏటా క్రమం తప్పకుండ రెన్యూవల్ చేయించుకునే రైతాంగాన్ని కూడా రుణమాఫీ జాబితాలో చేర్చితే తప్ప నిజమైన లబ్దిదారులందరికి న్యాయం జరుగుతుందనే వాస్తవం నిర్వివాదాంశం.

# మఖ్తల్‌లో ఘనంగా ఒలింపిక్ డే రన్






**మక్తల్ జూన్ 23 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం పురస్కరించుకొని నారాయణపేట జిల్లా సైక్లింగ్, షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఒలంపిక్ దినోత్సవం పురస్కరించుకొని మక్తల్ పట్టణంలో మినీ స్టేడియం గ్రౌండ్ నుండి150 మంది బాల బాలికలు జాతీయ పతాకాలను, ఒలంపిక్ పతకాన్ని చేతబూని పురవీధుల గుండా ఘనంగా ఒలింపిక్ రన్ ను నిర్వహించారు. ఈ పరుగును స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఒలంపిక్ క్రీడాజ్యోతిని వెలిగించి, చేతభూని ఒలింపిక్ రన్ లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాన్ని త్వరలో తీర్చిదిద్దుతానని అన్నారు. క్రీడా రంగానికి క్రీడాకారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఒలంపిక్ డే పరుగును నిర్వహిస్తున్న బి.గోపాలమును అభినందించారు. జాతీయస్థాయి క్రీడాకారులను, పిఈటిలను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని బి.గోపాలం ఘనంగా సన్మానించారు. బి.గోపాలము మాట్లాడుతూ 1987 జూన్ 23 నుండి ఒలంపిక్ రన్ ను ప్రపంచ దేశాలు నిర్వహిస్తున్నాయి. ఒలంపిక్ పతాకంలో ఐదు రంగులు ఉంటాయని నీలము, నలుపు, ఎరుపు, పసుపు, ఆకుపచ్చ రంగులతో ఐదు రింగులు ఉంటాయని తెలిపారు. ఒలంపిక్ క్రీడల్లో పాల్గొంటున్న ఐదు ఖండాల రంగులను ఒలంపిక్ పతాకంలో పొందపరచారని తెలిపారు. దీని వ్యవస్థాపకుడైన క్యూ బరటన్ 1912లో రూపొందించి, 1920లో జరిగిన ఒలంపిక్ క్రీడల్లో ఒలంపిక్ పతాకాన్ని ఎగురవేశారని ఆయన తెలిపారు. ఈ పరుగులో పాల్గొన్న 150 మంది విద్యార్థులకు తాన్ సింగ్ అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పిఈటి బి .గోపాలం, డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి, కోళ్ల వెంకటేష్ తాన్సింగ్, గొల్లపల్లి నారాయణ, నరేందర్, పిఈటిలు అమ్రేష్, నీలి రఘు, రాకేష్, దామోదర్, రమేష్, రమణమ్మ, మంజుల బాలబాలికలు పాల్గొన్నారు.



## కోటకొండ ఘటనపై దళిత సంఘాల ఆగ్రహం

### పేటలో రాస్తారోకో రోడ్డు దిగ్బంధం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట మండలం కోటకొండ లో దళితులపై దాడిని నిరసిస్తూ ఆదివారం దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి రెండు గంటల పాటు రహదారి దిగ్బంధించారు. కోట కొండలో దళితులపై పాశవికంగా దాడి చేసి విధ్వంసం సృష్టించారని అన్నారు. ప్రత్యేకంగా దళితుల ఇళ్లను ఎంచుకుని దాడికి పాల్పడ్డారని అన్నారు. ఈ దాడిలో చాలామంది దళితులు గాయపడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. దాంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి.పోలీసులు వచ్చి హామీ ఇవ్వడంతో రాస్తా రోకో విరమించారు. ఈ ఆందోళనలో అంబేద్కర్ సంఘం, ఎస్సీ మోర్చా, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## హరీష్ రావు రాజీనామా లెటర్ సిద్ధం చేసుకో..!

**సిద్దిపేట జూన్ 23 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం రైతు రెండు లక్షల రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రాజకీయల నుండి శాశ్వతంగా తప్పుకుంటానని చెప్పిన హరీష్ రావు మాట నిలబెట్టుకోవాలని రాజీనామా చేసి చిత్తశుద్ధి నిరూపించు కోవాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, పూజల హరి కృష్ణ.. డిమాండ్ చేశారు. రైతు రెండు లక్షల రుణమాఫీ కేబినెట్ తీర్మానంపై తెలంగాణ రైతులలో ఆనందం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జూలై 15 లోపు రెండు లక్షల రుణమాఫీ పై కార్యచరణచేయాలని అధికారులను ఆదేశించడం. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో పెట్టిన విధంగానే ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతు నేస్తంఅని ఆగస్టు 15 లోపు రైతులందరికీ రుణమాఫీ ఏకకాలంలో జరుగడం సంతోషమని అన్నారు, తెలంగాణ రైతులలో ఆనందం వెళ్ళు విరుస్తుందని తెలిపారు. వరికి 500 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించిందని అన్నారు,వ్యవసాయాన్ని పండుగ చేయాలనీ,రైతును రాజు ను చేయాలని రేవంతన్న ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. హరీష్ రావు మాటలకు కాలం చెల్లిందని సిద్దిపేటలో బీఆర్ఎస్‌ని నమ్మే పరిస్థితి లేదని గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేటలో జరిగిన భూ అక్రమలు, భూ కబ్జాలు అవినీతి ని వెలుగుదీసి ప్రజల ముందు ఉంచి అక్రమార్కులకు శిక్ష పడేలా చేస్తామని పత్రిక ప్రకటనలో హరి కృష్ణ తెలిపారు.




## పంట రుణమాఫీ బిల్లుపై క్యాబినెట్లో ఏకగ్రీవ తీర్మానం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### రాజేంద్ర ప్రసాద్ యాదవ్ శ్రీ రంగాపురం జెడ్పీటీసీ, డీసీసీ అధ్యక్షులు

**శ్రీరంగాపూర్ జూన్ 23 (జనం సాక్షి)**
శ్రీ రంగాపురం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల రైతు కమిటీ అధ్యక్షులు పసుల రాముడు ఆధ్వర్యంలో మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ రంగాపురం మరియు డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తీసుకున్న రైతు రుణమాఫీ నిర్ణయం తెలంగాణ చరిత్రలోనే చారిత్రాత్మక రోజుగా నిలుస్తుందని అన్నారు. రైతు రుణమాఫీపై కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానిపై రైతులంతా సంతోష వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ చేస్తాం అని మాయమాటలు చెప్పి మోసం చేసిన ప్రభుత్వం గత ప్రభుత్వాలకు దక్కుతుందని వారు ఎదవ చేశారు. ఈ కార్యక్రమంలో కంబళపూర్ ఎంపీటీసీ ఎల్లస్వామీ, శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విష్ణు, అశోక్ రెడ్డి, రామచంద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవింద్, పట్టణ కాంగ్రెస్ నాయకులు రామరాజు, తిరుపతయ్య, బహుజనరమేష్, బొక్కలయ్య, గంగన్న, విష్ణు మరియు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


## కంకోల్‌లో యువకుడిపై కత్తులతో దాడి



**మునిపల్లి, జూన్ 23 (జనం సాక్షి):**
వాహనాల రాక పోకలకు ఇబ్బంది కలిగిస్తూ రోడ్డుకు అడ్డంగా నిలిపిన కారును పక్కకు తీయాలని అన్నందుకు కత్తులతో దాడి చేసిన సంఘటన మునిపల్లి మండలంలోని కంకోల్‌లో జరిగింది. గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పంజాబ్ రాష్ట్రానికి చెందిన కొందరు వ్యక్తులు కంకోల్‌లోని 65 నెంబర్ జాతీయ రహదారి పై టోల్ ప్లాజా వద్ద వారి కారును రోడ్డు పై నిలిపి సెల్ఫీ తీసుకుంటున్నారు. అదే సమయంలో కంకోల్ గ్రామానికి చెందిన పెట్లోళ్ళ విజయకుమార్ తన బైక్‌పై వస్తూ రోడ్డుపై నిలిపిన కారును పక్కకు తీయాలని కోరగా వారి మధ్యన మాట మాట పెరగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. దీనితో వారి కారు అద్దాలు పగిలి పోవడంతో విజయ్ కుమార్‌పై కత్తులతో దాడి చేశారు. ఇది గమనించిన టోల్ గేట్ సిబ్బంది, గ్రామస్తులు వచ్చేలోపే వారు అక్కడినుండి పరారయ్యారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సదా శివపేట ఆసుపత్రికి తరలించారు.

# భాష పండితుల దశాబ్దాల కల నెరవేర్చిన సీఎం

### సీఎంని సత్కరించిన టిపిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
30 ఏళ్ల భాషా పండితుల కల నెరవేర్చడమే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి వేలాది మంది ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు, ఉపాధ్యాయులకు బదిలీలకు అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టిపిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ అంతా గతంలో ఎప్పుడు లేనివిధంగా న్యాయపరంగా ఎన్ని చిక్కుళ్ళు వచ్చినా ఎక్కడ తప్పులు లేకుండా వ్యక్తులకు ప్రాధాన్యత కాకుండా మొత్తం వ్యవస్థకు ప్రాధాన్యత ను ఇచ్చేటట్టు అధికారులతో అనునిత్యం చర్చించి ఆదేశాలు ఇచ్చిన ముఖ్యమంత్రికి, విద్యాశాఖ అధికారులు మాణిక్ రాజ్, ముఖ్యమంత్రి ప్రధాన సహాయకులు బుర్రా వెంకటేశం, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి విజయ దేవసేనగార్లతో కలిసి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నేతృత్వంలో సుమారు 38 సంఘాలు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ముందే ఉపాధ్యాయ సంఘాల సమావేశంలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే సమయంలోగా (జులై 1వ తేదీ) వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చూడతామని ఉపాధ్యాయులకు వృత్తిపరమైన ఇబ్బందులు లేకుండా చూస్తానని చెప్పి దగ్గరుండి దశాబ్ద కాలంపైగా ఉన్న ఎన్నో అపరిష్కృత సమస్యలను పరిష్కరించి బదిలీలు, పదోన్నతులు అక్రిడేషన్ ప్రక్రియ పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన జరుగుతుందని , రైతులు, ఉద్యోగులు, వృద్ధులు యువకులు అందరూ ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి



అమానవీయ ఘటన స్థలాన్ని సందర్శించి, విచారించిన జాతీయ ఎస్టీ కమిషన్ కమిషన్ సభ్యులు

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూన్ 23 (జనం సాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం మొలచింతల పల్లి గ్రామంలో చెంచు మహిళ ఈశ్వరమ్మపై జరిగిన అమానవీయ ఘటనపై ఆదివారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ములిచింతలపల్లి సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టి, నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళ ఈశ్వరమ్మను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి ఆయన పరామర్శించారు. ఆమెకు అందుతున్న వైద్య సేవలపై వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించాలని కలెక్టర్‌ను ఆయన ఆదేశించారు. వారి కుటుంబానికి 6 లక్షల రూపాయలను ఆర్థిక సహాయంగా చెల్లించాలన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువు ఇప్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగాజాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ, పాశవిక దాడిని ఖండించి, ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు జాతీయ ఆదివాసి కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈశ్వరమ్మ కుటుంబానికి 25 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన వ్యవసాయ భూమి, ఇంటి పత్రాలను వారి పేరుపై వెంటనే మార్పు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వారికి, ఆధార్ అనుసంధానంతో ప్రభుత్వం నుండి రైతుబంధు వచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. బాధితురాలు మామా నాగయ్య మరణం పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలన్నారు. అక్కడ ఉన్న ఆదివాసులందరికీ పట్టా భూములు మరియు ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆధార్ కార్డు, రేషన్ తో సహా పెన్షన్ పించన్లు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ నెలరోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. చెంచు ఆదివాసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించే అన్ని సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి పాశవిక దాడులకు ఎవరూ పాల్పడిన జాతీయ ఆదివాసి కమిషన్ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. ఆయనతోపాటు నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి కల్వకుర్తి జడ్పిటిసి పోతుగంటి భరత్ ప్రసాద్, జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ఎల్లేని సుధాకర్ రావు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



## ఏకకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం

### దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జియంఆర్ మాట్లాడుతూ 47 లక్షల మంది రైతులకు ఒక్కో రైతుకు 2 లక్షల చొప్పున 31 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమన్నారు. అందరూ అసాధ్యమంటున్న రైతు రుణమాఫీని సుసాధ్యం చేస్తూ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలపారు. ఏక కాలంలో రుణమాఫీ అనేది కేవలం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ విడతల వారిగా చేసిందని, బిఆర్ఎస్ చేసిన రుణమాఫీ రైతుల వడ్డీకే సరిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎ వినోద్, సంజీవ్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్, చంద్రకుమార్ గౌడ్, మహబూబ్నగర్ నియోజకవర్గ యువ నాయకులు మిథున్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా ప్రచార కార్యదర్శి బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org

# పోరాటం చేస్తే పోయేదేముంది



చాలా రోజుల తర్వాత స్నేహితురాళ్ళు ముగ్గురూ ఊరిచివర చెరువు గట్టు మీదున్న చింతచెట్టు కింద కలిశారు. అదే ఊర్లో పుట్టి పెరిగి పదో తరగతి వరకు కలిసి చదువుకున్న పూల, సరిత, పర్వీన్ ప్రాణ స్నేహితులు. దాదాపు మూడేళ్ళు దాటింది వాళ్ళు కలిసి. ముగ్గురూ మూడు రకాల కారణాలతో ఊరికి దూరమై మూడేళ్ళు గడిచాక ఈ మధ్యనే తిరిగి ఊరికి వచ్చారు. గత నాలుగు నెలలుగా అనేకసార్లు చర్చించుకుని ఒక నిర్ణయానికొచ్చి తమ శక్తేంటో చూపించాలని పట్టుదలతో వచ్చారు.

పూలకి చిన్నప్పటినుంచి చదువంటేనే తిండి, నిద్ర గుర్తొచ్చేవి కాదు. చదువులోనే కాక ఆటల్లోను, వక్తృత్వం, వ్యాసరచన పోటీల్లోనూ ఎప్పుడూ ఫస్టొచ్చే పూల అంటే టీచర్లందరికీ ఎంతో ఇష్టం. చదువుకుంటూనే ఇంటి పనిలో తల్లికి సాయం చేసేది. సెలవు రోజుల్లో తండ్రితోపాటు పొలం పనులు చేసేది. కాయకష్టం చేస్తూ మంచి ఆహారం తీసుకోవడం వల్ల 15 ఏళ్ళ పూల ఎత్తుగా, బలంగా వయసుకి మించి కనబడేది. ఆ ఊరి పటేలు బాల్‌రెడ్డి కొడుకు హేమంత్ రెడ్డికి పూలని చూస్తే కోపంగా ఉండేది. దళిత వాడ నుంచి వచ్చిన ఒక ఆడపిల్ల ఆటల్లో తనకంటే ముందుండడం, జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఆమె టైమింగ్స్ రికార్డు సృష్టించడం హేమంత్‌రెడ్డికి మింగుడుపడని విషయం. చదువులో తానెలాగూ గెలవలేడు కనుక పూలని పదో తరగతి పరీక్షలు రాయకుండా చేసి ఓడించాలని అనుకున్నాడు. ఎవరూ చూడకుండా ఆమె మీద యాసిడ్ విసిరి పారిపోవాలని రోజూ యాసిడ్ బాటిల్ జేబులో పెట్టుకుని తిరిగేవాడు. కానీ స్నేహితు రాళ్ళు ముగ్గురూ కలిసే వెళ్ళి వస్తుండడంతో అవకాశం చిక్కలేదు. చివరి పరీక్ష అయ్యాక పూల ఊరుదాటి వాడవైపు వెళ్తున్న టైంలో కాపుకాసిన హేమంత్ సైకిల్ మీద స్పీడుగా వచ్చి ఒక చేత్తో యాసిడ్ సీసాను జేబులోంచి తీస్తూ సైకిల్ రాయిమీద ఎక్కడంతో బ్యాలెన్స్ తప్పి సైకిల్‌తో సహా బండమీద పడ్డాడు. బాటిల్ వెళ్ళి పూల దగ్గర పడింది. అది తనమీద పడుంటే ఏమయ్యేదోనని ఊహించుకున్న పూల భయపడిపోయి పరుగున ఇంటికి చేరుకుంది. ఎలాగో ఇంటికి చేరుకున్న హేమంత్ తనకి తగిలిన దెబ్బకి కారణం పూల అని, తనని ప్రేమించానని చెప్తే కాదన్నందుకు కొట్టించిందని చెప్పడంతో రెడ్డిలకు, దళితులకు మధ్య పెద్ద ఘర్షణే అయ్యింది. కూతురి నిజాయితీ తెలిసినా అవమానం భరించలేక, ఆడపిల్లల తండ్రిగా రేపెలా ఉంటుందో అన్న భయంతో పూల తండ్రి కుటుంబంతో సహా ఊరొదిలి వెళ్ళిపోయాడు. తప్పు చెయ్యబట్టే పారిపోయారని చెప్పి వాళ్ళ ఎకరంన్నర పొలాన్ని తప్పు కింద లెక్కగట్టి ఆక్రమించుకున్నాడు బాల్‌రెడ్డి.

ఈ సంఘటనప్పుడు సరిత చాలా గొడవ పెట్టింది. హేమంత్‌కి పెదనాన్న కూతురైన సరితకు పూల ప్రాణస్నేహితురాలు కాబట్టి ప్రేమలాంటిదేదైనా ఉంటే తనకి తెలియకుండా ఉండదని అదంతా హేమంత్ కల్పించిన కట్టుకథని చెప్పడానికి చాలా ప్రయత్నించింది. మహిళలపై జరుగుతున్న హింస గురించి చెపూ్త ఇప్పుడు మనింట్లోవాళ్ళే హక్కుల అణచివేతకి పాల్పడుతున్నారని గోలచేసింది. తన మాటెవరూ వినిపించుకోకపోగా పెద్దం తరం, చిన్నంతరం లేకుండా మాట్లాడుతున్నా వని తనమీదకే దాడికి దిగారు. అక్కడితో ఆగకుండా ఇలా వదిలేస్తే తమకే ఎసరు పెడ్తుందని అంటూ పెళ్ళి చేసి పంపించెయ్యా లని నిర్ణయించారు. సరితకన్నా పదేళ్ళు పెద్దవాడైన మేనమామకిచ్చి పెళ్ళి చేయడానికి ముహూర్తం పెట్టారు. పెళ్ళికి రెండురోజులు ఒదనగా ఉత్తరం రాసిపెట్టి ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది సరిత.

అప్పటివరకు పర్వీన్ గురించి పెద్దగా పట్టించుకోని బాల్‌రెడ్డి కుటుంబం సరితకి ఇంకో ప్రాణ స్నేహితురాలు పర్వీన్ కనుక సరిత గురించి ఆమెకు తెలిసే ఉంటుందని, చెప్పకపోతే చంపేస్తామని ఇంటిమీద పడి భయపెట్టారు. పర్వీన్ తండ్రి టైలర్ షాపుతో పాటు బట్టల వ్యాపారం కూడా చేస్తాడు. దానికి గట్టి సహకారం ఇచ్చే బాల్‌రెడ్డి కుటుంబంతో గొడవ తమ జీవనానికే కాదు, జీవితాలకు కూడా ప్రమాదమని అర్థం చేసుకున్న పర్వీన్ తండ్రి కూతురితో సహా బాల్‌రెడ్డి ఇంటికెళ్ళి వాళ్ళ కాళ్ళమీద పడ్డాడు. ఆమెని వదిలేస్తే వాళ్ళ అమ్మమ్మగారి ఊరికి పోయి అక్కడే ఉండి చదువుకుంటుందని వేడుకున్నాడు. అమాయకంగా ఉండి, వణుకుతూ నిలబడ్డ పర్వీన్‌ని చూసి ఆమెకి ఏమీ తెలిసుండ దని నమ్మి ఇక పొమ్మన్నారు.

అదిగో అలా మూడేళ్ళ క్రితం విడిపోయిన స్నేహితురాళ్ళు మళ్ళీ ఇప్పుడే కలుసుకున్నారు. ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవంలో రైఫిల్ షూటింగ్‌లో, మార్చ్‌పాస్ట్‌లో మెడల్ సాధించిన పూలని ఇంటర్వ్యూ చెయ్యమని జర్నలిజం కోర్సు చేస్తున్న పర్వీన్‌కి బాధ్యత ఇచ్చారు ఆమె లెక్చరర్లు. పూల గురించి విని ఎగిరి గంతేసి నాలుగ్గంటల ప్రయాణ దూరమైనా మర్నాడే వెళ్ళి పూలని కలిసింది. ఒకర్నొకరు చూసుకుని ఉద్వేగంతో కౌగిలించుకుని ఏడ్చారు. ఎన్నో విషయాలు చెప్పుకుని సరితని వెతికి పట్టుకోవాలని నిర్ణయించుకున్నారు. రెండు వారాల్లో కాలేజి సావనీర్ ప్రింటయ్యింది. పేరున్న అన్ని కాలేజీలకు పోస్ట్‌లో పంపారు. రాష్ట్రంలో పేరున్న కళాశాలల్లో ఒకటైన ఉమెన్స్ కాలేజీ లైబ్రరీ కమిటీ ఇన్‌ఛార్జ్ సరిత చేతికి అందింది. పూల వివరాలు చూసి కాలేజికి ఫోన్ చేసి పర్వీన్‌ని, తనద్వారా పూలని దొరికిచ్చుకుంది.

ఇంట్లోంచి వచ్చేసిన సరిత సరాసరి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రారంభించిన బాలికల వసతి గృహానికి చేరుకుంది. పదో తరగతిలో ఉన్నప్పుడు వాళ్ళ సోషల్ టీచర్ ఈ హాస్టల్ గురించి పాఠంలో భాగంగా చెప్పింది గుర్తొచ్చి వెతుక్కుంటూ వచ్చింది. అక్కడ వార్డెన్‌తో తనకి బాల్య వివాహం చేయాలని చూస్తున్నా రని, ఇంట్లోనుంచి పారిపోయి వచ్చానని చెప్పింది. బలవంతపు పెళ్ళిళ్ళకు వ్యతిరేకి అయిన ఆ వార్డెన్ సరితని సొంత కూతురిలా చూసుకుంటోంది. డిగ్రి చేస్తున్న సరిత అన్ని రకాల హక్కుల పోరాటాలలో చురుగ్గా పాల్గొంటుంది. తను బి.ఎ.లో చేరాక మొట్ట మొదటిసారి ఇంటికి ఫోన్ చేసింది. తల్లి ఏడ్చింది. తండ్రి ముందుగా నానామాటలు అన్నా తర్వాత బేలగా ఏడ్చాడు. తమ్ముడే తనని చీదరించాడని, వెలేసినట్లే చేశాడని చెప్పి నువ్వొక్కసారి వచ్చిపోతే సమస్య తీరుతుందని అర్థించాడు.

ఆనాటినుంచి స్నేహితురాళ్ళు ముగ్గురూ అన్ని కోణాల్లో చర్చించుకుని తమమీద పడ్డ మచ్చల్ని పోగొట్టుకోవాలని, తమ శక్తేంటో తెలియచేయాలని, అందుకు ముగ్గురూ ఒకేసారి ఊరికి వెళ్ళి అంతా సర్దుకునేలా చెయ్యాలని నిర్ణయించుకున్నారు. వెళ్ళేముందే తమ ప్రాంతంలోని పోలీసులకి ముందస్తు సమాచారం ఇచ్చారు. పూల తండ్రితో వాళ్ళ పొలం గురించి ఆర్డీఓకి కంప్లెయింట్ పెట్టించారు. ఎస్సీ కమిషన్‌కి, మైనారిటీస్ వెల్ఫేర్ బోర్డుకి పిటిషన్లు ఇచ్చారు.

ఎటువంటి పరిస్థితి ఎదురైనా ఎదిరించి నిలబడాలని, పోరాడితే పోయేదేం లేదని, నవీన భావాలతో ఉన్న తాము కుల, వర్గ, సామాజిక నీచ రాజకీయాల్ని ఓడించగలమని గట్టి నమ్మకం తో, ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. మహిళా శక్తి దేనికీ తీసిపోదని బావిలో కప్పల్లాంటి తమ ఊరిజనానికి ఎలుగెత్తి చెప్పడానికి సిద్ధమ య్యారు. ఇక విజయం సాధించాల్సిందే కదా! ఈ శక్తిముందు ఇక ఏ శక్తైనా వెనుకడు గెయ్యాల్సిందే కదా!!



## బీటీ రోడ్డుకు అడ్డుగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించాలి

**విద్యుత్ అధికారులకు తక్షణం స్పందించాలి**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్**

ఇబ్రహీంపట్నం, జూన్ 23(జనం సాక్షి) : మంచాల మండలం పీసీ తండా బీటీ రోడ్డు నుండి ముచ్చర్లకుంట వరకు వేస్తున్న బీటీ రోడ్డును పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గరాములు ముదిరాజ్ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచ్చర్లకుంటకు వెళ్లే దారిలో మెగా వత్ రఘు నాయక్ భూమి దగ్గర బిటి రోడ్డు వేయరాకుండా ట్రాన్స్ ఫార్మర్ అడ్డుగా ఉండడంతో రోడ్డు పనులు నిలిచిపోవడం జరిగింది అక్కడ ఉన్న రైతులు ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు అని రైతులు ఆందోళన చెందుతున్నారు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా వచ్చే ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించి ప్రక్కన పెట్టాలి రైతులకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి విద్యుత్ సరఫరా విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దు అని అన్నారు మేము అధికార పార్టీలో ఉన్న ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి ప్రజల కోసం పనిచేస్తాం అని అన్నారు.

## కొత్తూరు జహంగీర్ పీర్ దర్గాలో చాదర్ కప్పిన ఎమ్మెల్యే టి. ప్రకాష్

**రాజేంద్రనగర్, (జనం సాక్షి) :** నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కొత్తూరులోని జహంగీర్ పీర్ దర్గాలో చాదర్ కప్పి, న్యాయస్ నిర్వహించిన ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్. ఆదివారం ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో దర్గాలో సామూహిక ప్రార్థనలు చేశారు.



అనంతరం ముస్లిం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్ , నరేష్ గౌడ్ భారాస నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొదుపుతోనే ఆర్థికాభివృద్ధి సాధ్యం

- **పొదుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ స్పష్టీకరణ**

**రాజేంద్రనగర్, జూన్ 23 (జనం సాక్షి) :**
పొదుపుతోనే ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధ్యమని సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు పగిడిమర్రి సూర్య నారాయణ అన్నారు. పొదుపు సంఘం నిర్వహణలో పాలక వర్గ సభ్యులు సమిష్టిగా సంఘాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్లోని మార్కండేయ నగర్ లో గల సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 24వ వార్షిక సర్వ సభ్య సమావేశం సంఘం ఆవరణలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో 20 మంది సభ్యులతో కలసి ఏర్పాటు చేసిన తమ సంఘం ప్రస్తుతం 626 మంది సభ్యులు కలిగి 4 కోట్ల 44 లక్షల టర్నోవర్తో కొనసాగుతుందన్నారు. 2023 ఏప్రిల్ 1 వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు సంఘం లావా దేవిలు, ఆస్తులు అప్పులు, పసూళ్ళ చెల్లింపులకు సంబంధించిన బాధ్యతలకు సంబంధించిన వార్షిక నివేదిక చదివి సభ్యులకు వివరించారు. సభ్యులు ప్రతి నెల పొదుపు చేయడం ఎంత ముఖ్యమో వారు పొందే అప్పుల కిస్తులు వడ్డీతో చెల్లించడం అంతకంటే ముఖ్యమని గుర్తు చేశారు. సభ్యులు తమ కుటుంబ, ఆర్థిక అవసరాలకు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు చేయకుండా నూతనంగా అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అప్పలు కోరే సభ్యుల ఆర్థిక అవసరాలను గుర్తించి సంఘం నిబంధనల ప్రకారం అప్పుల మంజూరీలో ఇతోధికంగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మండపం నిర్మించాలని మహా సభ తీర్మాణం చేసిందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో సలహాదారులు గద్దె యాదగిరి, ఏర్వ సత్యనారాయణ, ప గిడిమర్రి వాసు, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, ప్రధాన కార్యదర్శి కోట శ్యా మ్ కుమార్, సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోట పవన్ కుమార్, పాలకవర్గ సభ్యులు విడెం రమేష్, కైరంకొండ శంకర్, శిరంమదాసు



నరేందర్, గంజి నరేష్, బాత్కు విజయ్ కుమార్, బూనం భాను చందర్, గంజి ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

**అధ్యక్షుడిగా 11వ సారి సూర్య నారాయణ ఏకగ్రీవం, ప్రధానకార్యదర్శి కోటక్యామ్ 9వ సారి ఎంపిక**

సత్యసాయి పొదువు సంఘం వార్షిక సభ అనంతరం పదవీకాలం ముగిసిన సభ్యులకు అడిట్ వెంకటేష్, సలహదారుల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహిం చారు. అనంతరం పాలక వర్గ సభ్యులుగా ఎన్నికైన సభ్యులు నూతన కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షుడుగా 11వ సారి సూర్యనారాయణను మరో మారు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా 9వ సారి కోటశ్యామ్ కుమార్, ఉపాధ్యక్షులుగా మునగపాటి విష్ణును ఎన్నుకోగా, సహాయ కార్యదర్శిగా కర్నాటీ శ్రీనివాస్, కోశాధికారిగా కోట పవన్ కమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా పాలకవర్గం సభ్యులు అధ్యక్షుడి ని, ప్రధాన కార్యదర్శిలను ఘనంగా సన్మానించారు.పాలక వర్గ సభ్యులుగా విడెం రమేష్, కైరంకొండ శంకర్, శిరందాసు నరేందర్, గంజి నరేష్, కంది అశోక్, బాత్కు విజయకుమార్, బూసం భాను చందర్, గంజి ధనంజయ్ కొనసాగుతారని ఎన్నికల అధికారి, అడిటర్ వెంకటేష్ వెల్లడించారు. సలహాదారులుగా గద్దె యాదగిరి, ఏర్వ సత్యనారాయణ గద్దె కృష్ణ, పగిడిమర్రి వాసు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**ఇబ్రహీంపట్నం, జూన్ 23 (జనం సాక్షి)**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కొత్త కురుమ మంగమ్మ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా పాలాభిషేకం నిర్వహించినట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా రుణమాఫీ చేస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్, డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, టీపీసీసీ సెక్రెటరీ సునీల్, నాయకులు భీమ్ రెడ్డి, కౌన్సిలర్లు కుంట గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణ, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


## ఆలయాలను అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**హైదరాబాద్ :** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో నిర్వహించిన దుర్గమ్మ బోనాల పండుగలో బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే ఆశాఢ మాస బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆదర్శనగర్‌లో బోనాల పండుగ సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేశామని, వచ్చే బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పించడంతో పాటు రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, నాయకులు కంచుగట్ల మల్లేశ్ వంశరాజు, కొమ్ము ఉపేందర్, మత్స్య గిరి, నర్సింహ్మా, యాదగిరి, గణేశ్ ఉత్సవ కమిటి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసం నింపిన గెత్సి



పత్తిలాంటి తెల్లని వెంట్రుకలు, ఎప్పుడూ నవ్వు ముఖంతో ఉండే ఎనభై మూడేళ్ళ జ్ఞానశేషంను చూస్తే ఆమె ఒక విశేష వ్యక్తని చెప్పడానికి అవకాశమే లేదు. కానీ, శ్రీలంక దేశపు ప్రజలు ప్రేమతో 'గెత్సి' అని గుర్తించే ఈమె తాను చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి 2017లో ప్రతిష్టాత్మ కమైన 'మెగనెసే' అవార్డును అందుకున్నారు.

1934లో నవాల పిటియాలో జన్మించిన జ్ఞానశేషం (గెత్సి) విద్యాభ్యాసం క్యాండీలో జరిగింది. శ్రీలంక రాజధాని కొలంబోలో ఉపాధ్యాయురాలిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన గెత్సి వివాహానంతరం జాఫ్నాకు వెళ్ళి తన సంసార జీవితాన్ని సాగించింది. మూడు దశాబ్దాల క్రితం శ్రీలంకలో శీతల యుద్ధం నిత్యపు కథగా ఉండేది. ప్రత్యేక తమిళ రాష్ట్రమన్న తమ అంతిమ గురిని సాధించడానికి బలవు తున్నవారు మాత్రం అక్కడి పల్లెల్లోని ముగ్ధ మనుషులు. అందులోనూ ముఖ్యంగా బయట ప్రపంచంలో కష్టపడుతున్న మగవారు పేరుకు కనబడకుండా మాయమయ్యేవారు. యుద్ధ పరిణామం ప్రతి ఒక్కరికీ భీకర మని అనిపించినప్పటికీ మహిళలు, పిల్లల పరిస్థితి చింతాజనకంగా ఉండేది.

బయటి ప్రపంచంతో ఎలాంటి సంబంధం లేకుండా తమ పాటికి తాము ఉంటున్న మహిళలకు హఠాత్తుగా సంపాదించే భర్త కనుమరుగైపోవడంతో జీవితం గడపడమెలా అని చింతించాల్సిన పరిస్థితి.

చదువు లేదు, వ్యవహార జ్ఞానం శూన్యం. మరి సంసారం నడిచేదెలా? సరిగా దుఃఖించడానికి కూడా సమయం లేక హఠాత్తుగా సంసార భారం నెత్తినపడడంతో ఆ మహిళల పాట్లు చెప్పనలవి కాదు. భర్తల చావుకు కారణం తెలియని బాధ, భయం, అభద్రత, ఖిన్నత. ఇలా జీవితమంతా అనేకమైన మానసిక సమస్యలతో విలవిల్లాడేవారు. దానికి తోడు సామాజికంగా వారు బహిష్కృతులు. వితంతువులన్న పేరుతో వారిని అశుభులని పరిగణించేవారు. అలా భర్తలను పోగొట్టుకున్న మహిళలు రంగురంగుల వస్త్రాలు, ఆభరణాలు ధరించడానికి లేదు, నొసటిపై కుంకుమ పెట్టుకోవడానికి లేదు. సాయంత్రానంతరం ఎవరైనా అలాంటివారి ఇంటికి వస్తే ఆ మహిళల గురించి అపోహలు, అనుమానాలు. పరపురుషులతో మాట్లాడితే అనైతిక సంబంధాలు కల్పిస్తారు. ఇలా అడుగడుక్కూ అపవాదాలతో, మొత్తంగా ఎవరికీ పనికిరాని, ఎవరికీ అక్కరలేని వస్తువులుగా పడివుండే స్థానం అలాంటి మహిళలది.

ఇక తండ్రులను పోగొట్టుకున్న పిల్లలు ఎప్పుడూ కోపంగానూ, దుఃఖంగానూ ఉండే తల్లులతో జీవితం గడపాల్సిన వారి గతి ఇంకా హీనాతిహీనం. తల్లుల అత్యంత కఠినమైన రక్షణ కనబరచే మనోభావం, తండ్రిలేని బిడ్డలన్న కారణంతో చుట్టుపక్కలవారు అనే పరుష మాటలు, జీవితాన్ని ఎలా గడపడమా అన్న ఆ తల్లుల వేదన, చాలా చిన్న వయసులోనే పాఠశాల చదువులకు స్వస్తి చెప్పి శారీరక శ్రమ చేయవలసిన అనివార్యత. ఇలా ఒకే విధమైన ఒత్తిడులతో కూడిన పరిస్థితి ఆ అమాయక బాలబాలికలది.

ఇలాంటి క్లిష్ట సందర్భ సమయాల్లో ఆప్త సమాలోచనరాలుగా (కౌన్సిలర్‌గా) వృత్తి జీవితం గడుపుతూ పాఠశాల, కాలేజీలలో చదువుతున్న విద్యార్థులతో కలిసి పనిచేస్తుండే గెత్సి ఒక స్వచ్ఛంద సేవా సంస్థ (ఎన్జీఓ) ద్వారా యుద్ధ సంబంధమైన అఘాతంలో చిక్కుకొన్న మహిళలు, పిల్లల గురించి అధ్యయనం జరిపి వివరాలను సంగ్రహించింది. వీధి పిల్లలు, ఇల్లు విడిచి పారిపోయినవారు, మానసిక రుగ్మతలతో బాధపడుతున్న పిల్లల పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించి, బాధ చెంది యుద్ధపీడిత ప్రజలకు కౌన్సిలింగ్ ఇవ్వడమే కాక అలాంటి పిల్లలకు విద్యావసతులను కల్పించారు. గ్రామ సమాజంలో ఉన్న ఇలాంటి పిల్లలను ఒకచోట చేర్చి వారిని పాలించి పోషించడమే కాక వారితోపాటు ఆ పిల్లల తల్లులకు సహాయపడేలా ప్రణాళికలను రూపొందించారు గెత్సి.

యుద్ధ సంబంధమైన ప్రభావాలు ఎక్కువగా ఉన్న శ్రీలంకలోని ఉత్తరం, అలాగే తూర్పు ప్రాంతాలలోని గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ఆయా గ్రామాలలోని ప్రజల మనసులను ఈ ప్రణాళికల వైపు మళ్ళించి వారిని అంగీకరింపచేయడంలో గెత్సి నిర్వహించిన పాత్ర చాలా మహత్తరమైనది. యుద్ధం-పోరాటాల సందర్భాలలో పిల్లలు, వారి తల్లుల సహాయానికి వెళ్తున్న గెత్సి వ్యక్తిగతమైన అపాయాలను కూడా లెక్కచేయక పల్లె పల్లెకూ ఒంటరిగా సంచరిస్తుండేది.

యుద్ధంలో భర్తలను పోగొట్టుకున్న మహిళలను వితంతువులని పిలిచే విషయంలో గెత్సి వ్యతిరేకత వ్యక్తం చేస్తుండేది. భర్తలను పోగొట్టుకుని దుఃఖంలో ఉన్న స్త్రీలను ఈ అవమానకరమైన పేరు చాలా బాధపెటడుతుంది, అందువల్లే ఇలాంటి నిర్భాగ్యులను 'అమ్మ' అని పిలవాలని అంటారు గెత్సి. కష్టాలతో రోసిపోయి హృదయంలేని రాళ్ళలాగా తయారైన మహిళలను ప్రేమతోనూ, ఆత్మవిశ్వాసం పెంపొందించే మాటలతోనూ, అలాంటి నడవడితోనూ వీరిని సమాజపు ముఖ్యవాహినిలో చేర్చే ప్రయత్నం చేశారు గెత్సి. దాంతోపాటు ఈ మహిళలకు ఆర్థిక స్వావలంబన మార్గం చూపించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ దశలో ప్రభుత్వం సహాయంతో వారి ఇళ్ళలోనే బొమ్మలు తయారుచేయడం, పళ్ళరసం చేయడం, గోళించిన కారపు పదార్థాలు తయారుచేయడం, కుట్టుపని లాంటి వ్యాపకాలను మహిళలకు నేర్పారు. వీరు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెట్‌ను సమకూర్చారు. తమలో అంతర్గతంగా ఉన్న బాధను మహిళలు బయటకు చెప్పుకోవాల్సిన అవసరం ఉందని తెలుపుతూ, ఇతర మార్గాలకు తోడుగా నృత్యం చేయడం ఒక మంచి మార్గమని అంటారు గెత్సి. సామాన్యంగా ఇలాంటి మహిళలు ఇల్లు విడిచి తమకు తాముగా నృత్యం చేయడాన్ని సమాజంలో తప్పుగా భావిస్తారు. నృత్యంలో కలిగే చలనాలు ఇలాంటి తప్త హృదయుల మనసులను తేలికపరుస్తుందని సూచించి గెత్సి వారికి మద్దతునిచ్చారు.

ఆప్త సమాలోచనలు (కౌన్సిలింగ్) చేయడం చాలా సులభమని, దాని ఫలితం వెంటనే కలగాలని జనాలు కోరతారు. కానీ, అది సజావుగా నెరవేరాలంటే అది చాలా సమయాన్నే కోరుతుంది. ఎవరంటే వారు కౌన్సిలర్లు కావడం సాధ్యం కాదు. ఆ పనికి సిద్ధంగా ఉండే మూల సూత్రాలు లేవు. ఆ పనిని సరిగా చేయాలంటే అలాంటి మనుషుల జీవితాలను బాగా అర్థం చేసుకోవాలి. కౌన్సిలింగ్ వృత్తిని చేపట్టిన వారు ఎదుటివారి ఆత్మను తమ ఆత్మతో స్పర్శించినపుడే కమ్యూనికేషన్ సాధ్యమవుతుంది. మహిళా కౌన్సిలర్ల సంఖ్య బాగా పెరగాలని గెత్సి అభిప్రాయపడతారు. తనకు లభించిన 'మెగనెసే' అవార్డు అనిరీక్షితమని ఆమె అంటారు. 2017 ఆగస్టులో మనీలాలో ఆ అవార్డు మహోత్సవం జరిగింది. సమాజంలోని అతి క్రింది వర్గాలలో పనిచేస్తున్న తనది ఏమంత గొప్ప సాధన కాదని, నిజానికి ఈ గౌరవం పూర్తిగా శ్రీలంక దేశానికి లభించినటువంటిదని ఆమె అన్నారు. 80 ఏళ్ళ ఈ వయసులో మహిళలు, పిల్లలతో తాను చేస్తున్న పని తనకు తృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందని తెలిపిన గెత్సి తనకు లభించిన మెగనెసే అవార్డు గౌరవాన్ని ఇనుమడింపచేశారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
24 జూన్ 2024
తెలంగాణ

# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం

- 325 కోట్లతో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ల నిర్మాణం
- డిసెంబర్ లోపు జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ పూర్తి చేస్తాం
- 400 కోట్లతో బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుతో 80 వేల ఎకరాలకు నీళ్లు అందిస్తాము
- ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఒకే దఫా చేస్తాము
- చిట్యాలలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తాము
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**చిట్యాల జూన్ 23 (జనంసాక్షి):** ప్రజాపాలనతోనే మెరుగైన అభివృద్ధి జరుగుతుందని ఆర్ అండ్ బి మినిస్టర్ & సినిమా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చిట్యాల పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనంతరము మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై 17 బ్లాక్ స్పాట్ల గుర్తించామని 325 కోట్లతో పనులు ప్రారంభం చేయడం జరుగుతుందని డిసెంబర్ లోపు పనుల పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజలంటే ప్రాణం ప్రజల కోసం ప్రాణమిస్తాను. తన జీవితం ప్రజలకే అంకితం అని అన్నారు. నల్గొండ జిల్లాకు 500 కోట్లతో ఆర్ అండ్ బి రహదారులు తెచ్చామని రానున్న నాలుగున్నర సంవత్సరాలలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేదల కు ఇండ్లతో పాటు, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని అందరికీ అవసరమైన పనులు చేసి పెడతామని అన్నారు. నల్గొండ,నకిరేకల్ నియోజకవర్గాలు నాకు రెండు కళ్ళలాంటివని తెలిపారు. ఆగస్టు 15లోగా 2 లక్షల రూపాయల రుణమాఫీని పూర్తి చేస్తామని వారం రోజుల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే కార్యక్రమం చేపడతాం.స్వంత స్థలం ఉంటే తక్షణమే ఇల్లు ఇస్తామని లేనివారికి ప్రభుత్వ స్థలం ఉన్నచోట ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం చేసిన 26 వేల కోట్ల రుణాలకు బకాయిలు కట్టామని తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు 400 కోట్లతో 80వేల ఎకరాలకు మూడు నెలల్లో నీళ్లు ఇస్తామన్నారు.నల్గొండ జిల్లాలో ఎస్ ఎల్ బి సి ఇతర ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి 2200 కోట్లు మంజూరు చేశారని, 30 వేల కోట్లతో హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారితో పాటు, ఇతర ఆర్ అండ్ బి రోడ్లకు 16000 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరామన్నరు. నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని రోడ్లను ఆర్ అండ్ బి రోడ్లుగా మారుస్తామని, చిట్యాల లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తాం దాతల సహకారంతో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడక లుగా ఏర్పాటు చేస్తామని నకిరేకల్ టోల్గేట్ వద్ద ఎన్నారైల సహకారంతో ట్రామ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ చిట్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన మంత్రి కి ధన్యవాదాలు తెలుపుతున్నానని నల్గొండ అంటే ఎంతో ప్రేమ ఉంటదో నకిరేకల్ అంటే అంతే ప్రేమ ఉంటుందని అన్నారు. మంత్రి తెలంగాణ ఉద్యమంలో తన మంత్రి కి రాజీనామా చేసిన వెంకట్ రెడ్డి నీ తెలంగాణ వెంకన్నగా పిలుచుకుంటాం మంత్రి పదవి చేపట్టగానే మన నియోజకవర్గంకు 100 కోట్లు నిధులు ఇచ్చారు బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ను, పిలాయిపల్లి దర్మరెడ్డి కాలువలను అతి తొందరలో పూర్తి చేస్తున్నాం. ఈ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రోడ్ల ఇబ్బందులు చాలా ఉన్నాయి వాటి బాగుకోరకు నిధులను కోరుతున్నామని అన్నారు.ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఫ్లై ఓవర్ ను చేపట్టడం జరిగిందని, గత ప్రభుత్వం లో చేయని పనులన్నీటిని ఇప్పుడు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో రవి,చిట్యాల మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు పోగల దేవదాస్, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిన్న మల్లయ్య యాదవ్, మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం,మాజీ డిసిసి ప్రెసిడెంట్ సుంకరి మల్లేష్, నర్రా మోహన్ రెడ్డి ఏద్దులపూరి కృష్ణ,ఏర్పుల పరమేష్ జాతీయ రహదారుల సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో చెరువును తలపిస్తున్న వీధి..

## పట్టించుకోని అధికారులు..



**తుంగతుర్తి జూన్ 22 (జనంసాక్షి) :** నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తిలో శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి విధులు జల మయమ య్యాయి. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పక్కన ఉన్న వీధి. కురిసిన వర్షానికి చెరువును తలపిస్తుంది. అట్టి వీధిలో సిసి రోడ్డు నిర్మించిన పక్కన మురికి కాలువ నిర్మించక పోవడంతో కురుస్తున్న వర్షాలకు నీరు నిలువ ఉండడంతో వీధి గుండా తమ ఇళ్లకు చేరుకునే వారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఏ చిన్న వర్షం వచ్చినా మీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారులకు తెలిపిన పట్టించుకోవడం లేదు. గతంలో ఈ వీధిలో సిసి రోడ్డు నిర్మాణం జరిగిన నీరు నిల్వ ఉండడం వల్ల తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా హాస్పిటల్ పక్క వీధి నుండి పోలీస్ స్టేషన్ వైపు వెళ్లడానికి గతంలో సిసి రోడ్డు నిర్మించారు. కానీ వర్షపు నీరు వెళ్లడానికి డ్రైనేజీ సౌకర్యం కల్పించలేదు దీంతో ఏ చిన్న వర్షం వచ్చిన నీరు నిలువ ఉండి ప్రజలు నడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి పక్కన మురికి కాలువను నిర్మించి వర్షపు నీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# పచ్చటివనంలో ఆహ్లాదకర ప్రయాణం





గత ప్రభుత్వ హయాంలో ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకం గా చేపట్టిన హరితహారం ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల వెంట నాటిన నాటి మొక్కలు నేడు మహా వృక్షాలుగా ఎదిగి రహదారుల వెంట ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఎరుపు పసుపు పూల వర్ణాలతో ప్రయాణికులకు స్వాగతాన్ని పలుకుతున్నట్లు కనిపిస్తున్నాయి. ఈ సోయగం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ సమీప జాతీయ రహదారిపై కనిపించింది. "జనంసాక్షి" తన కెమెరా లో బంధించింది.

– పాషా
జనంసాక్షి రిపోర్టర్ ,చంద్రుగొండ

# నిరుపేదల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం రూరల్, జూన్ 23 (జనంసాక్షి):** పేద, నిరుపేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించి గ్రామ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని, ఎన్నికల సమయంలో ఏ ఏ హామీలను ఇచ్చామో, వాటన్నింటిని విడతల వారిగా నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం కైకొండాయిగూడెం, టిఎన్జిఓస్ కాలనీ, శ్రీ సాయి గణేష్ నగర్, సాయి ప్రభాత్ నగర్, అరేంపుల, కూసుమంచి మండలం ముత్యాలగూడెం, చేగోమ్మ, తురకగూడెం, కూసుమంచి, జుజ్జులరావుపేట, మల్లాయిగూడెం గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. వచ్చే నెల జూలై నుంచి రుణమాఫీ అమలవుతుందని తెలిపారు. రూ. 31 వేల కోట్లతో రైతుల రుణమాఫీ జరుగుతుందని మంత్రి వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవాళ్లలో బహు పేదవాళ్లకు ముందు మంజూరు చేస్తామన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. రాబోయే సంవత్సరం లోపు నియోజక వర్గంలోని ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు, డ్రైనేజీలో నిర్మాణం చేస్తా మన్నారు. ప్రభుత్వ భూములకు పేదలు హక్కుదార్లని, ప్రభుత్వ భూములు పేదలకు పంచుతామన్నారు. త్వరలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్లు, ఆసరా పెన్షన్లు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో కావాల్సిన పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, మౌలిక సదుపాయాల కల్పన చేస్తామని, త్రాగునీటి సరఫరాకు

# వ్యక్తిపై కోతుల దాడి



**చంద్రుగొండ జూన్ 23 ( జనంసాక్షి):** మండలం లోని రవికంపాడు గ్రామానికి చెందిన ఉంద్రమెట్ల వెంకటేశ్వర్లు పై ఆదివారం కోతులు దాడి చేసి గాయపరిచాయి. ఇటీవల గ్రామంలో కోతులు దాడి చేస్తున్న ఘటనలు తరచూ జరుగుతుండడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. కోతులను అడవులకు తరిమేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

# భారీ వర్షానికి దమ్మపేటలో నీట మునిగిన ఇళ్లు

## సరేనా డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు ఇక్కట్లు..



**దమ్మపేట జూన్ 23 (జనం సాక్షి):** దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ కి ఆనుకుని ఉన్న కాలనీ ఆదివారం కురిసిన భారీ వర్షానికి ఇళ్ళు నీట మునిగాయి.పంచాయతీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక ఇప్పటివరకు ఆర్టీసీ కాంప్లెక్స్ కి ప్రహరీ కట్టకపోవడంతో పడిన వర్షం నీరు మొత్తం దిగువకు వెళ్లడంతో ఎవరికి ఇబ్బంది తెలియలేదు.గత సంవత్సరం ఆర్టీసీకి కేటాయించిన స్థలానికి ప్రహరీ కట్టడంతో వాన నీరు పోవడానికి మార్గం లేక ఇళ్లల్లోకి చేరాయి.పంచాయతీ వారికి ఎన్నిసార్లు విన్నవించుకున్న డ్రైనేజీ పూడికలు తీయలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి ప్రజలు పడే ఇబ్బందులను గ్రహించి తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## నేటి నుంచి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

## అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ ఇందిరా

**దేవరకొండ జూన్ 23 జనంసాక్షి :** ప్రజా పాలన సౌలభ్యం కొరకు,ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా దేవరకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేటి నుండి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ వెటర్నరీ ఇందిరా తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్ నందు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల నుండి వివిధ రకాల సమస్యల దరఖాస్తులు స్వీకరించబడతాయని, మండల ప్రజలు తమ తమ సమస్యలను సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ అధికారి, విద్యాధికారి, విద్యుత్,ఐసిడిఎస్ , ఐకేపి, ఏపీఎం, ఎంపీవో, అధికారులు, మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజావాణి కి అధికారులు సమయపాలన పాటించాలని, అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని దేవరకొండ మండలంలో అన్ని గ్రామాల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని గొప్ప అవకాశంగా వినియోగించుకోవాలని అన్నారు.సంబంధిత దరఖాస్తుదారులు దరఖాస్తు ఫారం తో పాటు రేషన్ కార్డు ఆధార్ కార్డు తమ వెంట తీసుకురావాలని అన్నారు.

# అధికారుల అలసత్వానికి అవస్థలు పడుతున్న ఆదివాసీలు..

ప్రభుత్వాలు మారిన గిరిజన గ్రామాల్లో అభివృద్ధి మాత్రం శూన్యం..

రహదారి సౌకర్యం లేక నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలు..

పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు..

విడుదలైన నిధులు కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యంతో వెనక్కు?








**కొత్తగూడెం, జూన్ 23 (జనంసాక్షి) :** కొత్తగూడెం నియోజకవర్గం లోని లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు గ్రామ పంచాయితీ మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న గ్రామం కానీ ఈ గ్రామంలో సమస్యలకు నిలయంగా ఉంది.ప్రభుత్వాలు, పాలకులు మారినా గ్రామాల స్థితిగతులు మారడం లేదు. ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యం బాగుండాలి. కాని నేటికీ మారుమూల గ్రామాలకు రోడ్డు నిర్మాణం కలగానే మిగిలిపోయింది. లోతువాగు పంచాయతీలోని మాదిగ ప్రోలు, మోకాళ్ళ గుంపు, పడిగ గుంపు, రసూల్ బి నగర్, గ్రామాల్లో రహదారులు సరిగా లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లన్నీ బురదమయంగా మారి గుంతలు పడి ప్రయాణం చేయడానికి నరకయాతన పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. బురద రోడ్లపై వాహనాలు దెబ్బతినడం, గుంతల్లో ఇరుక్కుపోవడం, అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్లు సైతం రాలేని దుస్థితి నెలకొంటుంది. తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం కావా లంటూ గ్రామస్తులు పలుమార్లు వెళ్లి కలెక్టర్కు, నాయకులకు, విన్నవించుకున్నారు.స్పందించిన అధికారులు నాయకులు ఐ టి డి ఏ ద్వారా 70 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మంజూరుచేశారు. పనులను ప్రారంభించిన కాంట్రాక్టర్ గ్రావెల్ ఒకటి పోసి వదిలేశారు. దీనికి అధికారులు కొంచెం బిల్లు కూడా చేసినట్టు సమాచారం. ఆ కాంట్రాక్టర్ తో సంవత్సరాల తరబడి రోడ్డు పని చేయించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆ పనిని కాంట్రాక్టర్ గాలికి వదిలేశాడు. ఏళ్లు గడిచినా గాని ఆ పనిని చేయకపోవడం వల్ల నిధులు వెనక్కి వెళ్లిపోయినట్టు సమాచారం. ఆదివాసి గిరిజన ప్రజలు అధికారుల, నాయకుల, చుట్టూ ప్రదక్షిణలు చేసి రోడ్డును మంజూరు చేయించుకుంటే ఆ పనిని చేయించడంలో అధికారులు వైఫల్యం చెందారని గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

సరైన రోడ్డు సౌకర్యం లేక ఎన్నో ఏండ్లుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్లు బాగా లేకపోవడంతో ప్రైవేటు వాహనాలు సైతం రాలేని పరిస్థితి నెలకొంటుంది. అత్యవసర సమయాల్లో 108 వాహనం వచ్చే పరిస్థితి లేక ప్రైవేటు వాహనాల్లోనో వైద్యం కోసం వెళ్లాల్సిన పరిస్థితి. వర్షాకాలంలో లోతువాగు పలుమార్లు పొంగటంతో మట్టి కొట్టుకుపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది వర్షాకాలం వస్తే ఆ గ్రామాల ప్రజలకు తీవ్ర నరకయాతన పడాల్సి ఉంటుంది. మాదిగ పోలు వెళ్లే దారిలో కనీసం వీధి దీపాలు కూడా వెలగని పరిస్థితి చీకటిలో వారి గ్రామానికి చేరుకోవాలంటే పాములు తేళ్లతో సావాసం చేయాల్సిందే ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వారి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుకుంటున్నారు.

# యధాతథంగా ప్రజావాణి కార్యక్రమం

- ప్రజావాణిలో జిల్లా, మండల స్థాయిలో అధికారులు తప్పక పాల్గొనాలి
- ఫిర్యాదుదారునికి స్పష్టమైన వివరణ ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణిలో దరఖాస్తుదారునికి తప్పక రశీదు ఇవ్వాలని అన్నారు.మండల స్థాయిలో వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాసుదారులకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని అన్నారు.జిల్లా, మండల స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని, హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

విపణి

# అదానీ వేతనం రూ.9.26 కోట్లు..



ఆసియాలోనే అత్యంత సంపన్నుల్లో ఒకరైన గౌతమ్ అదానీ వార్షిక వేతనం ఎంత ఉంటుందనే విషయంపై అందరికీ ఆసక్తే. అయితే, ఆయన జీతం..
తన సహచర పారిశ్రామికవేత్తలతోపాటు సొంత కంపెనీల్లో పనిచేసే కీలక సిబ్బంది కంటే తక్కువట. ఏడాదికి రూ.9.26కోట్లు మాత్రమే జీతంగా తీసుకుంటారని వెల్లడైంది. ఆ గ్రూపునకు చెందిన పది లిస్టెడ్ కంపెనీలు వార్షిక నివేదికలు ఇవ్వగా.. అందులో రెండింటి నుంచే అదానీ వేతనం తీసుకున్నట్లు వెల్లడైంది.
అదానీ గ్రూపు సంస్థల్లో ప్రధానమైన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ వార్షిక నివేదిక ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గౌతమ్ అదానీ వేతనంగా రూ.2.19 కోట్లు తీసుకున్నారు. ఇతర అలవెన్సులు, ప్రయోజనాల రూపంలో మరో రూ.27లక్షలు పొందారు. మొత్తంగా ఏడాదిలో రూ.2.46కోట్లు తీసుకోగా.. అంతకుముందు వేతనంతో పోలిస్తే 3శాతం ఎక్కువ అని తాజా నివేదిక వెల్లడించింది. మరో కంపెనీ అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ నుంచి రూ.6.8 కోట్లు జీతంగా పొందుతున్నట్లు తెలిసింది. కుటుంబ యాజమాన్యంలో పనిచేసే అన్ని పెద్ద సంస్థల అధినేతలతో పోలిస్తే అదానీ వార్షిక వేతనం తక్కువ కావడం గమనార్హం.

సహచర పారిశ్రామికవేత్తల కంటే..
దేశంలోనే అత్యంత సంపన్నుడైన ముకేశ్ అంబానీ వార్షిక వేతనం రూ.15కోట్లుగా ఉండేది. అయితే, కొవిడ్ తర్వాత తన వేతనాన్ని తీసుకోవడం లేదు. ఇక భారతీ ఎంటర్‌ప్రైజెస్ అధినేత సునీల్ మిత్తల్ (2022-23లో రూ.16.7కోట్లు), రాజీవ్ బజాజ్ (రూ.53.7కోట్లు), పవన్ ముంజాల్ (రూ.80 కోట్లు), ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ఎన్ సుబ్రమణ్యన్, ఇన్ఫోసిస్ సీఈవో సలీల్ పరేఖ్‌ల కంటే అదానీ వార్షిక వేతనం తక్కువ కావడం గమనార్హం. ఏఈఎల్ నుంచి అదానీ సోదరుడు రాజేశ్ మొత్తంగా రూ.8.37 కోట్లు పొందగా (రూ.4.71కోట్లు కమీషన్‌తో కలిపి).. ఆయన మేనల్లుడు ప్రణవ్ అదానీ రూ.6.46కోట్లు అందుకున్నట్లు తాజా నివేదిక వెల్లడించింది.
బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ జాబితా ప్రకారం.. అదానీ సంపద విలువ 106 బిలియన్ డాలర్లు. ఈ విషయంలో అంబానీతో పోటీపడుతున్న ఆయన ఒకానొక సమయంలో (2022లో) ఆసియాలోనే సంపన్న వ్యక్తిగానూ నిలిచారు. హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో ఆయన సంపద కొంతమేరకు తరిగిపోయింది. సుమారు 111 బిలియన్ డాలర్ల సంపదతో ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో 12వ స్థానంలో అంబానీ కొనసాగుతుండగా.. అదానీ మాత్రం 14వ స్థానంలో ఉన్నారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹5.15 | ₹ 5.17 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹66,350 (22 క్యారెట్లు) | ₹72,380 (24 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹66,950 (22 క్యారెట్లు) | ₹ 73,040 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 96,500



## 'వడ్డీ రహిత రుణ' పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### రాష్ట్రాలను కోరిన కేంద్ర ఆర్థిక మంత్రి

దిల్లీ:
వృద్ధికి ఊతమిచ్చే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు పన్ను ఆదాయాలను పంచడం, జీఎస్‌టీ పరిహార బకాయిలు చెల్లిం చడం, రుణ గ్రాంటుల ద్వారా రాష్ట్రాలకు కేంద్రం సహకారం అందిస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో శనివారం ఆమె ముందస్తు బడ్జెట్ సంప్రదింపులు జరిపారు. కొన్ని నిర్దేశిత సంస్కరణలను చేపట్టడం ద్వారా 50 ఏళ్ల పాటు కేంద్రం నుంచి వడ్డీ రహిత రుణం పొందేందుకు తీసుకొచ్చిన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రాష్ట్రాలను కోరారు. 'స్కీమ్ ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్'గా వ్యవహరించే ఈ పథకం కింద నిర్దేశించిన షరతులను సంతృప్తిపర్చడం ద్వారా రుణాలు పొందాలని సూచించారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకాన్ని చాలా రాష్ట్రాలు ప్రశంసించగా.. కొన్ని రాష్ట్రాలు ఈ పథకాన్ని మరింత మెరుగుపర్చేందుకు కొన్ని సూచనలు ఇచ్చాయి. ఈ సమావేశంలో పాల్గొన్న కొందరు ఆర్థిక మంత్రులు వార్షిక బడ్జెట్ 2024-25 ప్రతిపాదనల్లో చేర్చేందుకు కొన్ని విలువైన సలహాలనూ అందించారు.

## 2023-24లో రూ.1.56 లక్షల కోట్ల ఆస్తుల నగదీకరణ

దిల్లీ: జాతీయ నగదీకరణ కార్యక్రమం (ఎన్‌ఎంపీ) కింద 2023-24లో ప్రభుత్వం రూ.1.56 లక్షల కోట్ల ఆస్తులను నగదీకరించింది. వాస్తవానికి గత ఆర్థిక సంవత్సరంలో రూ.1.8 లక్షల కోట్ల ఆస్తులను నగదీకరించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకోగా, దాన్ని చేరుకోలేకపోయింది. 2021-22 నుంచి 2024-25 మధ్య నాలుగేళ్ల కాలంలో రూ.6 లక్షల కోట్ల ఆస్తుల్ని నగదీకరించాలని ప్రభుత్వం అంచనా వేసుకుంది. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో ఎన్‌ఎంపీ కింద రూ.2.5 లక్షల కోట్ల ఆస్తులను నగదీకరించాలని లక్ష్యం నిర్దేశించుకోగా, రూ.2.30 లక్షల కోట్ల ఆస్తుల్ని మాత్రమే విక్రయించింది. గత ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్యాన్ని చేరుకోలేదు.

**2023-24లో ఎన్‌ఎంపీ కింద విక్రయించిన ఆస్తులు**

| మంత్రిత్వ శాఖ | ఆస్తుల మొత్తం (రూ.కోట్లలో) |
|---|---|
| రోడ్డు రవాణా | 40,314 |
| బొగ్గు | 56,794 |
| విద్యుత్తు | 14,690 |
| గనులు | 4,090 |
| పెట్రోలియం | 9,587 |
| పట్టణ | 6,480 |
| షిప్పింగ్ | 7,627 |

## ప్రపంచ చమురు గిరాకీకి భారత్ దిక్సూచి : ఐఈఏ

దిల్లీ: ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు, వినియోగదారు అయిన భారత దేశం, ఈ దశాబ్దం రెండో భాగంలో ప్రపంచ చమురు గిరాకీకి చోదకంగా మారుతుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ) తెలిపింది.
2023 నుంచి 2030 నాటికి 1.3 మిలియన్ బ్యారెళ్ల రోజు వారీ వినియోగం పెరుగుతుందని అంచనా వేసింది. మన దేశ చమురు డిమాండ్ 2023లో రోజుకు 5.4 మి.బ్యారెళ్ల (బీపీడీ) నుంచి 2030 నాటికి 6.7 మి.బీపీడీకి పెరుగుతుందని పేర్కొంది. ఇది 3.2 శాతం లేదా 1.3 మి. బీపీడీ వృద్ధికి సమానం. ఈ దశాబ్దం ద్వితీయార్ధంలో భారత్ మొత్తం వృద్ధికి అత్యంత ముఖ్యమైన దోహదకారి అవుతుందని ఐఈఏ వెల్లడించింది. 2025-2030 మధ్య భారత్ చమురు గిరాకీ 9,00,000 బీపీడీలకు పెరగనుందని, చైనా 5,70,000 బీపీడీ కంటే ఇది ఎక్కువని తెలిపింది. ప్రపంచం మొత్తంగా చూస్తే 2029 నాటికి చమురు గిరాకీ గరిష్ఠానికి చేరుతుందని, అయితే వచ్చే ఏడాది మాత్రం మందగించే అవకాశం ఉందని ఐఈఏ తెలిపింది. మన దేశంలో చమురు గిరాకీ పెరగడానికి వేగంగా విస్తరిస్తున్న ఆర్థిక వ్యవస్థే కారణమని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వృద్ధిని సాధిస్తున్న దేశంగా వరుసగా మూడో ఏడాదీ నిలుస్తుందని అంచనా వేసింది. తయారీ, పారిశ్రామిక కార్యకలాపాలు బలంగా ఉన్నాయని, దేశీయ వినియోగదారు విపణి, కార్మిక శక్తి, జనాభా మద్దతు కలిసొస్తాయని వెల్లడించింది.
2030 నాటికి మన దేశంలో కార్లు 40 శాతం మేర పెరుగుతాయని ఐఈఏ అంచనా వేసింది. ఇక్కడ చమురు శుద్ధి చేసే సామర్థ్యం కూడా 5.8 మిలియన్ బీపీడీ (2023) నుంచి 6.8 మిలియన్ బీపీడీ (2030)కి చేరుతుందని తెలిపింది. దేశ దిగుమతి అవసరాలు సుమారు 1 మిలియన్ బీపీడీ మేర పెరుగుతాయని (4.6 మి.బీపీడీ నుంచి 5.6 మి.బీపీడీకు) అంచనా వేసింది.

## ఐఆర్‌సీటీసీ.. వ్యక్తిగత ఐడీతో ఇతరులకు టికెట్ బుక్ చేస్తే చిక్కులే!




ఐఆర్‌సీటీసీ ద్వారా ఆన్‌లైన్‌లో రైలు టికెట్ బుక్ చేసుకోవడంతోపాటు ఒక్కోసారి బంధువులు, స్నేహితులకూ సాయం చేస్తుంటారు. ఉద్దేశం మంచిదే అయినప్పటికీ..
ఈ తరహా విధానాన్ని రైల్వేశాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. వ్యక్తిగత ఐడీతో ఇతరులకు టికెట్ బుక్ చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. జైలుశిక్షతోపాటు భారీ జరిమానా పడుతుంది. ఇందుకు సంబంధించి బుకింగ్ నిబంధనల్లో స్పష్టంగా పేర్కొంది.
రైల్వే చట్టం సెక్షన్ 143 ప్రకారం.. కేవలం అధికారిక గుర్తింపు పొందిన ఏజెంట్లు మాత్రమే థర్డ్ పార్టీ బుకింగ్ వీలుంటుంది. అంటే వీరు మాత్రమే ఇతరులకు బుకింగ్ చేయగలరు. దీన్ని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. మూడేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ.10వేల జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంది. నిబంధనల ప్రకారం వ్యక్తిగత ఐడీతో కేవలం రక్త సంబంధీకులకు మాత్రమే టికెట్ బుక్ చేయొచ్చు. ఆధార్‌తో లింకు చేసుకున్న యూజర్ నెలకు 24టికెట్లు బుక్ చేసుకోవచ్చు. అది లేకుండా చేస్తే 12టికెట్ల వరకు పరిమితం ఉంటుంది. ఇది కూడా యూజర్‌తోపాటు అతడి కుటుంబీకులకే. వీరు కాకుండా స్నేహితులు, ఇతరులకు టికెట్ బుక్ చేస్తే నిబంధనలు అతిక్రమించినట్లే. టికెట్ రిజర్వేషన్ వ్యవస్థలో దుర్వినియోగాన్ని కట్టడి చేయడంతోపాటు పారదర్శకత కోసమే ఈ నిబంధన రైల్వేశాఖ ఈ నిబంధన తీసుకువచ్చింది.

## ఈ ఆర్థిక సంవత్సరంలో 400 కొత్త శాఖలు: ఎస్‌బీఐ




దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశంలో 400 కొత్త శాఖలను ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ దినేశ్ ఖారా వెల్లడించారు.గత సంవత్సరం 137 కొత్త శాఖలు తెరిచినట్లు తెలిపారు. వీటిలో 59 గ్రామీణ బ్రాంచీలు ఉన్నట్లు వెల్లడించారు.డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న తరుణంలో కొత్త శాఖల ఏర్పాటు అవసరమేంటని కొందరు ప్రశ్నిస్తున్నట్లు ఖారా తెలిపారు. బ్యాంకింగ్‌లో కొత్త విభాగాలు పుట్టుకొస్తున్న నేపథ్యంలో ఇప్పటికీ బ్రాంచీలు అవసరమని ఆయన వివరించారు. సూచనాత్మక, సంపద సృష్టి సంబంధిత సేవలను కేవలం బ్రాంచీల ద్వారానే అందించగలమని తెలిపారు. ఈ నేపథ్యంలో అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించి కొత్త వాటిని ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. 2024 మార్చి నాటికి ఎస్‌బీఐకి (%ాదీ×%) 22,542 బ్రాంచీలు ఉన్నాయి.అనుబంధ సంస్థల కార్యకలాపాలను మరింత పెంచడం ద్వారా వాటి విలువ ఎగబాకుతుందని ఖారా వెల్లడించారు. తద్వారా ఎస్‌బీఐ (%ాదీ×%) లాభాలూ మెరుగుపడతాయన్నారు. ఆ తర్వాతే వాటి నగదీకరణపై ఆలోచిస్తామని వివరించారు. క్యాపిటల్ మార్కెట్ల ద్వారా దాని నగదీకరణను చేపడతామని తెలిపారు. ఎస్‌బీఐ జనరల్, ఎస్‌బీఐ పేమెంట్ సర్వీసెస్ విషయంలో ఆ మార్గాన్ని అనుసరించే యోచనలో ఉన్నట్లు పేర్కొన్నారు.

## సరఫరాదార్ల ఉమ్మడి గిడ్డంగులకూ 'కో వర్కింగ్ స్పేస్' విధానం!

### అమలుకు జీఎస్‌టీ అధికారుల కసరత్తు



దిల్లీ: జీఎస్‌టీ రిజిస్ట్రేషన్, పన్నులకు సంబంధించి తలెత్తుతున్న సమస్యల పరిష్కార నిమిత్తం ఇ-కామర్స్ సంస్థల సరఫరాదార్లు వాడుతున్న ఉమ్మడి గిడ్డంగులకు 'ఉమ్మడి పనిప్రదేశం లేదా కోవర్కింగ్ స్పేస్' తరహా విధానం అమలుకు జీఎస్‌టీ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.
వినియోగదార్లకు అందించే వస్తువులను నిల్వ చేసేందుకు ఇ-కామర్స్ సంస్థల సరఫరా సంస్థలు పలు చోట్ల ఒకటే గిడ్డంగిని కలిపి వాడుకుంటున్నాయి. ఇలా వాడుకునేందుకు జీఎస్‌టీ చట్టంలోనూ వీలు కల్పించారు. ఇందుకోసం సరఫరాదార్లు తమ జీఎస్‌టీ రిజిస్ట్రేషన్‌లో ఈ గిడ్డంగిని అదనపు వ్యాపార ప్రదేశంగా చూపించాల్సి ఉంటుంది. అయితే ఒకటే గిడ్డంగి పలు సరఫరా సంస్థల జీఎస్‌టీ రిజిస్ట్రేషన్‌లో 'అదనపు వ్యాపార ప్రదేశం'గా నమోదు కావడంతో, భౌగోళిక ప్రాంత ధ్రువీకరణలో (జియో ట్యాగ్డ్) అన్నింటికీ ఒకటే చిరునామా కనిపిస్తోంది.
పలువురు పన్ను చెల్లింపుదార్లది ఒకటే ప్రాంతం అనే సంకేతాన్ని ఇది పంపుతోందని, మోసపూరిత జీఎస్‌టీ రిజిస్ట్రేషన్‌లకూ ఇది దారి తీసే అవకాశం ఉందన్నది ప్రభుత్వ ఆలోచన. ఆ గిడ్డంగిని వాడుకుంటున్న సరఫరాదార్లలో, ఒక్కరు జీఎస్‌టీ చెల్లింపులో విఫలమైతే.. మిగతా సరఫరాదార్లను జవాబుదారీ చేయలేకపోవడం ఇందులో మరో సమస్య. ఇలాంటి జీఎస్‌టీ ఎగవేతలను ఆ గిడ్డంగిని నిర్వహిస్తున్న ఇ-కామర్స్ సంస్థకు వర్తింపచేస్తే..
ఆ సంస్థ వ్యాపారంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇ-కామర్స్ సంస్థలు నిర్వహించే గిడ్డంగుల రిజిస్ట్రేషన్ అంశంపై ఈ నెల ప్రారంభంలో జరిగిన కేంద్ర, రాష్ట్రాల జీఎస్‌టీ అధికారుల సమావేశంలో చర్చించారు. 'ప్రస్తుతం ఈ అంశం చర్చల దశలోనే ఉంది. ఇ-కామర్స్ సంస్థల గిడ్డంగులకు ఉమ్మడి పనిప్రాంతం విధానాన్ని వర్తింపచేయాలా అనే అంశంపై న్యాయ కమిటీ ముందు చర్చించాక, వివరాలను జీఎస్‌టీ మండలికి సమర్పించినట్లు' ఒక అధికారి తెలిపారు. జీఎస్‌టీ మండలి నేతృత్వంలోని న్యాయ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల పన్నుల అధికారులు ఉంటారు.

జనంసాక్షి
జాతీయం అంతర్జాతీయం




## కెనరా బ్యాంక్ సోషల్ మీడియా ఖాతా హ్యాక్!

వరుస సోషల్‌మీడియా ఖాతాల హ్యాక్‌లు కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవలె యాక్సిస్ బ్యాంక్ అధికారిక 'ఎక్స్' అకౌంట్ హ్యాక్ మరువకముందే మరో బ్యాంక్ ఖాతాపై సైబర్ దాడి జరిగింది.తాజాగా కెనరా బ్యాంక్ సోషల్ మీడియా ఖాతా హ్యాక్ అయింది. అధికారిక అకౌంట్ జులై22న హ్యాక్‌కు గురైంది. ఒక్క సారిగా హ్యాండిల్ యూజర్‌నేమ్ మారిపోవడంతో వినియోగదారులు, అధికారులు ఆందోళనకు గురయ్యారు. అయితే దీనిపై బ్యాంక్ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కొద్ది రోజుల క్రితమే యాక్సిస్ బ్యాంక్‌పై కూడా ఇలాంటి సైబర్ దాడి జరిగింది. సంబంధిత ఎక్స్ హ్యాండిల్‌లో క్రిప్టోకరెన్సీకి సంబంధించిన పోస్టులు ప్రత్యక్షమవ్వడంతో అకౌంట్ హ్యాక్ అయిందని అధికారులు గుర్తించారు. దీంతో వెంటనే అప్రమత్తమైన బ్యాంక్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది.

## హోటళ్లు, పర్యాటక ప్రాంతాల్లో డిజియాత్ర!

దిల్లీ: విమానాశ్రయాల్లో సులభంగా చెకిన్ అయ్యేందుకు తీసుకొచ్చిన 'డిజియాత్ర'కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ప్రస్తుతం దేశీయ విమానాల్లో చెకిన్ కోసం ఈ ముఖ గుర్తింపు విధానాన్ని ప్రయాణికులు ఎక్కువగా వినియోగిస్తున్నారు.ఇకపై ఈ విధానాన్ని రైల్వేలు, హోటళ్లు, పర్యాటక ప్రాంతాలు, ఇతర ప్రదేశాల్లో తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు డిజియాత్ర ఫౌండేషన్ సీఈఓ సురేశ్ ఖడక్‌భావి వెల్లడించారు. ఇప్పటికే ఒక నమూనా విధానాన్ని సిద్ధం చేశామని, కేంద్ర పర్యాటక శాఖ, రైల్వే శాఖతో పాటు పలు ప్రభుత్వ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రయాణాలు చేసే వారికి డిజియాత్ర సేవల విస్తరణ ఉపయోగపడుతుందని అన్నారు. పర్యాటకులకు కొత్త వ్యవస్థతో మెరుగైన ప్రయాణ అనుభూతి లభిస్తుందని భరోసా ఇచ్చారు. ఉదాహరణకు హోటళ్లలో చెకిన్ కోసం పర్యాటకులు పాస్‌పోర్ట్‌లను చూపించాల్సిన అవసరం వస్తోందని, పోలీస్ స్టేషన్‌ల్లో ధ్రువీకరణా డిజియాత్రతో సులభతరం అవుతుందని వివరించారు.ఎవరికి ప్రయోజనం అంటే..: మన దేశానికి వచ్చే విదేశీ పర్యాటకులకు అనుమతుల ప్రక్రియ కొంచెం క్లిష్టతరంగా ఉంది. పాకిస్తాన్ పర్యాటకులు తమ ప్రయాణ వివరాలతో పాటు బస చేసే ప్రదేశాలకు సంబంధించిన వివరాలను సమీప పోలీస్ స్టేషన్‌లో 24 గంటల్లోపు తెలియజేయాల్సి ఉంటుంది. 180 రోజులకు పైగా వీసా గడువు కలిగిన విదేశీ పర్యాటకులూ ఫారిన్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ)లో నమోదు చేసుకోవాల్సి వస్తోంది. వీరికి డిజియాత్ర దోహదపడుతుందని ఖడక్‌భావి అంటున్నారు.హోటళ్లు, ఇతర పబ్లిక్ ప్రాంతాల్లో డిజియాత్ర వినియోగం వల్ల డేటా దుర్వినియోగం ఉండదని ఖడక్‌భావి చెబుతున్నారు. ప్రయాణికులు/పర్యాటకులు ఇచ్చే గుర్తింపు ఫోటోకాపీలు, స్క్రీన్‌షాట్‌లు ఎక్కువగా చౌర్యానికి గురవుతున్నాయి. డిజియాత్ర ఐడీతో వీటికి అడ్డుకట్ట వేయొచ్చు.డిజియాత్ర సేవలు ఇలా..: ప్రస్తుతం దేశవ్యాప్తంగా 14 విమానాశ్రయాల్లో డిజియాత్ర సేవలు లభిస్తున్నాయి. 2022 డిసెంబరులో ఈ సేవలను తీసుకువచ్చారు. ముఖ గుర్తింపు టెక్నాలజీ (ఎఫ్ఆర్‌టీ) ద్వారా పనిచేసే డిజియాత్రతో విమానాశ్రయాల్లో పలు చెక్ పాయింట్ల వద్ద ప్రయాణికులు సులభంగా ముందుకు వెళ్లొచ్చు. ప్రస్తుతం డిజియాత్రకు దాదాపు 50 లక్షల మంది వినియోగదారులు ఉన్నారు. డిజియాత్రలో ప్రయాణికులు ఇచ్చే డేటా ఎన్‌క్రిప్టెడ్ రూపంలో నిల్వ అవుతుంది. ఈ సేవలను పొందాలంటే




ప్రయాణికులు ఆధార్ ధ్రువీకరణ, స్వీయ చిత్రం ద్వారా డిజియాత్ర యాప్‌పై వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అనంతరం బోర్డింగ్ పాస్‌ను స్కాన్ చేసి, వివరాలను విమానాశ్రయంలో ఇవ్వాలి. విమానాశ్రయం ఇ-గేట్ వద్ద బార్‌కోడ్ కలిగిన బోర్డింగ్ పాస్, ముఖగుర్తింపు వ్యవస్థ సాయంతో ప్రయాణికుల గుర్తింపు, ప్రయాణ పత్రాలను ధ్రువీకరిస్తారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఇ-గేట్ ద్వారా విమానాశ్రయంలోకి ప్రవేశించవచ్చు. భద్రతా, విమానం ఎక్కేందుకు సాధారణ నియమావళి ఉంటుంది. 2024 చివరకు మరో 15 విమానాశ్రయాల్లో డిజియాత్ర సేవలు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
24.06.2024


# అసలైనహీరో శ్యాంప్రసాద్ ముఖర్జీ

- దేశం కోసం కార్యకర్తలకు తుపాకులిచ్చి పాకిస్తాన్‌పై యుద్ధానికి పంపిన వీరుడు
- పార్టీ కంటే దేశమే ఫస్ట్ అని నిరూపించిన మహనీయుడు
- 370 ఆర్టికల్ కోసం బలిదానం చేసిన మహానేత
- భారత్ కు అణ్వస్త్రాలుండాలని ప్రతిపాదించిన దూరదృష్టి గల నేత
- కేంద్రమంత్రి బండి ఘననివాళి



**కరీంనగర్ బ్యూరో, జూన్ 23 (జనంసాక్షి) :** భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. పాకస్తాన్, బంగ్లాదేశ్ యుద్ధాల సమయంలో జన సంఘ్ కార్యకర్తలకు తుపాకీలిచ్చి సైనికులతోపాటు భారతదేశం పక్షాన యుద్దానికి పంపి పార్టీ కంటే దేశం ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ అని పేర్కొన్నారు. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనేనని తెలిపారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఈరోజు కరీంనగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అంతకుముందు మహాశక్తి అమ్మవారి ఆలయంలో సంజయ్ తన మాతృమూర్తి శకుంతల సమక్షంలో మొక్క నాటించారు. అనంతరం శ్యామా ప్రసాద్ ముఖర్జీ దేశానికి చేసిన సేవలను, త్యాగాన్ని స్మరిస్తూ ప్రకటన విడుదల చేశారు. కాశ్మీర్ వెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పర్మిట్ కార్డు తప్పనిసరి చేస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా' అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆలోచనలను, ఆశయాలను, ఆకాంక్షలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని ముఖర్జీ ఆకాంక్షలకు అనుగుణంగా వాజ్ పేయి ప్రభుత్వం అణ్వాయుధాలను సమకూరిస్తే 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలను నరేంద్రమోదీ నెరవేర్చారు. దేశ విభజన సమయంలో అనుకోని పరిస్థితుల్లో మాతృభూమికి తిరిగి వస్తే పౌరసత్వ సవరణ బిల్లును తీసుకొచ్చిన ప్రభుత్వం నరేంద్రమోదీదే, శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాల మేరకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గంగాడికృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, గుగ్గిళ్లపు రమేష్, మేకల ప్రభాకర్ యాదవ్, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, ఇ.నుకొండ నాగేశ్వరరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పుప్పాల రఘు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , కార్పొరేటర్లు కోలగని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, బండ సుమా రమణారెడ్డి, రాపర్తి ప్రసాద్, పవన్ , ఎన్నం ప్రకాష్, గజేరమేష్, బల్బీర్ సింగ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు నిల్.. పన్నులు ఫుల్




జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలంలో బల వంతపూర్ గ్రామంలోని గ్రంథాలయంలో చదువుకోవడానికి పుస్తకాలు లేకుండానే గ్రామ అభివృద్ధి పేరిట పన్ను వసూలు చేస్తున్నారు. విద్యార్థుల బందాగా రాలు గ్రంథాలయాలు అని, ప్రతి ఒక్కరూ విజ్ఞానం వికాసం కొరకై పుస్తక పఠనం చేయాలి. సం బంధిత జిల్లా ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ చూపి పుస్తక పఠనం మందిరం నందు పుస్తకాలు ఏర్పాటు చేయాలని డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా ఉండేలా దిద్దుబాటు చర్యలు చేపట్టాలని బలవంతపూర్ గ్రామస్తులు కోరారు.

జగిత్యాల క్రైమ్ (జనంసాక్షి):

## సన్మానం

**కమాన్‌పూర్, (జనంసాక్షి) :** గోదావరిఖనికి చెందిన బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భూస ప్రదీప్ ద్వారా సేవా మిత్ర అవార్డు అందుకున్న పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ (లల్లు) ను కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎస్ఎస్ అన్వర్, గడప కృష్ణమూర్తి తదితరులు శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ప్రజలకు ఇంక సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక





- వీఐపీలకు బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయాలి
- రాజన్న కోడెల సంరక్షణకు ఏర్పాట్లు చేయాలి
- పట్టణ అభివృద్ధి, రోడ్ల విస్తరణ పనులు త్వరగా మొదలు పెట్టాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కలెక్టర్‌సందీప్ కుమార్ ఝా సమీక్ష

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ రాజన్న ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం,పట్టణ అభివృద్ధి పనులపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ విప్,కలెక్టర్ స్వామివారి దర్శనానికి ఆలయంలోకి వెళ్లగానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారిద్దరూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్, కలెక్టర్ కు వేదోక్త ఆశీర్వచనము చేయగ ఆలయ అధికారులు స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలను అందజేశారు. అనంతరం చైర్మన్ ఛాంబర్లో ప్రభుత్వ విప్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో సమీక్షించిన పనులను త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తులకు బ్రేక్ దర్శనం ఏర్పాట్లను మొదలుపెట్టాలని దీని కోసం పనులు పూర్తి చేయాలని విప్ సూచించారు. వేములవాడ రాజన్నకు ఎంతో ప్రీతి పాత్రమైన కోడె మొక్కులో కీలకమైన గోవుల సంరక్షణకు ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని విప్ ఆదేశించారు. వందలాది గోవులను సంరక్షచేలా ఆధునిక పద్ధతుల్లో షెడ్లు నిర్మించాలన్నారు. గోశాల మొత్తం ఫ్లోరింగ్ సీసీ చేయించాలని, గోవులకు దాన, పచ్చిగడ్డి పెట్టాలన్నారు. స్వామి వారి దర్శనానికి భక్తుల తాకిడి పెరుగుతున్న క్రమంలో భక్తుల సౌకర్యార్థం నూతన వసతి గృహాల నిర్మించాలని ఆదేశించారు. గుడి చెరువులో 100 గదుల నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ సమీపంలో గదుల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించి అందుకు స్థల పరిశీలన చేశారు. పోచమ్మ ఆలయ నిర్మాణం పనుల్లో వేగం పెంచాలని అధికారులు ఆదేశించారు. ఆలయ గుడి చెరువు అభివృద్ధి పనులు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. ఆలయ చెరువు ఆవరణలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో బండ్ పార్క్ లో కొనసాగుతున్న నిర్మాణాలను విప్, కలెక్టర్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పార్క్, ఇతర నిర్మాణ పనులను మ్యాప్ లు పరిశీలించి,క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించాలన్నారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నటరాజు విగ్రహం ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయని అధికారులు తెలిపారు. వేములవాడలోని రెండో బై పాస్ రోడ్డు లో రూ. 70 లక్షలతో 60 స్టాల్స్ నిర్మించనున్నమని విప్ తెలిపారు. కూరగాయల అమ్ముకునే వారికి అనువుగా ఉండేలా ఈ పనులు చేపడుతున్నామన్నారు. పట్టణ ప్రజలతో పాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా మూలవాగు బ్రిడ్జి నుండి గుడి వరకు మొదటి దశలో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలన్నారు. రోడ్డు విస్తరణతో పాటు మూలవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ గుడి చెరువు, మూలవాగు లోనికి పట్టణంలోని మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని విప్ సూచించారు. చెక్కపల్లి క్రాస్ రోడ్, రెండో బైపాస్ రోడ్డులోని పార్క్ వద్ద మూలవాగులో కలుస్తున్న మురుగు నీటిని విప్, కలెక్టర్, అధికారులు పరిశీలించారు. పిల్ల కలువల ద్వారా గుడి చెరువులో మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని, ఎస్ టీ పీ ప్లాంట్ నిర్మించి, నీటిని శుద్ధి చేసి వదలాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాలను కలెక్టర్ తో కలిసి ప్రభుత్వ విప్ పరిశీలించారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఈఓ రామకృష్ణ, ఆలయ ఈఈ రాజేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్ మహేష్ కుమారు మున్సిపల్ ఏఈ నరసింహస్వామి పాల్గొన్నారు.

# హామీలన్నీ నెరవేరుస్తా..

### అభివృద్ధి పనులు మొదలుపెట్టాం:ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



**గోదావరిఖని, జూన్ 23, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తోందని.. ఈ ఆరు నెలల కాలంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామన్నారు. అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయ్యాయన్నారు. కుశించుకపోతున్న పారిశ్రామిక ప్రాంతాన్ని లేపే ప్రయత్నం చేస్తున్నామని మక్కాన్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో డబ్బులు వచ్చాయని ప్రజలను మభ్యపెట్టారన్నారు. ఇదంతా అభూతకల్పన అని పేర్కొన్నారు. ఇకపోతే లక్ష్మీనగర్‌కు నాలుగు డివిజన్లు కలిసి ఉన్నాయన్నారు. లక్ష్మీనగర్‌లో అభివృద్ధి పనులకు రూ. 30కోట్ల టెండర్లు పూర్తయ్యాయన్నారు. పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. రూ. 20 కోట్లతో ఇంటర్నల్ రోడ్లు పూర్తి కానున్నాయన్నారు. ఈ టెండర్ కూడా పూర్తయ్యిందన్నారు. గోదావరిఖని మెయిన్ రోడ్లకు రూ. 10కోట్ల టెండర్ పూర్తయ్యిందన్నారు. రూ. 5కోట్లతో మంచినీటికి టెండర్ పూర్తయ్యిందని మక్కాన్‌సింగ్ తెలిపారు. ఫ్రూట్ మర్చంట్‌కు రూ. 2కోట్ల టెండర్ పిలిచామన్నారు. సింగరేణి సంస్థ రూ. 4కోట్లు ఇవ్వాల్సి ఉందని, అవి త్వరలోనే వస్తాయని పేర్కొన్నారు. మహిళా సంఘ భవనానికి రూ. 2కోట్ల కేటాయించామని, స్లాటర్‌హౌస్‌ను మల్యాలపల్లికి మార్చమని రూ. 3 కోట్లు కేటాయించామన్నారు. రూ. 10కోట్లు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ కోసం టెండర్ పిలిచామన్నారు. ఇవే కాకుండా సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి శ్రీదర్‌బాబు సహకారంతో మరిన్ని నిధులు తీసుకరావడానికి ప్రయత్నం చేస్తామని మక్కాన్‌సింగ్ తెలిపారు. సింగరేణి సంస్థ నుంచి యేటా రూ. 50కోట్లు ఇవ్వాలని అడిగామని, ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధులతో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని మక్కాన్‌సింగ్ కోరారు. అంతేకాకుండా ఎలక్షన్ ముందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీ మేరకు మూడు, నాలుగు నెలల్లో ఆసుపత్రి అత్యద్భుతంగా పూర్తవుతుందన్నారు. అదే విధంగా సింగరేణి కార్మికులకు మంచినీటి కోసం రూ. 22కోట్లతో ఫిల్టర్‌బెడ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఎస్టీపీల నిర్మాణం జరుగుతుందన్నారు. అదే విధంగా చెత్తవేయడానికి డంప్‌యార్డ్‌ను ఓసీపీ-4 ప్రాంతంలో ఏర్పాటు చేశామన్నారు. రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి పనులు ప్రారంభమవుతాయని మక్కాన్‌సింగ్ తెలిపారు. భవిష్యత్‌లో రామగుండం అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకరావడానికి ప్రయత్నం చేస్తామని మక్కాన్‌సింగ్ పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## గ్రామ దేవుళ్లకు మొక్కులు..

**ఇబ్రహీంపట్నంజూన్23(జనంసాక్షి)** ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో గ్రామ దేవతలైన మైసమ్మ , పోచమ్మ మారెమ్మలకు గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు డప్పు చప్పులతో బయలుదేరి దేవుళ్లకు నైవేద్యం సమర్పించారు. కాగా గంగపుత్రల వలగౌడుగు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ సాన గంగారెడ్డి, గూడూరి గంగాధర్, గన్నారపు రామస్వామి, దేశెట్టి నడిపి గంగరాజన్న , నీరటి రతన్, తెడ్డు రాజారెడ్డి , నృవనంది స్వామి , కల్లెడ నారాయణ తదితర విడిసి సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు మబ్బు శ్రీనివాస్, టీం ఆధ్వర్యంలో శ్రీపాద ఫైనల్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ముఖ్యఅతిథిగా మంథని సీఐ వెంకటేశ్వర్లు, మున్సిపల్‌చైర్‌పర్సన్ రమా సురేష్ రెడ్డి, ఎస్సై రాణి పాల్గొని క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శంకర్, మంథని మండల్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్, మాజీ సర్పంచ్ ఓదెల్, నాయకులు రామ్మూర్తి, సమ్మయ్య, లింగయ్య, రాజశేఖర్, కార్తీక్, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ప్రెస్‌క్లబ్ సభ్యుల పరామర్శ



**రామడుగు (జనంసాక్షి):** ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి గత కొద్దిరోజుల క్రితం మరణించగా ఆదివారం రామడుగు ప్రెస్‌క్లబ్ సభ్యులు అల్వాల్ ఆయన నివాసంలో కలిసి పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రామస్వామి , ప్రధాన కార్యదర్శి వెంకటేష్ గౌడ్ ,ముఖ్య సలహాదారు తిరుపతి గౌడ్ , రహమత్‌అలీ, కార్యవర్గ సభ్యుడు రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**జగిత్యాల్ బ్యూరో (జనంసాక్షి)** భీమారం గ్రామ శివారులో గల మామిడితోటలో పేకాటస్థావరం పై సీసీఎస్ పోలీసులు దాడి చేసి 7 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నగదు, మొబైల్స్ , ఒక బైక్, కార్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని .. సిసిఎస్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపారు అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సై శ్యామ్ రాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



# రుణమాఫీ నిర్ణయంపై సంబరాలు

### అభినందిస్తున్న రైతులు హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుచున్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని , కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అభినందిస్తున్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో తీగలగుట్టపల్లిలోని బస్ స్టాప్ వద్ద రైతులకు సీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడానికి మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పట్ల రైతులు ఎంతో సంతోషిస్తున్నారని ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలను ఎంత భారమైన నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇరవై అయిదువేల రూపాయలు మాఫీ చేయడానికి అయిదు సంవత్సరాలు పట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని ఛాలెంజ్ చేసిన మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా పత్రం సిద్ధం చేసుకోవాలని నరేందర్ రెడ్డి అన్నారు. ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు మాఫీ చేయడం పట్ల రైతుల ముఖంలో ఆనందం వెల్లివిరుస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మెతుకు కాంతయ్య, మాజీ సర్పంచ్ జంగపల్లి మల్లయ్య, పెంచాల లక్ష్మణ్ రావు, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, హసీన, దండి రవీందర్, చింతపండు కనుకయ్య, కొమ్మ సతీష్, హజార్, కారోబార్ మల్లయ్య, చంద్రయ్య యాదవ్, కొనగాని అనిల్, షబానా మహమ్మద్, జ్యోతి రెడ్డి, ముల్కల కవిత, తిరుమల, పెద్దిగారి తిరుపతి, జిలుకర రమేష్ ,మాసుం ఖాన్, కీర్తి కుమార్, పాంద్రాల లింగమూర్తి, బషీర్, ఖలీల్, గాలి అనిల్ కుమార్, రాజ్ కుమార్, ఇమ్రాన్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సంబరాలు

**మంథని(జనంసాక్షి)** రైతు రుణమాఫీ పై ముఖ్యమంత్రి మంత్రి శ్రీధర్ బాబు మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం చేసి ప్రకటించడంతో మంథని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, రైతులు బాణాసంచా కాల్చి, స్వీట్స్ పంపిణీ చేసి రైతులు సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అత్తాం సదానందం, కిసాన్ సెల్ టౌన్ అధ్యక్షులు నరేంద్ల ఓదెలు, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నూకల బానయ్య, జిల్లా కార్యదర్శి జనగమ నరసింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న, లింగయ్య, ప్రచార కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఎంపీపీ శంకర్, పాక్స్ చైర్మన్ శ్రీనివాస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి రమేష్ బాబు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ రెడ్డి, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు సత్యం, బీసీ సెల్ డివిజన్ అధ్యక్షులు కిషన్ జి,బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ ఆర్ల నారాయణ, నాయకులు రంజిత్ కుమార్, తొకల మల్లేష్, పాపా రావు,చంద్రు విజయ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నితీష్, కుమార్, సతీష్, మల్లయ్య, శ్రీనివాస్, లింగయ్య, రవి, రమేష్,సమ్మయ్య, పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘ భవనానికి శంఖుస్థాపన



**జగిత్యాల బ్యూరో (జనంసాక్షి):** జిల్లా మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వసంత – సురేష్ ఆదివారం శంఖుస్థాపన చేశారు. జిల్లా అధ్యక్షులు ఓడ్నాల రాజశేఖర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. జడ్పీ నుండి డిఎంఎఫ్.టి నిధుల ద్వారా రూ. 50 లక్షలు జిల్లా ము న్నూరు కాపు సంఘం భవన నిర్మాణానికి కేటాయించడం పట్ల జిల్లా మున్నూరు కాపులు అంతా జడ్పీ చైర్ పర్సన్ ను ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, సురేష్, శ్రీరా ములు, గోవిందుల రాజన్న, హరి అశోక్ కుమార్, అశోక్, భీమన్న. శేఖర్, నర్సయ్య, గంగారెడ్డి, జలపతి, రాజిరెడ్డి, విజయ్, మధు సుదన్, వజ్రక్క, లక్ష్మినారాయణ, అయ్యేరీ సుధాకర్, లైషెట్టి నారా యణ, దావా శేఖర్, అత్తినేని గంగారెడ్డి, లైషెట్ట్ వెంకట్, జంగిలి చంద్రమౌళి, పల్లికొండ మహేష్, తేలు రాజు, నత్తి రాజ్ కుమార్, కోల శ్రీనివాస్, గాండ్ల స్వామి, ఆరే మల్లేష్, పోచంపేట్ నరేష్, చిట్ల అంజన్న, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ హ్యాండ్బాల్ దినోత్సవం

**రామడుగు(జనంసాక్షి):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేకుర్తి లోని లయోలా విద్యాసంస్థల గ్రౌండ్ ఆవరణలో ప్రపంచ హ్యాండ్బాల్ దినోత్సవం ప్రపంచ ఒలంపిక్ దినోత్సవం పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ కేక్ కట్ చేసి క్రీడాకారులకు స్వీట్ల పంపిణీ చేశారు క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో పాల్గొనాలని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సలహాలు సూచనలు ఇచ్చారు. హ్యాండ్బాల్ క్రీడకు అధ్యక్షుడైన వీర్ల వెంకటేశ్వరరావు భవిష్యత్తులో క్రీడాభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. సంయుక్త కార్యదర్శి నమిల కొండ ప్రభాకర్ గారు హ్యాండ్బాల్ కోచ్ మూల వెంకటేష్, నాగుల శ్రీనివాస్, శ్రీకాంత్ (చిచ్చా) విజయ్, శివాజీ రాజు సాయికృష్ణ సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్, మల్లేష్, లక్ష్మిరాజాం దిలీప్, తిరుమలేష్ సూర్య తేజ, రమేష్ పాల్గొన్నారు

## లోటు బడ్జెట్‌లోనూ హామీల అమలు

ఇచ్చారు. ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. రూ.వేల కోట్లు దోచుకుని గత ప్రభుత్వం కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును కట్టిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి ఎద్దేవా చేశారు. ఎన్‌హెచ్ 65పై అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్న 17 బ్లాక్‌స్పాట్‌లను గుర్తించామని తెలిపారు. వీటి వద్ద తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిట్యాల వద్ద రూ. 40 కోట్ల వ్యయంతో ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టామని వివరించారు. మరోవైపు చౌటుప్పల్ వద్ద రూ. 140 కోట్ల వ్యయంతో మరో ఫ్లై ఓవర్ నిర్మించనున్నట్లు వెల్లడించారు. డిసెంబర్‌లోపు ఎన్‌హెచ్ 65 ఆరు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రూ. 30 వేల కోట్లతో రీజినల్ రింగ్ రోడ్డు పూర్తి చేస్తామన్నారు. తనకు నల్గొండ, నకిరేకల్ రెండు రెండు కళ్లలాంటివని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును రానున్న మూడేళ్లలో పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయిందని విమర్శించారు. ఈ విధంగా చేస్తూ మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందని ఆవేదన చెందారు. లోటు బడ్జెట్‌లో ఉన్నా, ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు.


# భూమికి దగ్గరగా గ్రహశకలం

### 2038లో ఘటన సంభవించనున్నట్లు ప్రకటించిన నాసా
### భూమిని ఢీకొనే అవకాశం 72శాతం ఉన్నట్లుగా వెల్లడి

**న్యూయార్క్(జనంసాక్షి):** అమెరికా అంతరిక్ష సంస్థ నాసా తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. ఇందులో 2038 జూలై 12న ఓ ప్రమాదకరమైన గ్రహశకలం భూమికి సమీపంలో వచ్చే అవకాశం ఉండడంతో పాటు ఢీకొట్టే ప్రమాదం ఉందని పేర్కొంది. దీనికి ఇంకా 14 సంవత్సరాల సమయం ఉందని తెలిపింది. ఒక వేళ గ్రహశకలం దగ్గరకు వస్తే ఎలాంటి ప్రమాద నివారణచర్యలు తీసుకోవాలన్న అంశంపై నాసా సమావేశం జరిపింది. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఐదవ ద్వైవార్షిక ప్లానెటరీ డిఫెన్స్ ఇంటర్ ఏజెన్సీ టాబ్లెట్‌టాప్ పరిశోధనలను ఏప్రిల్‌లో నిర్వహించింది. జూన్ 20న మేరీల్యాండ్‌లోని లారెల్‌లోని జాన్స్ హాప్‌కిన్స్ అప్లైడ్ ఫిజిక్స్ లాబొరేటరీ లో చేసిన ఈ పరిశోధనల్లో 2038లో ఓ గ్రహశకలం భూమిని ఢీకొనే అవకాశం 72శాతం ఉన్నట్లుగా కనుగొన్నామని పేర్కొంది. ఈ పరిశోధనలో నాసాతో పాటుగా అమెరికా ప్రభుత్వ ఏజెన్సీలు, నాసాకు సహకారం అందిస్తున్న పలువురు ప్రతినిధులు పాల్గొన్నారని సంస్థ పేర్కొంది. వాషింగ్టన్‌లోని నాసా ప్లానెటరీ డిఫెన్స్ అధికారులు ఎమెరిటస్, లిండ్లీ జాన్సన్ మాట్లాడుతూ ఈ పరిశోధనల ద్వారా ఇంత వరకు కనుగొనని ఓ గ్రహశకలాన్ని, భవిష్యత్తులో మనం ఎదుర్కోబోయే సవాళ్లను తెలుసుకున్నట్టు తెలిపారు. కొన్ని ఏళ్ల అనంతరం ఒక పెద్ద గ్రహశకలం భూమిని ఢీకొనే ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని మనం ఇప్పుడే తెలుసుకోగలిగే సాంకేతికత మనకు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. గ్రహశకలం పరిమాణం, దాని మార్గాన్ని కనుగొనడానికి మరికొన్ని పరిశోధనలు చేయాల్సి ఉంటుందని నాసా తెలిపింది. కొన్ని ఏళ్ల అనంతరం ఒక పెద్ద గ్రహశకలం భూమిని ఢీకొనే ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని మనం ఇప్పుడే తెలుసుకోగలిగే సాంకేతికత మనకు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. గ్రహశకలం పరిమాణం, దాని మార్గాన్ని కనుగొనడానికి మరికొన్ని పరిశోధనలు చేయాల్సి ఉంటుందని నాసా తెలిపింది. ఒక కైనెటిక్ ఇంపాక్టర్ గ్రహశకలం మార్గాన్ని మార్చగలదని డార్ట్ ధృవీకరించిందని దీనికోసం ఎన్ఈఓ సర్వేయర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లుగా సంస్థ వెల్లడించింది.



- టీ20 వరల్డ్ కప్‌లో సంచలనం..
- గుల్బాదిన్, నవీనుల్ హక్ దెబ్బకు ఆస్ట్రేలియా విలవిల
- 149 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 127కే ఆలౌట్
- భారత్‌పై గెలిస్తేనే సెమీస్‌కు ఆస్ట్రేలియా
- హ్యాట్రిక్ నమోదు చేసిన పాట్ కమిన్స్



# ఆస్ట్రేలియాను చిత్తుచేసిన అఫ్ఘానిస్థాన్

టీ20 వరల్డ్ కప్‌లో మరో సంచలనం నమోదయింది. సూపర్-8 పోరులో ఆస్ట్రేలియాపై అఫ్ఘానిస్థాన్ 21 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘాన్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 148 రన్స్ చేసింది. ఓపెనర్లు గుర్బాజ్ (60), ఇబ్రహీం జద్రాన్ (51) అర్ధ సెంచరీలతో అదరగొట్టారు. ఆసీస్ పేసర్ ప్యాట్ కమిన్స్ టీ20 ప్రపంచకప్‌లో వరుసగా రెండోసారి హాట్రిక్ వికెట్లు తీశాడు.కాగా, స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి ఆసీస్ బ్యాట్స్‌మెన్ అష్టకష్టాలు పడ్డారు. అఫ్ఘాన్ బౌలర్ల ధాటికి సహచరులంతా వెనుతిరుగుతున్నా గ్లెన్ మ్యాక్స్ వెల్ ఒంటరి పోరాటం చేశాడు. 59 పరుగులు చేసిన అతడు.. అవతలి ఎండ్ నుంచి సపోర్ట్ లభించకపోవడంతో జట్టును విజయ తీరాలకు చేర్చలేకపోయాడు. చివరికి 19.2 ఓవర్లలో 127 రన్స్‌మాత్రమే చేసిన ఆసీస్ ఓటమిని మూటగట్టుకున్నది. జట్టులో మిచెల్ మార్ష్, మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టొయినీస్ మాత్రమే రెండంకెల స్కోర్లు చేయడం గమనార్హం.

అఫ్ఘాన్ విజయంలో బౌలర్ గుల్బాదిన్ నైబ్ కీలకపాత్ర పోషించాడు. 20 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. నవీనుల్ హక్ 3 వికెట్లు తీయగా, రషీద్ ఖాన్, ఒమర్జాయ్ చెరో వికెట్ తీశారు. దీంతో గ్రూప్-1లో చెరో గెలుపుతో ఆసీస్, అఫ్ఘాన్ సెమీస్ రేసులో నిలిచాయి. భారత్ ఇప్పటికే సెమీస్ బెర్తును దాదాపు ఖరారు చేసుకున్న విషయం తెలిసిందే.

**వరల్డ్‌కప్‌లో చరిత్ర సృష్టించిన కమ్మిన్స్**

ఆస్ట్రేలియా స్టార్ పేస్ బౌలర్ ప్యాట్ కమ్మిన్స్ చరిత్ర సృష్టించాడు. టీ20 వరల్డ్‌కప్‌లో రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ రికార్డులకెక్కాడు. టీ20 ప్రపంచకప్ సూపర్ 8 స్టేజ్‌లో భాగంగా ఇవాళ కింగ్‌స్టన్ వేదికగా జరిగిన ఆఫ్గనిస్తాన్‌తో మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టిన కమ్మిన్స్.. ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు.

31 ఏళ్ల కమ్మిన్స్.. ఇన్నింగ్స్ 18వ ఓవర్ చివరి బంతిలో అఫ్గానిస్తాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత 20వ ఓవర్‌లో వరుస బంతుల్లో కరీం జనత్, గుల్బాదిన్ నైబ్‌లను ఔట్ చేసి హ్యాట్రిక్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అంతకు ముందు ఇదే వరల్డ్‌కప్ సూపర్ 8 స్టేజ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ కమ్మిన్స్ హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టి సత్తాచాటాడు. దీంతో వరల్డ్‌కప్ చరిత్రలోనే రెండు సార్లు హ్యాట్రిక్ నమోదు చేసిన తొలి బౌలర్‌గా కమ్మిన్స్ నిలిచాడు.

కమ్మిన్స్ టీ20 కెరీర్‌లో అతనికి ఇది ఫస్ట్ హ్యాట్రిక్. జూనియర్స్ ఆడుతున్న సమయంలో కొన్ని హ్యాట్రిక్ వికెట్లు తీశానని, కానీ ఆస్ట్రేలియా తరపున హ్యాట్రిక్ తీయడం ఇదే మొదటిసారి అని ప్యాట్ కమ్మిన్స్ తెలిపాడు. ఆసీస్ తరపున గతంలో ఆస్టన్ అగర్, నాథన్ ఎల్లిస్‌లు టీ20ల్లో హ్యాట్రిక్ తీశారు. ఆ క్లబ్‌లో చేరడం సంతోషంగా ఉందన్నాడు.

గతంలో ఆస్ట్రేలియా తరపున టీ20ల్లో బ్రెట్ లీ హ్యాట్రిక్ తీశాడు. 2007 వరల్డ్‌కప్‌లో అతను ఆ రికార్డును నమోదు చేశాడు. 17 ఏళ్ల తర్వాత మళ్లీ ఆసీస్ బౌలర్ వరల్డ్‌కప్‌లో హ్యాట్రిక్ తీయడం విశేషం. 2021లో వరల్డ్‌కప్‌లో ఐర్లాండ్ బౌలర్ కర్టిస్ క్యాంపర్, శ్రీలంక స్పిన్నర్ హసరంగ, సౌతాఫ్రికా బౌలర్ రబడలు తమ పేరిట హ్యాట్రిక్ నమోదు చేశారు. ఇక 2022లో యూఏఈ బౌలర్ కార్తీక్ మరియప్పన్, ఐర్లాండ్ బౌలర్ జోషువా లిటిల్ హ్యాట్రిక్ తీసుకున్నారు.

# స్టార్ రెజ్లర్ భజరంగ్ పునియాపై సస్పెన్షన్ వేటు



భారత స్టార్ రెజ్లర్ భజరంగ్ పునియాపై మరోసారి సస్పెన్షన్ వేటు పడింది. డోపింగ్ నిబంధనలు ఉల్లంఘించారనే కారణంతో జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ (నాడా) సస్పెండ్ చేసింది. గతంలోనే పునియాపై నాడా వేటు వేయగా.. ముందస్తు నోటీసులు జారీ చేయని కారణంగా దాన్ని క్రమశిక్షణ సంఘం ఎత్తివేసింది. ఈ క్రమంలో నోటీసులు ఇచ్చిన నాడా.. తాజాగా మళ్లీ వేటు వేసింది.

పునియాపై గతంలో నాడా విధించిన సస్పెన్షన్‌ను జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ క్రమశిక్షణ సంఘం ఎత్తివేసిన సంగతి తెలిసిందే. ఆసియా ఒలింపిక్ క్వాలిఫయర్స్ కోసం మార్చి 10న సోనెపట్‌లో నిర్వహించిన ట్రయల్స్‌లో పాల్గొన్న భజరంగ్ పునియా సెమీ ఫైనల్స్‌లో ఔటయ్యాడు. అనంతరం డోపింగ్ పరీక్షలకు శాంపిల్స్ ఇవ్వకుండానే వెళ్లిపోయాడు. పునియా చర్యపై ఆగ్రహం వ్యక్తం చేసిన జాతీయ డ్రగ్స్ నిరోధక సంస్థ ఏప్రిల్ 23న అతన్ని సస్పెండ్ చేసింది.

ఈ సస్పెన్షన్‌పై అప్పుడే స్పందించిన పునియా.. తాను శాంపిల్ ఇవ్వడానికి నిరాకరించలేదని తెలిపారు. శాంపిల్ తీసుకునేందుకు అధికారులు గడువు ముగిసిన కిట్‌ను ఉపయోగించినందున వివరణ అడిగానని చెప్పారు. ఇప్పటివరకు కూడా నాడా నుంచి ఎలాంటి నోటీసు అందలేదని జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ క్రమశిక్షణ సంఘం ( ఏడీడీపీ)తో పేర్కొన్నారు. పునియా వివరణ నేపథ్యంలో అతనిపై సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ ఇటీవల ఏడీడీపీ ఆదేశాలు జారీ చేసింది.

# జోర్డాన్ హ్యాట్రిక్

- పుట్టిన గడ్డపై చరిత్ర సృష్టించిన జోర్డాన్
- ఇంగ్లండ్‌ను ఊరిస్తున్న టార్గెట్



ఇంగ్లండ్ పేసర్ క్రిస్ జోర్డాన్

కరీబియన్ గడ్డపై జన్మించిన ఇంగ్లండ్ పేసర్ క్రిస్ జోర్డాన్ అదే నేలపై చరిత్ర సృష్టించాడు. పొట్టి ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ తీసిన తొలి ఇంగ్లీష్ బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు. అమెరికాతో జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో జోర్డాన్ వరుస బంతుల్లో అలీ ఖాన్(0), నోస్తుశ్(0), నేత్రావల్కర్(0)లను బౌల్డ్ చేశాడు. దాంతో, తొమ్మిదో సీజన్‌లో ప్యాట్ కమిన్స్ తర్వాత ఈ ఫీట్ సాధించిన రెండో బౌలర్‌గా మరో రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. వీళ్లిద్దరూ కూడా సూపర్ 8 దశలోనే హ్యాట్రిక్ వీరులుగా నిలవడం విశేషం. ఆస్ట్రేలియా పేసర్ కమిన్స్ వరుసగా రెండు మ్యాచుల్లో హ్యాట్రిక్ నమోదు చేశాడు. తొలుత బంగ్లాదేశ్‌పై మూడు వికెట్లతో చెలరేగిన ఈ స్పీడ్‌స్టర్.. జూన్ 23న అఫ్గనిస్థాన్‌పై మళ్లీ అదే ఫీట్ రిపీట్ చేశాడు. దాంతో, పొట్టి ప్రపంచకప్‌లో రెండు హ్యాట్రిక్‌లు తీసిన రెండో బౌలర్‌గా వసీం అక్రమ్ రికార్డును కమిన్స్ బద్ధలు కొట్టేశాడు. ఈ మెగాటోర్నీలో హ్యాట్రిక్ తీసిన వాళ్ల జాబితాలో క్రిస్ జోర్డాన్ చేరాడు. బార్బడోస్‌లో పుట్టిన జోర్డాన్.. ఇప్పుడు అదే గడ్డ మీద అరుదైన ఘనత సొంతం చేసుకోవడం గమనార్హం.

ఇప్పటివరకూ టీ20 వరల్డ్ కప్‌లో హ్యాట్రిక్ తీసిన బౌలర్లు ఎనిమిది మంది. ఆరంభ ఎడిషన్‌లోనే ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ బ్రెట్ లీ బంగ్లాదేశ్‌పై హ్యాట్రిక్ తీశాడు. ఆ తర్వాత కర్టిస్ కాఫర్(ఐర్లాండ్), వనిందు హసరంగ (శ్రీలంక), కగిసో రబడ(దక్షిణాఫ్రికా), కార్తిక్ మెయియప్పన్(యూఏఈ) జోష్ లిటిల్(ఐర్లాండ్), ప్యాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా), క్రిస్ జోర్డాన్(ఇంగ్లండ్)లు ఈ క్లబ్‌లో చోటు సంపాదించారు.

పొట్టి ప్రపంచ కప్ సూపర్ 8 ఆఖరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్లు అదరగొట్టారు. పేసర్ క్రిస్ జోర్డాన్(4/10) సంచలన బౌలింగ్‌తో ఆతిథ్య అమెరికాను కుప్పకూల్చాడు. 19వ ఓవర్లో జోర్డాన్ హ్యాట్రిక్ తీసి వారెవ్వా అనిపించాడు. స్పిన్నర్ ఆదిల్ రషీద్ (2/13) సైతం తిప్పేయడంతో ఆతిథ్య అమెరికా స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. అమెరికా జట్టులో నితీశ్ కుమార్(30), కోరే అండర్సన్(29)లు మాత్రమే పర్వాలేదనిపించారు. దాంతో, యూఎస్ఏ నిర్ణీత ఓవర్లలో 115 పరుగులు చేసింది. టాస్ ఓడిన అమెరికాకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు స్టీవెన్ టేలర్(12), ఆండ్రిస్ గౌస్(8)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. ఆ తర్వాత నితీశ్ కుమార్(30), హర్మీత్ సింగ్(21)లు ఉన్నంత సేపు ధనాధన్ ఆడారు. కానీ, ఆదిల్ రషీద్ గూగ్లీలతో రెండు కీలక వికెట్లు తీసి దెబ్బకొట్టాడు.

అయితే.. కోరే అండర్సన్(29) భారీ షాట్లకు సిద్ధమైన వేళ క్రిస్ జోర్డాన్ అతడిని బోల్తా కొట్టించాడు. 19వ ఓవర్లో అతడు హ్యాట్రిక్ తీశాడు. వరుసగా మూడు, నాలుగు, ఐదు బంతుల్లో అలీ ఖాన్(00, నోస్తుశ్(0), నేత్రావల్కర్(0)లను బౌల్డ్ చేశాడు. దాంతో, టీ20 వరల్డ్ కప్‌లో హ్యాట్రిక్ తీసిన తొలి బౌలర్‌గా జోర్డాన్ చరిత్ర సృష్టించాడు. జోర్డాన్ సంచలన బౌలింగ్ కారణంగా అమెరికా ఇన్నింగ్స్ 115 వద్దే ముగిసింది.



## కళ తప్పనున్న వింబుల్డన్

**టెన్నిస్ స్టార్ సంచలన నిర్ణయం..**

ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ టోర్నీ కళ తప్పనుంది. ఇప్పటికే మాజీ నంబర్ 1 రఫెల్ నాదల్ టోర్నీ నుంచి వైదొలగగా.. బ్రిటన్ స్టార్ ఆటగాడు ఆండీ ముర్రే సైతం తాను కూడా ఆడట్లేదని చెప్పేశాడు. గాయం కారణంగా టోర్నీ నుంచి తప్పుకుంటున్నట్టు ఆదివారం అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ఓ ప్రకటనలో తెలిపింది.

వెన్నునొప్పితో బాధపడుతున్న ముర్రే త్వరలోనే సర్జరీ చేయించుకోనున్నాడు. అనంతరం కోలుకునేందుకు రెండు మూడు వారాలపైనే పట్టనుంది. దాంతో, వింబుల్డన్ నుంచి వైదొలగాలని ముర్రే భావించాడు.ప్రపంచ టెన్నిస్‌లో బ్రిటన్ ఆధిపత్యానికి ముర్రే నాంది పలికాడు. రోజర్ ఫెదరర్, రఫెల్ నాదల్, నొవాక్ జకోవిచ్ వంటి దిగ్గజాలకు సవాల్ విసురుతూ రెండు పర్యాయాలు(2013, 2016) వింబుల్డన్ ట్రోఫీ గెలిచాడు.మాజీ వరల్డ్ నంబర్ 1 అయిన ముర్రే ప్రస్తుతం వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. అతడి వెన్నుముకలో చిన్న కణితి (నీరు లేదా గాలి బుడగ) ఒకటి ఉంది. అందువల్ల అతడు వింబుల్డన్ కంటే ముందు సర్జరీకి సిద్ధమయ్యాడు. ప్యారిస్ ఒలింపిక్స్‌లో బ్రిటన్ బృందానికి ముర్రే నేతృత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

# మెరిసిన మంధాన

- వన్డే సిరీస్‌లో దక్షిణాఫ్రికా వైట్‌వైష్
- మూడో వన్డేలో నల్ల బ్యాడ్జీలతో.. భారత మహిళల జట్టు



దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను భారత మహిళల జట్టు క్లీన్‌స్వీప్ చేసింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆఖరి వన్డేలో ఓపెనర్ స్మృతి మంధాన(90) మెరుపులతో జయభేరి మోగించింది. 216 పరుగుల స్వల్ప ఛేదనలో దూకుడుగా ఆడిన మంధనా హ్యాట్రిక్ సెంచరీ చేజార్చుకున్నా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(42), జెమీమా రోడ్రిగ్స్(19) జట్టును విజయతీరాలకు చేర్చారు. దాంతో, మూడు వన్డేల సిరీస్‌లో సఫారీ జట్టు వైట్‌వాష్ తప్పలేదు. ఈ సిరీస్‌లో రెండు సెంచరీలు బాదిన మంధానకు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. సొంతగడ్డపై అదరగొడుతున్న భారత మహిళల జట్టు మూడో వన్డేలోనూ దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. ఇప్పటికే 2-0తో సిరీస్ గెలిచిన టీమిండియా నామమాత్రమైన ఆఖరి మ్యాచ్‌లో జోరు చూపించింది. సఫారీలు నిర్దేశించిన స్వల్ప ఛేదనలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడింది. డాషింగ్ ఓపెనర్ షఫాలీ వర్మ(25) మరోసారి నిరాశపరచగా.. ప్రియా పూనియా (28) ఆకట్టుకుంది. ఆ తర్వాత వచ్చిన హర్మన్‌ప్రీత్ కౌర్(42) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడింది. జెమీమీ రోడ్రిగ్స్(19 నాటౌట్)తో విలువైన భాగస్వామ్యం నెలకొల్పి స్కోర్ బోర్డును పరుగులు పెట్టించింది. ఆమె ఔటయ్యాక రిచా ఘోష్(6 నాటౌట్) జతగా జెమీమా లాంఛనాన్ని పూర్తి చేసింది.

టాస్ గెలిచిన సఫారీలకు అదిరే ఆరంభం లభించింది. ఓపెనర్లు లారా వొల్వార్ట్(61), తజ్మిన్ బ్రిట్స్(38)లు మరోసారి ధనాధన్ ఆడారు. భారత కెప్టెన్ బౌలర్లను మార్చినా ఫలితం లేకపోయింది. అయితే.. 20వ ఓవర్ ఆఖరి బంతికి ఈ జంటను అరుంధతీ రెడ్డి విడదీసింది. ఆ కాసేపటికే మరిజానే కాప్(7)తో సమన్వయ లోపం కారణంగా తజ్మిన్ రనౌట్ కావడంతో సఫారీ జట్టు స్కోర్ నెమ్మదించింది. దీప్తి శర్మ, పూజా వస్త్రకర్‌లు వికెట్ల వేటతో ఒత్తిడి పెంచారు.

ఒకదశలో 150లోపు పర్యాటక జట్టు ఆలౌట్ అవుతుందనిపించింది. కానీ, డె క్లెర్క్(26), రిడ్డర్(26) క్రీజులో పాతుకుపోయి సింగిల్స్ తీస్తూ స్కోర్ బోర్డును కదిలించారు. వీరిద్దరి పోరాటంతో సఫారీ టీమ్ స్కోర్ 200 దాటింది. స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసింది. దీప్తి శర్మ(227), అరుంధతి రెడ్డి(236)ల విజృంభణతో మిడిలార్డర్ బ్యాటర్లు చేతులెత్తేశారు. టెయిలెండర్లు నడినె డె క్లెర్క్, మైకే డి రిడ్డర్‌లు నిలబడడంతో సఫారీ జట్టు నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 215 రన్స్ కొట్టింది.

# కంగారూలను సాగనంపేనా..?

- అజేయ భారత్‌కు అడ్డుందా..
- సెమీస్ బరిలో అఫ్గనిస్థాన్..



పొట్టి ప్రపంచ కప్‌లో అజేయంగా దూసుకెళ్తున్న భారత జట్టుకు సువర్ణావకాశం దొరికింది. ఐసీసీ టోర్నీల్లో కొరకరాని కొయ్యలా మారిన ఆస్ట్రేలియాను ఇంటికి పంపే లక్కీ చాన్స్ రోహిత్ సేనకు వచ్చేసింది. టీ20 వరల్డ్ కప్ నుంచి ఆస్ట్రేలియాను సాగనంపేందుకు టీమిండియా సిద్ధమైంది. సూపర్ 8 ఆఖరి పోరులో భాగంగా జూన్ 24న భారత్ డారెన్ సమీ స్టేడియంలో ఆసీస్‌తో తలపడనుంది. అసలే అఫ్గనిస్థాన్ చేతిలో 21 పరుగుల తేడాతో ఓడిన మిచెల్ మార్ష్ బృందం పరిస్థితి ఇప్పుడు చావు తప్పి కన్నులొట్టపోయినట్టుగా ఉంది. సోమవారం జరిగే మ్యాచ్ ఆసీస్‌కు చావోరేవో లాంటిది. ఇదే అదనుగా నిరుడు టెస్టు గదతో పాటు వరల్డ్ కప్ ట్రోఫీని తన్నుకుపోయిన కంగారులపై బదులు తీర్చుకునే టైమ్ టీమిండియాకు దొరికేసింది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే.. ఆసీస్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

ఆస్ట్రేలియాపై భారత్ గెలిస్తే మార్ష్ సేన కథ కంచికే. ఒకవేళ బంగ్లాదేశ్, అఫ్గనిస్థాన్ మ్యాచ్ వర్షార్పణం అయినా సరే మెగా టోర్నీలో ఆస్ట్రేలియా ప్రస్థానం ముగుస్తుంది. గ్రూప్ 1 నుంచి రషీద్ ఖాన్ బృందం సెమీస్ బెర్తు ఖరారు చేసుకుంటుంది. అయితే.. బంగ్లా చేతిలో అఫ్గన్ టీమ్ ఓడితే నెట్ రన్‌రేటు పరంగా ఆసీస్ ముందుకెళ్లే చాన్స్ ఉంది. ప్రస్తుతం అఫ్గనిస్థాన్ ఫామ్ చూస్తుంటే బౌలర్లనే నమ్ముకున్న బంగ్లాకు చెక్ పెట్టడం ఖాయమనిపిస్తోంది. ఆదివారం జరిగిన సూపర్ 8 రెండో పోరులో అఫ్గనిస్థాన్ 21 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. గుల్బదిన్ నాలుగు వికెట్లతో విజృంభించి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. దాంతో, రషీద్ సేన మూడు పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది.

# పెద్ద చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



హైదరాబాద్ : ఎల్‌బీ నగర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతాననీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆయన మార్నింగ్ వాక్‌లో భాగంగా ఆదివారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువు, పరస్వతినగర్ కాలనీ, కాస్మోపాలిటీన్ కాలనీలలో స్థానిక నాయకులు, ఆయా కాలనీల సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మన్సూరాబాద్ పెద్ద చెరువులోకి డ్రైనేజీ మురుగు నీరు కలుస్తుందని స్థానికలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. చెరువు కలుషితం కావడంతో తీవ్ర దురువాసనతో అటుగా వెళ్లలేక పోతున్నామని తెలిపారు. చెరువులో మురుగు నీరు కలవకుండా చర్యలు చేపట్టాలని, ఇదే విధంగా సరస్వతినగర్ కాలనీలో డ్రైనేజీ విస్తరణ పనులు, కమ్యూనిటీ హాల్ పై అదనపు అంతస్తు నిర్మాణం, కాస్మోపాలిటీన్ కాలనీలలో డ్రైనేజీ విస్తరణ పనులు, కాలనీలోని పార్కు గోడ ఎత్తును పెంచే విధంగా చూడాలని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..మన్సూరాబాద్ పెద్ద చెరువు మురుగు నీటితో కలుషితం కాకుండా చూడటంతో పాటు చెరువును సుదరీకరించి పర్యాట కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ చెరువుతో పాటు నియోజకవర్గంలోని అన్ని చెరువులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. త్వరలో ఆయా కాలనీలలో నెలకొన్న డ్రైనేజీ విస్తరణ పనులు, కమ్యూనిటీ హాల్ పై అంతస్తు భవనం, పార్కు గోడ ఎత్తును పెంచే పనులను దశల వారిగా పూర్తి చేసేట్లు చర్యలు చేపడతాననీ ఎమ్మెల్యే ఆయా కాలనీ వాసులకు భరోసానిచ్చారు.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం





**కౌన్సిలర్ పంగ హరిబాబు**

**కీసర, జూన్ 23 (జనంసాక్షి) :** అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే నేను ఈ రోజు రాజకీయలలో స్థానిక ప్రజా ప్రతినిధిగా ఉన్నానని కౌన్సిలర్ పంగ హరిబాబు అన్నారు. వారం వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని కీసర మండలం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో తేదీ: ఆదివారం 125వ వారం జ్ఞానమల కార్యక్రమం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాగారం మున్సిపాలిటీ కౌన్సిలర్ పంగ హరిబాబు మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు అందరం కలిసి తీసుకువెళ్దామని, అంబేద్కర్ ప్రపంచంలోనే మహోన్నతమైన వ్యక్తిగా పేర్కొంటున్నారని తెలిపారు. అంబేద్కర్ రాసిన ఆర్టికల్ ప్రకారం దేశంలో సంస్కరణలు జరుగుతున్నాయని, రాబోయే కాలంలో ప్రతి యువత ముందు వచ్చే రోజు ఉందని అంబెద్కర్ ప్రపంచంలోనే గొప్ప శక్తిమంతుడు అని పొగిడారు. మహిళలు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ అంబేద్కర్ నాయకులు ఎర్ర కుమార్, కిష్టిగారి రవి, కొప్పుల నర్సింగ్, కీసర మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కని కుమార్, కోశాధికారి శ్యామ్ కుమార్, మొరుగు నవీన్, కట్ట శంకరయ్య, గంగి సుధాకర్, కీసరగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు శీలం శ్రీనివాస్, జర్నలిస్టు కర్రె గణేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చినింగని బాల్, శీలం మల్లేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు



**కీసర :** ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు శుభాకాంక్షలు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీం సభ్యుడు సుధాకర్ ఆధ్వర్యంలో బోడుప్పల్ లోనే తీన్మార్ మల్లన్న కార్యాలయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకేను అందజేసే శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపల్ భరత్‌నగర్ కాలనీ వాసులు సదానంద్ రెడ్డీ, సత్యనారాయణ, హనుమాతరావు, మహబూబాద్ నాచారం ప్రాంతం చెందిన రాజు, రవి, కుమార్, జస్వంత్ వున్నారు.

## భారీగా గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

**ఆదిలాబాద్ :** జిల్లాలో భారీగా నిషేధిత గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం.. గుట్కా ప్యాకెట్లు నిల్వ చేశారనే సమాచారం మేరకు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని ఐదు గోడౌన్స్‌లో తనిఖీలు చేపట్టారు. రూ.77, 60,586 లక్షల విలువ చేసే నిషేధిత గుట్కా ప్యాకెట్లు లభించాయని ఎస్పీ తెలిపారు. పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని, పరారీలో ఉన్నర మరో ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకుంటామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిషేధిత గుట్కాను అమ్మినా, రవాణా చేసినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుట్కాను సమూలంగా జిల్లా వ్యాప్తంగా రూపుమాపాలనే ఉద్దేశంతో ప్రత్యేక సిబ్బందిని నియమిస్తూ నిఘా వ్యవస్థను పటిష్టం చేశామన్నారు. గుట్కా విక్రయదారులు నిషేధిత గుట్కాను విక్రయించడం మానుకోవాలని సూచించారు. ఈ దాడుల్లో జిల్లా ఎస్పీతో సహా ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐలు కె. సత్యనారాయణ, ఎ. అశోక్, ఎ. రమాకాంత్, సీసీఎస్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# డబ్బులిప్పిస్తాం... మాకెంతిస్తారు!?






## నిమ్జ్ భూ బాధితుల నుంచి వసూళ్ల పర్వం

- ఎకరాకు లక్షల నుంచి ఐదు లక్షలదాకా చేతివాటం
- దళారుల కమీషన్ల దందాకు అధికారుల అండదండలు?
- రైతులకు కాకుండా మధ్యవర్తుల చేతులకే చెక్కులు!

### మోసం.. దగా.. అన్యాయం.. అక్రమం..!

రైతులను నిలువునా దోపిడీచేస్తున్న పర్వం.. భూములు కోల్పోతున్న బాధితులను మరింత కుంగిపోయేలా చేస్తున్న దారుణం.. లబ్ది జరగాల్సిన చోట లక్షల్లో దండుకుంటున్న వైనం..! పారిశ్రామిక పురోగతి ఉండాల్సిన చోట పైసల వ్యాపారం జరుగుతున్న మార్గం.. యువతకు ఉపాధి దొరకాల్సినచోట దళారులు పెట్రేగుతున్న ద్రోహం.. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రాజెక్టు వద్ద నిర్వాసితుల ఊహకందని కళంకం.. వర్ణణాతీతమైన ఈ వ్యవహారానికి చిరునామా నిమ్జ్..!! కోల్పోయిన భూములకు పరిహారం అందక మనోవేదనలో ఉన్నవారిని ఆసరాగా చేసుకుని అధికారులు, మధ్య దళారులు ఆడుతున్న ఆటలో అమాయకుల ఆవేదనలెన్నో.. ఉబికివస్తున్న కన్నీళ్లెన్నో..!!


జనంసాక్షి
అనీషా వలలో అవినీతి తిమింగలం
లంచం తీసుకుంటూ పట్టుపడ్డ న్యాల్ కల్ ఆర్ఐ
అరెస్టు చేసిన ఏసీబీ డీఎస్పీ సుదర్శన్
న్యాల్ కల్, జూన్ 21, (జనం సాక్షి) ... 6లో..




రైతు ఖాతాలో నిమ్జ్ సంస్థ చెల్లించిన పరిహారం డబ్బులను బాధితుల ఖాతానుండి రూ.15 లక్షలు నేరుగా తన ఖాతాలోకి ట్రాన్స్‌ఫర్ చేసుకున్న దళారి



**సంగారెడ్డి ప్రతినిధి/న్యాల్‌కల్, జూన్ 23 (జనంసాక్షి) :** పారిశ్రామిక అభివృద్ధి, లక్షలాది యువతకు ఉపాధి, దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.31వేల కోట్లను వెచ్చించి ఎంతో ప్రతిష్టాత్మకమైన నిమ్జ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసింది. 2012లో ఉమ్మడి మెదక్ జిల్లా, జహీరాబాద్ ప్రాంతంలో ప్రాజెక్టును ఏర్పాటు చేసేందుకు అప్పటి పరిశ్రమల మంత్రి డాక్టర్ జె గీతారెడ్డి చొరవతో ఏర్పాటు జరిగింది. న్యాల్‌కల్, ఝరాసంఘం మండలాల్లోని 17 గ్రామాల్లోని 12635 ఎకరాల మేరకు భూ సేకరణ చేపట్టేందుకు ఉత్తర్వులు జారీచేసింది. మొదటి విడతల్లో 3500 ఎకరాల భూమిని సేకరించడం పూర్తిచేసింది. రెండవ విడతలో అధికారులు, రైతుల మధ్య భూ సేకరణ విషయంలో ఘర్షణ వాతావరణం నెలకొనడం, భూ బాధితులు కోర్టుకు వెళ్లడంతో భూసేకరణ నిలిచిపోయింది.

**డిప్యూటీ కలెక్టర్ నియామకంతో పురోగతి**

జాతీయ ఉత్పాదక మండలి (నిమ్జ్)ను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా డిప్యూటీ కలెక్టర్ ను నియమించి, జహీరాబాద్ (ఆర్డీఓ కార్యాలయం)లో నిమ్జ్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి రాకతో భూ సేకరణ పనులు వేగవంతంగా కొనసాగాయి. అధికారులు రైతులతో జరిపిన చర్చలు కొంతమేరకు ఫలప్రదం కావడంతో నష్టపరిహారం స్వీకరించేందుకు రైతులు ముందుకు వచ్చి చెక్కులను స్వీకరించేందుకు ఆసక్తిని కనబరిచారు. ఈ నేపథ్యంలో భూ సేకరణలో స్పష్టత కొరవడి ఏడాదికిపైగా ఆ ప్రక్రియ నిలిచిపోయింది. తాజాగా భూ సేకరణ చకచకా కొనసాగడంతో దళారుల దందా జోరుగా కొనసాగుతోంది. నిమ్జ్, రెవెన్యూ అధికారులు, మధ్య దళారీలు కుమ్మక్కై భూ బాధితుల పరిహారం పంపిణీలో చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఏకంగా న్యాల్‌కల్ మండలంలోని ఇద్దరి రైతుల నుండి రూ.15 లక్షల చొప్పున మొత్తం 30 లక్షల మేర ఓ మధ్య దళారి చేతివాటం ప్రదర్శించాడు. పరిహారం పొందుతున్న జహీరాబాద్ నిమ్జ్ భూ బాధితుల నుండి లక్ష నుంచి 5 లక్షల వరకు వసూళ్లు చేస్తున్నట్టు సమాచారం. న్యాల్‌కల్ మండలంలోని బసంతపూర్, మెటల్‌కుంట, హుస్సెల్లి, న్యామతాబాద్, గణేష్‌పూర్ తదితర గ్రామాల్లోని అధికార, విపక్ష పార్టీలకు చెందిన ముఖ్య శ్రేణులు, మధ్య దళారీలు కుమ్మక్కై ఈ దందాను కొనసాగిస్తున్నట్టు కోడైకూస్తోంది.


### మార్గం లేక మధ్య దళారుల చేతుల్లో..!

న్యాల్‌కల్ మండలం, గణేష్‌పూర్ గ్రామానికి చెందిన భూ బాధిత రైతులు యోహాన్, సీమన్‌ల నుండి హుసెల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ భర్త, బీఆర్ఎస్ నాయకుడు వెంకట్ రెడ్డి ఒక్కొక్క (యోహాన్, సీమన్) రైతు నుండి రూ: 15 లక్షల చొప్పున వసూళ్లు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. 'ఇందిరాగాంధీ కాలంలో ప్రభుత్వం ఇచ్చిన అసైన్ భూమి ఇది. ఇందులో ఇప్పటివరకు ఎలాంటి పంటలు పండించలేదు. ఈ భూమిలో ఎర్రరాయి తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ సర్వే నంబర్లు కోర్టులో కేసు కొనసాగుతుంది. మీకు నష్టపరిహారం వచ్చే అవకాశం లేదు.. అంటూ భయం పెట్టిచ్చారని' సదరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు కూడా ఇలాగే చెప్పడంతో వచ్చిన రూ. 67 లక్షల చెక్కు నెలల తరబడి అధికారుల వద్దనే ఉండడంతో మరో మార్గం లేక డబ్బులు ఇచ్చుకున్నామని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. వచ్చిన చెక్కును సైతం అధికారులు భూ బాధితులకు ఇవ్వకుండా మధ్య దళారులకు ఇవ్వడంతో వారు నేరుగా కొత్తూర్ బ్యాంకులో చెక్కు వేసి, వెన్వెంటనే డ్రా చేసి ఆ ఇద్దరి రైతుల నుండి భారీ మొత్తంలో దండుకున్నారు. త్వరలోనే ఈ విషయమై జిల్లా కలెక్టర్, కోర్టును ఆశ్రయిస్తామని బాధితులు పేర్కొన్నారు.


బాధిత కుటుంబంతో సీమన్

### అందరూ బాధితులే..!

ఈ ప్రాజెక్టులో మొత్తం 5వేలమందికిపైగా నిర్వాసితులుండగా అందులో సగం మందికే పరిహారం వచ్చినట్టు తెలిసింది. వచ్చిన డబ్బులోనూ దళారులు, అధికారులు ఆశపడి లాక్కెళ్తున్నారని బాధితు ల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు మాయమాటలు చెప్పి లక్షల్లో దండుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎకరాకు లక్ష నుంచి ఐదు లక్షలదాకా డిమాండ్ చేసి మరీ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇటీవల ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కూడా ఏసీబీ వలకు చిక్కడం గమనార్హం. మరికొందరు రైతులు మోసపోతున్నామని భావిస్తున్నా.. వచ్చే డబ్బులు అందవేమోననే భయంతో ముందుకు రాలేకపోతున్నట్టు పలువురు నిర్వాసితులు చెబుతున్నారు.


బాధిత కుటుంబంతో యోహాన్

# మంచిర్యాలలో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

**ప్రత్యేక ప్రతినిధి, జూన్ 23 (జనంసాక్షి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాలలోని గ్రీన్ సిటీ లో గల మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో జూన్ 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు యూనిక్స్ సన్ రైస్ పదవ రాష్ట్రస్థాయి సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నామని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బండ మీనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుల్లూరు సుధాకర్ ఈరోజు మంచిర్యాలలోని మాస్టర్స్ బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలియ జేశారు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ట్రెజరర్ సత్యపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీలు రమేష్ రెడ్డి, కందికట్ల మధు, కార్యవర్గ సభ్యులు కృష్ణ, సీనియర్ క్రీడాకార్డు రవి తదితరులతో కలిసి ప్రెస్ మీట్ లో పాల్గొని వివరాలు వెల్లడించారు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఈ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు సుమారుగా 250 నుండి 300 మంది వరకు క్రీడాకారులు, మ్యాచ్ రిఫరీ ఒకరు మ్యాచ్ కంట్రోలర్ ఒకరు, ఎంపైర్స్ ఎనిమిది మంది, పీడీలు 12 మంది, జిల్లా అసోసియేషన్ బాధ్యులతో కలిసి టోర్నమెంట్ నిర్వహిస్తారని తెలిపారు, ఈ టోర్నమెంట్ లో పాల్గొని వారందరికీ, భోజనం, వసతి సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు, 27వ తేదీన క్వాలిఫైడ్ మ్యాచులు, 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు మెయిన్ డ్రా మ్యాచ్లు జరుగుతాయని, 28వ తేదీన పోటీల ప్రారంభ కార్యక్రమం,



30వ తేదీన గెలుపొందిన క్రీడాకారులకు ప్రైజెస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు, క్రీడకాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, క్రీడాకారులు, క్రీడ అభిమానులు, క్రీడ పోషకులు , పట్టణ ప్రజలు అందరూ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు తిలకించేందుకు తరలి రావాలని వీరు పిలుపునిచ్చారు, ప్రారంభ వేడుకలలో మరియు ముగింపు వేడుకలలో జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లాలోని ఉన్నతాధికారులు అందరూ పాల్గొంటారని బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మీనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి పుల్లూరు సుధాకర్ తెలిపారు.





# ఇకపై రెగ్యులర్‌గా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### మందుబాబులపై ఉక్కుపాదం

**శేరిలింగంపల్లి, జూన్ 23 (జనంసాక్షి) :** ఇకనుండి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు రెగ్యులర్ గా ఉంటాయని... ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్టు అయితే వారికి కఠిన చర్యలు తప్పవని సైబరాబాద్ కమిషనరేట్ పోలీసు అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన ప్రత్యేక మీడియా సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. శనివారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో భాగంగా మద్యం సేవించి వివిధ వాహనాల నడుపుతున్న 385 మందిని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. 292 ద్విచక్ర వాహనాలు, 11 ఆటో రిక్షాలు, 80 కార్లు, ఇతర ఫోర్ వీలర్స్, 2 భారీ వాహనాలను డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని పోలీసు అధికారులు తెలిపారు. మద్యం బాబులకు నిర్వహించిన బ్రీత్ అనలైజర్ లో గరిష్టంగా 550 ఎంజి/100 ఎమ్మెల్ నమోదు కావడం పోలీస్ అధికారులను సైతం విస్మయానికి గురిచేసింది. దీనిని బట్టి రాత్రివేళ మద్యం బాబుల మద్యం సేవనం ఏ స్థాయిలో ఉందో పసిగట్ట వచ్చని, ఇలాగే ఉపేక్షిస్తే పరిస్థితులు మరింత దిగజారిపోయే ప్రమాదం ఉన్నందున పోలీస్ అధికారులు అప్రమత్తమై ఇకనుంచి తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను చేపట్టి మద్యాన్ని సేవించి వాహనాలు నడిపే వారిపై ఒక పాదం మోపనున్నట్లు వివరించారు.



# అక్రమంగా మట్టి తవ్వకాలు

- అమ్ముకొని లక్షల రూపాయలు వెనకేసుకుంటున్న అక్రమార్కులు
- పట్టించుకోని అధికారులు

**మొయినాబాద్ జూన్ 23 (జనం సాక్షి) :** మండల పరిధిలోని అమ్డాపూర్ శివారులోని ఈసి వాగులో నుండి అక్రమంగా తవ్వకాలు చేపట్టి మట్టిని అమ్ముకొని లక్షల రూపాయలు వెనకేసుకుంటున్న అక్రమార్కులు పట్టించు కోని అధికారులు. శంషాబాద్ మండలం మల్కారం గ్రామ రెవెన్యూలో ప్రాణ గ్రీన్ తత్వ పేరుతో వెలిసిన వెంచర్ యజమాన్యం. కలిసి అమ్డాపూర్ మరియు మల్కారం గ్రామాల మధ్య నుండి ప్రవహిస్తున్న ఈసీ వాగులో నిజం కాలం నాటి వాగులను జెసిబి .హిటాచి లా సహాయంతో మట్టిని తవ్వి అమ్ముకుంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# మైనింగ్ జోను ఏర్పాటును విరమించుకోవాలి

- మైనింగ్ త్రవ్వకాలకు అనుమతి ఇవ్వోద్దని గ్రామస్తులు తీర్మానం

**చేవెళ్ల, జూన్ 23 (జనంసాక్షి) :** చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామ పరిధిలో పంచలింగాల గుట్ట దగ్గర ఈనెల 27వ తేదీన పర్యావరణ అనుమతుల కోసం నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని ఆ గ్రామ ప్రజలు ఏకపక్షంగా తీర్మానం చేశారు. ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశమై మాట్లాడారు. అంతారం రెవెన్యూ సర్వే నెంబర్ 185 లో ఎస్ఆర్ మినరల్స్ మైనింగ్ తవ్వకాల ప్రతిపాదనలను రద్దు చేయాలని, పర్యావరణ అనుమతుల కోసం జరగబోయే ప్రజాభిప్రాయ సేకరణను విరమించుకోవాలని గ్రామసభలో సంతకాల సేకరణ నిర్వహించి మాట్లాడారు. మైనింగ్ వల్ల జరిగే దుష్పరిమాణాలను గ్రామస్తులంతా వివరించుకున్నారు. మైనింగ్ తవ్వకాల కోసం నిర్వహించబోయే ప్రజాభిప్రా య సేకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు గ్రామస్తులంతా తీర్మానం చేశారు. మైనింగ్ ఏర్పాటు చేస్తే పర్యావరణానికి, పంటపొలాలకు, వన్యప్రాణులకు నష్టం వాటిల్లితుందని, ఆ ప్రాంతమంతా విషతుల్యం కానుందన్నారు. ప్రజలకు నష్టం వాటిల్లే మైనింగ్ ను గ్రామంలో ఏర్పాటు చేయోద్దంటూ ముక్తకంఠంతో చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టకుండానే ఇప్పటికే కొనసాగుతున్న మైనింగ్ అనుమతులు వెంటనే రద్దు చేయాలన్నారు. పచ్చని పంట పొలాల మధ్య ఇప్పటికే కొనసాగుతున్న మైనింగ్ తో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మైనింగ్ జరిగే ప్రాంతం చుట్టూ పక్కల దుమ్ము, ధూళి చేలరేగడంతో పశు గ్రాసం దెబ్బతింటుందని, మూగ జీవాలు రోగాల బారిన పడే అవకాశం ఉంటుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. మైనింగ్ ఏర్పాటు చేస్తే పర్యావర ణానికి, పంటపొలాలకు, వన్యప్రాణులను నష్టం వాటిల్లుతుందన్నారు. అదే కాకుండా మైనింగ్ ఏర్పాటు చేస్తే ఇక్కడ ఉన్న సహజసంపదను కోల్పోతామని అన్నారు. మైనింగ్ ఏర్పాటు చేస్తే అక్కడ జరిగే పనుల వల్ల దుమ్ము, ధూళి చెలరేగడంతో, ఆ ప్రాంతమంతా విషతుల్యమై సమీప గ్రామ



ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, అస్తమా, క్యాన్సర్ తదితర రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. మైనింగ్ తవ్వకాలతో భవిష్యత్తులో గ్రామం ముంపునకు గురయ్యే అవకాశం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మైనింగ్ ప్రాంతానికి దగ్గరలో పశువులకు మేత కరువు గల గ్రామాలు అంతారం, హస్తేపూర్, మిర్జాపూర్, గిరిజన తండా, కండ్లపల్లి గ్రామాలకు చెందిన ఎంతోమంది రైతులు ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలను మేపుతూ జీవనం సాగిస్తున్నారని, ఇప్పటికే అంతారం గ్రామంలోని 185 సర్వే నెంబర్ లో సుమారు 54 ఎకరాలలో కొనసాగుతున్న మైనింగ్ వల్ల పశువులకు మేత దొరకకపోగా, మళ్లీ అదే 185 సర్వే నెంబర్ లో కొత్తగా సుమారు 27 ఎకరాల్లో మైనింగ్ పనులు చేపడితే మూగ జీవాలకు మేత దొరకడం కష్టమవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్ ఏర్పాటు విషయంలో అధికారులు తమ గోడును వినిపించుకొని మైనింగ్ ఏర్పాటు కోసం నిర్వహించబోయే ప్రజాభిప్రాయ సేకరణను విరమించుకోవాలని, అదేవిధంగా ఇప్పటికే అనుమతులిచ్చిన మైనింగ్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని, కలెక్టరేట్ ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన అంజన్ గౌడ్, మాణిక్యం, వీరాస్వామి, ఎల్లయ్య, ఆంజనేయులు, నరేందర్, సత్యనారాయణ, శ్రీశైలం, చాకలి సుధాకర్, చాకలి కుమార్, జుట్టు సుధాకర్, వీరాంజనేయులు, లక్ష్మీనారాయణ, అనంతయ్య, ఆంజనేయులు, పర్మయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి తలసానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరామర్శ

**హైదరాబాద్, జూన్ 23 (జనంసాక్షి) :** మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పరామర్శించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు, మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ఈ నెల 10 వ తేదీన మరణించా రు. విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లి రాధికా కాలనీలోని శంకర్ యాదవ్ నివాసానికి చేరుకున్నారు. ఆయన శంకర్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించిన అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు వారి మాతృమూర్తి లలితా బాయి, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370